RNI No. APTEL/2008/23088

తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

తులసి గోల్డ్ లోన్
ఫ్రాంచైజీ ఇవ్వబడును.
మీ సొంత బిజినెస్ కు అద్భుత అవకాశం
9247758597, 9666688146

EDITOR :BOORLA VENKATESHAM KARIMNAGAR VOLUME:18 ISSUE:126 FRIDAY ,OCTOBER 16,2026 PAGES:12 COST: 2 /-

ఎడిటర్ : బూర్ల వెంకటేశం కరీంనగర్ సంపుటి :18 సంచిక :126 శుక్రవారం, అక్టోబర్ 16, 2026, పేజీలు -12 వెల :2/-

CIRCULATED BY : ADILABAD, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULAMBA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOOBNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRCILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

కేసీఆర్ ఫామ్‌హౌస్‌కు ప్రత్యేకంగా నీటి సరఫరా

తీవ్రంగా స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి

- కేసీఆర్ ఫామ్‌హౌస్‌కు ప్రత్యేక నీటి సరఫరా ఉందంటూ సీఎం ఆగ్రహం
- ఈ వ్యవహారంపై విచారణ జరిపించేందుకు సిద్ధమని ప్రకటన
- ఎల్ నినో ప్రభావంతో రాష్ట్రంలో తీవ్ర నీటి, విద్యుత్ కొరత తప్పదని వ్యాఖ్య
- యాసంగిలో వరి సాగు చేయవద్దని రైతులకు ముఖ్యమంత్రి సూచన
- కాళేశ్వరం అవినీతితో లక్ష కోట్ల నష్టం జరిగిందని ఆరోపణ

తెలంగాణ పత్రిక: రాష్ట్రంలో ప్రజలు, రైతులు తీవ్ర నీటి ఎద్దడితో సతమతమవుతుంటే, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తన ఫామ్‌హౌస్‌కు మాత్రం ప్రత్యేకంగా నీటిని తరలించుకుంటున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర మిగతా2లో





ఎల్ నినో ఎఫెక్ట్‌తో

శాస్త్రవేత్తలు చెప్పినట్లుగానే నీటి సంక్షోభం

- ఎల్ నినో ప్రభావంతో రాష్ట్రంలో నీటి, విద్యుత్ సంక్షోభం తప్పదన్న సీఎం
- యాసంగిలో వరి సాగు చేయకుండా ఆరుతడి పంటలు వేయాలని రైతులకు విజ్ఞప్తి
- గతేడాదితో పోలిస్తే జలాశయాల్లో నీటి నిల్వలు సగానికి పడిపోయినట్లు వెల్లడి
- సంక్షోభాన్ని ఎదుర్కొనేందుకు కేంద్రం సహకరించాలని కోరిన సీఎం రేవంత్

2



విజయదశమి అనంతరం రెండు లక్షల మందితో

కాంగ్రెస్ 'మహా గర్జన'

తెలంగాణ పత్రిక ప్రతినిధి హైదరాబాద్: విజయదశమి (దసరా) పండుగ ముగిసిన తర్వాత కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సుమారు రెండు లక్షల మందితో భారీ ర్యాలీ, మహా గర్జన బహిరంగ సభను నిర్వహించనున్నట్లు టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ వెల్లడించారు. ఎస్ఐఆర్ ప్రక్రియపై కొనసాగుతున్న ఆందోళనల్లో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. దక్షిణాది రాష్ట్రాల్లో భారీ బహిరంగ సభలు ఏర్పాటు చేయాలన్న కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, కేసీ వేణుగోపాల్, మల్లిఖార్జున ఖర్గేల 2లో



కాళేశ్వరం బ్యారేజీల మరమ్మతులకు

సాంకేతిక చిక్కులు

నిపుణుల కమిటీ ముందుకొచ్చిన కీలక అంశాలు..!

తెలంగాణ పత్రిక ప్రతినిధి హైదరాబాద్: కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల పునరుద్ధరణ ప్రక్రియలో కీలకమైన డిజైన్లు, డ్రాయింగ్స్‌ను నిపుణుల కమిటీ సమగ్రంగా పరిశీలించింది. కేంద్ర జలశక్తి శాఖ ఏర్పాటు చేసిన సాంకేతిక కమిటీ రెండో సమావేశం ఢిల్లీలో జరిగింది. ఈ సందర్భంగా బ్యారేజీల పునరుద్ధరణకు సంబంధించి ఇప్పటివరకు నిర్వహించిన వివిధ రకాల పరీక్షలు, అధ్యయనాల ఫలితాలను మిగతా2లో

దసరా కానుకగా హైడ్రా పోలీస్ స్టేషన్..!



మరో మూడు రోజుల్లో మార్గదర్శకాలు విడుదల

ఆక్రమణదారులపై క్రిమినల్ కేసులు

ప్రభుత్వ స్థలాలు చెరువులు కబ్జా చేస్తే జైలుకే కమిషనర్ రంగనాథ్ హెచ్చరిక

తెలంగాణ పత్రిక ప్రతినిధి హైదరాబాద్: రాజధాని పరిధిలో చెరువులు నాలాలు పార్కులు లేఅవుట్లలోని ఖాళీ స్థలాలను ఆక్రమించే కబ్జాదారులపై క్రిమినల్ కేసులు నమోదు చేసేందుకు హైడ్రా సమాయత్తమవుతోంది. దసరా పండుగను పురస్కరించుకుని ప్రత్యేక హైడ్రా పోలీస్ స్టేషన్ ను ప్రారంభించేందుకు ఏర్పాట్లు శరవేగంగా మిగతా2లో

ఉల్లి ధర కొండెక్కింది

సామాన్యుడి కంట కన్నీళ్లు..!



2.నెలల క్రితం కిలో ఉల్లి రూ.30 నేడు రూ.60 నుంచి రూ.70కి చేరిన వైనం..!

పెరుగుతున్న ధరల భారంతో సామాన్యుడి బతుకు బండి ముందుకు సాగేదెలా

తెలంగాణ పత్రిక ప్రతినిధి హైదరాబాద్: ఒకప్పుడు ప్రతి వంటింట్లో ప్రధానంగా కనిపించిన ఉల్లిపాయలు ఇప్పుడు కొనేందుకు జనం భయపడే పరిస్థితి వచ్చింది. రెండు నెలల క్రితం కిలో ఉల్లి కేవలం రూ. 30 ఉండగా ప్రస్తుతం ఏకంగా రూ. 60 నుంచి రూ. 70 కి చేరింది. సామాన్యుడి వంటింట్లో మంటలు పుట్టిస్తున్న ఉల్లి ధరల పెరుగుదలపై సర్వత్రా ఆందోళన వ్యక్తమవుతోంది. కూలి నాలి చేసుకునే నిరుపేద కుటుంబాల నుంచి మధ్యతరగతి జీవుల వరకు పెరుగుతున్న నిత్యావసరాల ధరలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సాధారణ ప్రజల ఆదాయం ఏమాత్రం పెరగకపోయినా నిత్యావసరాల ధరలు మాత్రం విపరీతంగా మిగతా2లో



రెండున్నర లక్షల లంచం తీసుకుంటూ ఏసీబీకి దొరికిన కీసర డిప్యూటీ తహసీల్దార్

సందీప్ రెడ్డి నిరోధక శాఖ వలలో చిక్కారు తహసీల్దార్ మరియు సిబ్బంది

తెలంగాణ పత్రిక ప్రతినిధి హైదరాబాద్: సామాన్యుల అవసరాన్ని ఆసరాగా చేసుకుని అక్రమంగా డబ్బులు దండుకోవాలని చూసిన ప్రభుత్వ అధికారులు అవినీతి నిరోధక శాఖ అధికారుల వలకు చిక్కారు. మేడ్చల్ 2లో



సీఎంవోలో 15 శాతం కమీషన్ దందా

రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై బీఆర్ఎస్ నేత కేటీఆర్ తీవ్ర ఆరోపణలు

ప్రాజెక్టుల్లో సీఎంవో 15 శాతం కమీషన్ డిమాండ్ చేస్తోందని విమర్శ

ఓ నిర్మాణ సంస్థ ఎండీ రాసిన లేఖను విడుదల చేసిన కేటీఆర్

ప్రజా సంక్షేమాన్ని వదిలి కాంగ్రెస్ నేతలు దోచుకుంటున్నారని ఫైర్

తెలంగాణ పత్రిక : తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర అవినీతి ఆరోపణలు చేశారు. రాష్ట్రంలోని ప్రతి ప్రాజెక్టులో ముఖ్యమంత్రి కార్యాలయం (సీఎంవో) ఏకంగా 15 శాతం కమీషన్ డిమాండ్ చేస్తోందని, మిగతా2లో

సింగరేణి ప్రైవేటీకరణపై మంత్రి కీలక ప్రకటన..



సింగరేణిని ప్రైవేటీకరించబోమని శ్రీధర్‌బాబు స్పష్టీకరణ

ప్రైవేటీకరణపై విపక్షాల ఆరోపణల్లో నిజం లేదని వెల్లడి

గత బీఆర్ఎస్ పాలనపై మంత్రి తీవ్ర విమర్శలు

సింగరేణికి భారీగా బకాయిలు పెట్టారని ఆరోపణ

తెలంగాణ పత్రిక : సింగరేణి సంస్థను ప్రైవేటీకరించే ప్రసక్తే లేదని రాష్ట్ర మంత్రి శ్రీధర్‌బాబు స్పష్టం చేశారు. సంస్థను ప్రైవేటు వ్యక్తులకు కట్టబెడుతున్నారంటూ ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణల్లో ఏమాత్రం వాస్తవం లేదని కొట్టిపారేశారు. సింగరేణి భవిష్యత్తుపై 2లో

లంచం తీసుకుంటూ ఏసీబీకి రెడ్‌హ్యాండెడ్‌గా చిక్కిన వేములవాడ రూరల్ తహసీల్దార్, ఆపరేటర్.!

తెలంగాణ పత్రిక వేములవాడ: రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ తహసీల్దార్ కార్యాలయంలో అవినీతి బాగోతం బట్టబయలైంది. ఓ బాధితుడి నుంచి లంచం డిమాండ్ చేసి తీసుకుంటుండగా తహసీల్దార్ అబూబాకర్, ఆయన ఆదేశాల మేరకు డబ్బులు తీసుకున్న భూభారతి ఆపరేటర్ సంకసాల అనిల్ ఏసీబీ అధికారులకు రెడ్‌హ్యాండెడ్‌గా 2లో



తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA
TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్

కేసీఆర్ ఫామ్‌హౌస్‌కు ప్రత్యేకంగా నీటి సరఫరా..!

రాష్ట్రంలో ప్రజలు, రైతులు తీవ్ర నీటి ఎద్దడితో సతమత మవుతుంటే, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తన ఫామ్‌హౌస్‌కు మాత్రం ప్రత్యేకంగా నీటిని తరలించుకుం టున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన స్పష్టం చేశారు. మంత్రులతో కలిసి రాష్ట్రంలో ఎల్ నినో ప్రభావంపై సమీక్ష నిర్వహించిన అనంతరం రేవంత్ రెడ్డి మీడియాతో మాటా ్లడారు. ఈ సందర్భంగా గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై ఆయన తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కొండపోచమ్మ సాగర్ నుంచి పంచపాండవుల చెరువుకు కాలువ తవ్వి, అక్కడి నుంచి ప్రత్యేక మోటార్ల ద్వారా కేసీఆర్ ఫామ్‌హౌస్‌కు నీటిని పంపి ంగ్ చేస్తున్నారని ఆరోపించారు. "రాష్ట్రంలో మరెవ్వరికీ లేని ఈ ప్రత్యేక సౌకర్యం ఒక్క కేసీఆర్ ఫామ్‌హౌస్‌కు మాత్రమే ఎందుకు కల్పించారు? ఈ నీటి తరలింపుపై నిజనిర్ధారణ విచారణ జరిపించడానికి మేము సిద్ధంగా ఉన్నాం" అని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టులో కమీషన్ల కోసం లక్ష కోట్ల రూపాయల ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేశారని, మేడిగడ్డ బ్యారేజీని కూల్చి మళ్లీ నిర్మించాలని కేంద్ర నిపుణులు సూచించారని రేవంత్ రెడ్డి తెలిపారు. 2015లో కృష్ణా జలాల్లో తెలంగాణ వాటాను 299 టీఎంసీలకు తగ్గి ంచి సంతకాలు చేసింది ఎవరని ఆయన ప్రశ్నించారు. గత దశాబ్ద కాలంలో కృష్ణా బేసిన్‌లో ఒక్క ప్రాజెక్టునైనా పూర్తి చేశారా? అని ఆయన నిలదీశారు.

ఎల్ నినో ఎఫెక్ట్‌తో శాస్త్రవేత్తలు చెప్పినట్లుగానే నీటి సంక్షోభం

తెలంగాణపై ఎల్ నినో ప్రభావం తీవ్రంగా ఉందని, రానున్న రోజుల్లో రాష్ట్రం కఠినమైన నీటి, విద్యుత్ కొరతను ఎదుర్కోక తప్పదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హెచ్చరించారు. ఎల్ నినో విషయంలో శాస్త్రవేత్తలు అంచనా వేసినట్లుగానే పరిస్థితులు చేయిదాటిపోయే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సంక్షోభం ప్రజల దైనందిన జీవితంపై ప్రభావం చూపుతుందని, ప్రజలు, ముఖ్యంగా రైతాంగం అత్యంత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎల్ నినో పరిస్థితులపై మంత్రులతో సమీక్ష నిర్వహించిన అనంతరం మీడియా సమావేశంలో ఆయన ఈ కీలక వివరాలను వెల్లడించారు. గతేడాది ఇదే సమయానికి రాష్ట్రంలోని జలాశయాల్లో 400 టీఎంసీలకు పైగా నీటి నిల్వలు ఉండగా, ప్రస్తుతం అవి కేవలం 209 టీఎంసీలకు పరిమితమయ్యాయని ముఖ్యమంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. అందుబాటులో ఉన్న ఈ స్వల్ప జలాలను అత్యంత పొదుపుగా వాడుకోవాలని, తాగునీటి అవసరాలకే తమ ప్రభుత్వం తొలి ప్రాధాన్యత ఇస్తుందని స్పష్టం చేశారు. వచ్చే ఎనిమిది నెలల కాలం అత్యంత కీలకమని, ప్రతి నీటి చుక్కను జాగ్రత్తగా వినియోగించుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. రైతాంగం పరిస్థితులను అర్థం చేసుకుని సహకరించాలని ముఖ్యమంత్రి కోరారు. యాసంగి సీజన్‌లో వరి సాగును పక్కనపెట్టి, తక్కువ నీటి వినియోగంతో పండే ఆరుతడి పంటలకే మొగ్గు చూపాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా రైతులు ఈ త్యాగానికి సిద్ధపడాలని, ఒక సీజన్ పాటు వరి సాగును వాయిదా వేసుకోవాలని విన్నవించారు.

విజయదశమి అనంతరం రెండు లక్షల మందితో కాంగ్రెస్ 'మహా గర్జన'

విజయదశమి (దసరా) పండుగ ముగిసిన తర్వాత కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సుమారు రెండు లక్షల మందితో భారీ ర్యాలీ, మహా గర్జన బహిరంగ సభను నిర్వహించనున్నట్లు టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ వెల్లడించారు. ఎస్ఐఆర్ ప్రక్రియపై కొనసాగుతున్న ఆందోళనల్లో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. దక్షిణాది రాష్ట్రాల్లో భారీ బహిరంగ సభలు ఏర్పాటు చేయాలన్న కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, కేసీ వేణుగోపాల్, మల్లిఖార్జున ఖర్గేల సూచనల మేరకు ఈ సభను నిర్వహిస్తున్నామని చెప్పారు. గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడిన ఆయన... పట్టభద్రుల ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న ప్రభుత్వం, పార్టీ తరఫున ఈ నెల 23వ తేదీన ఎంసీహెచ్ఆర్డీలో సమీక్షా సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

సీఈసీ రాజీనామా చేయాలి

ఎస్ఐఆర్ ప్రక్రియలో భారీగా అవకతవకలు జరుగుతున్నాయని, అర్హులైన ఓటర్ల పేర్లు గల్లంతవుతున్నాయని మహేశ్‌కుమార్ గౌడ్ ఆరోపించారు. ఇందుకు బాధ్యత వహిస్తూ కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా కాంగ్రెస్‌తో పాటు 'ఇండియా' కూటమి నాయకులు దీనిపై పోరాడుతున్నారన్నారు.

మతాల మధ్య చిచ్చు పెట్టొద్దు

రాజకీయ ప్రయోజనాల కోసం మతాల మధ్య చిచ్చు పెట్టడం సరికాదని మహేశ్ కుమార్ గౌడ్ హితవు పలికారు. రాముడికి, రాజకీయాలకు సంబంధం ఏమిటని ప్రశ్నించారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి దేశం ప్రమాదంలో పడిందని, సామాన్యులకు ఎలాంటి మేలు జరగడం లేదని విమర్శించారు. కేవలం కొద్దిమంది సంపన్నులకే లక్షల కోట్ల రూపాయల రుణాలు మాఫీ చేశారని ఆరోపించారు. ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కును కాలరాయడం సరికాదని, మతతత్వ బీజేపీకి వ్యతిరేకంగా పోరాడే ప్రతి ఒక్కరికీ కాంగ్రెస్ మద్దతు ఇస్తుందని స్పష్టం చేశారు. రాబోయే 2029 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ స్పష్టమైన మెజారిటీతో కేంద్రంలో అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. అలాగే, సింగరేణి అంశంపై బీఆర్ఎస్ చేపడుతున్న గర్జనకు ఎలాంటి అర్థం లేదని, సింగరేణి కార్మికులకు నిజమైన సంక్షేమ ఫలాలు అందిస్తున్నది తమ కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఆయన పేర్కొన్నారు.

కాళేశ్వరం బ్యారేజీల మరమ్మతులకు సాంకేతిక చిక్కులు

కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల పునరుద్ధరణ ప్రక్రియలో కీలకమైన డిజైన్లు, డ్రాయింగ్స్‌ను నిపుణుల కమిటీ సమగ్రంగా పరిశీలించింది. కేంద్ర జలశక్తి శాఖ ఏర్పాటు చేసిన సాంకేతిక కమిటీ రెండో సమావేశం ఢిల్లీలో జరిగింది. ఈ సందర్భంగా బ్యారేజీల పునరుద్ధరణకు సంబంధించి ఇప్పటివరకు నిర్వహించిన వివిధ రకాల పరీక్షలు, అధ్యయనాల ఫలితాలను కమిటీ నిశితంగా సమీక్షించింది. మరమ్మతుల విషయంలో చేపట్టిన పరీక్షలు సరిపోతాయా లేదా, వాటి ఫలితాలపై ఇంజినీరింగ్ అధికారులు పూర్తిస్థాయిలో సంతృప్తిగా ఉన్నారా అని ఆరా తీసింది. అధికారులు ఆ పరీక్షలు సరిపోతాయని స్పష్టం చేసినప్పటికీ, పునరుద్ధరణ డిజైన్లకు సంబంధించిన అనేక కీలక అంశాలపై నిపుణుల కమిటీ తీవ్ర సాంకేతిక సందేహాలను లేవనెత్తింది. బ్యారేజీల సిల్లింగ్ బేస్‌ను విస్తరించడం వల్ల అక్కడ ఏర్పడే జాయింట్ కారణంగా భవిష్యత్తులో ఏవైనా సమస్యలు వచ్చే అవకాశం ఉందా, వాటిని అధిగమించడానికి ఎలాంటి విధానాన్ని పాటిస్తారని కమిటీ ప్రశ్నించింది. నీటి ప్రవాహ వేగాన్ని తగ్గించే ఎనర్జీ డిసిపేషన్ ప్రక్రియను ఎలా చేపడతారనే దానిపై కూడా స్పష్టత కోరింది. సీకెంట్ పైల్స్ ఎంత లోతు వరకు ఉన్నాయి, డయాఫ్రమ్ వాల్ నిర్మాణం తర్వాత సీకెంట్ పైల్స్ దిగువ నుంచి నీరు ప్రవహించే అవకాశం ఉందా లేదా అనే అంశాలను కచ్చితంగా నిర్ధారించుకోవాలని సూచించింది. నీటి ప్రవాహానికి సరైన అవకాశం లేకపోతే భవిష్యత్తులో మళ్లీ ఒత్తిడి పెరిగి ప్రమాదకరంగా మారే అవకాశం ఉందని అభిప్రాయపడింది. అలాగే మేడిగడ్డ బ్యారేజీలోని దెబ్బతిన్న ఏడో బ్లాక్‌ను తొలగిస్తే నీటి ప్రవాహ వేగంలో ఎలాంటి మార్పులు వస్తాయి, ఆ మార్పుల ప్రభావాన్ని ముందుగానే అంచనా వేశారా అని ఇంజినీర్లను ప్రశ్నించింది. కాబట్టి అన్ని అధ్యయనాలను మరోసారి పక్కాగా సరిచూసుకొని, పూర్తిస్థాయి విశ్లేషణ తర్వాత రూపొందించిన డిజైన్లకు కేంద్ర జలసంఘం (సీడబ్ల్యూసీ) ఆమోదం పొందిన అనంతరమే పునరుద్ధరణ పనులను ముందుకు తీసుకెళ్లాలని నిపుణుల కమిటీ స్పష్టం చేసింది.

దసరా కానుకగా హైడ్రా పోలీస్ స్టేషన్..!

రాజధాని పరిధిలో చెరువులు నాలాలు పార్కులు లేఅవుట్లలోని ఖాళీ స్థలాలను ఆక్రమించే కబ్జాదారులపై క్రిమినల్ కేసులు నమోదు చేసేందుకు హైడ్రా సమాయత్తమవుతోంది. దసరా పండుగను పురస్కరించుకుని ప్రత్యేక హైడ్రా పోలీస్ స్టేషన్ ను ప్రారంభించేందుకు ఏర్పాట్లు శరవేగంగా జరుగుతున్నాయి. ఇటీవల అమల్లోకి వచ్చిన క్యూర్ చట్టం ద్వారా ఈ పోలీస్ స్టేషన్ ఏర్పాటు దాని అధికారాలపై ప్రభుత్వానికి పూర్తి స్పష్టత వచ్చింది. దీనికి సంబంధించిన విధివిధానాలు మార్గదర్శకాలను మరో రెండు మూడు రోజుల్లో ప్రభుత్వం అధికారికంగా విడుదల చేయనుంది. ప్రస్తుతం హైడ్రా మరియు మూడు పురపాలక సంఘాల అధికారులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. నూతన చట్టం కల్పించిన అధికారాలు వాటి అమలు తీరుపై స్పష్టమైన దిశానిర్దేశం చేస్తున్నారు. క్యూర్ చట్టంలోని ఇరవై ఎనిమిదవ అధ్యాయం సెక్షన్ రెండు వందల నలభై ఒకటి లోని మూడో ఉపసెక్షన్ ప్రకారం ఈ ప్రత్యేక పోలీస్ స్టేషన్ అందుబాటులోకి రానుంది. భారతీయ న్యాయ సంహిత ప్రకారం షెడ్యూలు ఎనిమిదిలోని నూట ఇరవై ఒకటి నూట ముప్పై రెండు రెండు వందల డెబ్భై తొమ్మిది రెండు వందల ఎనభై ఏడు రెండు వందల ఎనభై ఎనిమిది రెండు వందల ఎనభై తొమ్మిది రెండు వందల తొంభై వంటి వివిధ సెక్షన్ల కింద కేసులు నమోదు చేయనున్నారు. ప్రభుత్వ ఉద్యోగి విధుల ఆటంకం ఉద్యోగులపై దాడి జలాశయాల కలుషితం చెరువుల ఆక్రమణ ప్రమాదకర రీతిలో నిర్మాణాలు చేయడం వంటి అంశాలపై కఠిన చర్యలు ఉంటాయి. ప్రజలు ఇచ్చే ఫిర్యాదులతో పాటు రెవెన్యూ అధికారులు ఇచ్చే సమాచారం కమిషనర్ సిఫార్సుల ఆధారంగా కేసులు నమోదవుతాయి. ఈ కేసుల విచారణ నాంపల్లిలోని తొమ్మిదో మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ న్యాయస్థానం పరిధిలో జరుగుతుంది. నగర వ్యాప్తంగా వేర్వేరు పోలీస్ స్టేషన్లలో ఉన్న యాభైకి పైగా ఆక్రమణల కేసులను త్వరలోనే హైడ్రా పోలీస్ స్టేషన్ కు బదిలీ చేయనున్నట్లు కమిషనర్ రంగనాథ్ తెలిపారు. నూతన ఠాణా అందుబాటులోకి వస్తే కొత్త కేసుల నమోదు దర్యాప్తు ప్రక్రియ మరింత వేగవంతమవుతుందని స్పష్టం చేశారు. సమస్య మూలాల్లోకి వెళ్లి చెరువుల ఆక్రమణలను అడ్డుకోవడం నకిలీ పత్రాలు సృష్టించి ప్రభుత్వ ఆస్తులను కొల్లగొడుతున్న అధికారులు సిబ్బంది ఆక్రమణదారులను పక్కా ఆధారాలతో జైలుకు పంపడమే తమ ప్రధాన లక్ష్యమని రంగనాథ్ పేర్కొన్నారు. ఒకప్పుడు ప్లాస్టిక్ చెత్త మురుగునీటితో నిండి ఉన్న కప్రా చెరువు రూపురేఖలను హైడ్రా పూర్తిగా మార్చివేసింది. ముప్పై ఐదు కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టిన పునరుద్ధరణ పనులు పూర్తయినట్లు హైడ్రా ప్రకటించింది. ప్రస్తుతం ఈ చెరువు దాదాపు నాలుగు వందల యాభై రకాల వలస పక్షులకు నిలయంగా మారి కొత్త కళను సంతరించుకుంది..

రెండున్నర లక్షల లంచం తీసుకుంటూ ఏసీబీకి దొరికిన కీసర డిప్యూటీ తహసీల్దార్

సామాన్యుల అవసరాన్ని ఆసరాగా చేసుకుని అక్రమంగా డబ్బులు దండుకోవాలని చూసిన ప్రభుత్వ అధికారులు అవినీతి నిరోధక శాఖ అధికారుల వలకు చిక్కారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కీసర మండలంలో రెండున్నర లక్షల రూపాయల లంచం తీసుకుంటుండగా నాయబ్ తహసీల్దార్ సందీప్ రెడ్డితో పాటు గ్రామ రెవెన్యూ సహాయకుడు విజయ్ కుమార్ రికార్డు అసిస్టెంట్ బాలకృష్ణలను అవినీతి నిరోధక శాఖ అధికారులు రంగుల నీళ్లలో చేతులతో పట్టుకున్నారు. అధికారుల వివరాల ప్రకారం కీసర మండలానికి చెందిన ఒక వ్యక్తికి ఉన్న వ్యవసాయ భూమిని నిషేధిత ఆస్తుల జాబితాలో చేర్చారని తెలిసింది. దానిని ఆ జాబితా నుండి తొలగించాలని కోరుతూ బాధిత రైతు రెవెన్యూ కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్నాడు. ఈ విషయమై పరిష్కారం కోసం చాలా కాలంగా కార్యాలయం చుట్టూ తిరుగుతున్నాడు. పని పూర్తి చేసి భూమిని నిషేధిత జాబితా నుంచి తొలగించాలంటే ఐదు లక్షల రూపాయలు లంచం ఇవ్వాలని నాయబ్ తహసీల్దార్ డిమాండ్ చేశారు. బాధితుడు అంత మొత్తాన్ని ఒక్కసారిగా చెల్లించలేనని చెప్పడంతో విడతలవారీగా ఇచ్చేందుకు అంగీకరించారు. అందులో భాగంగా మొదటి విడతగా రెండున్నర లక్షల రూపాయలు ఇస్తుండగా అధికారులు ఆకస్మికంగా తనిఖీ చేసి ముగ్గురిని అదుపులోకి తీసుకున్నారు. ప్రభుత్వ అధికారులు ఎవరైనా లంచం డిమాండ్ చేస్తే వెంటనే అవినీతి నిరోధక శాఖ అధికారులకు ఫిర్యాదు చేయాలని రంగారెడ్డి విభాగాధికారి ఆనంద్ కుమార్ ప్రజలను కోరారు.

లంచం తీసుకుంటూ ఏసీబీకి రెడ్‌హ్యాండెడ్‌గా చిక్కిన వేములవాడ రూరల్ తహసీల్దార్, ఆపరేటర్.!

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ తహసీల్దార్ కార్యాలయంలో అవినీతి బాగోతం బట్టబయలైంది. ఓ బాధితుడి నుంచి లంచం డిమాండ్ చేసి తీసుకుంటుండగా తహసీల్దార్ అబూబాకర్, ఆయన ఆదేశాల మేరకు డబ్బులు తీసుకున్న భూభారతి ఆపరేటర్ సంకసాల అనిల్ ఏసీబీ అధికారులకు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. ఏసీబీ డీఎస్పీ మహేందర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం... బాధితుడు తన భూమికి సంబంధించి పని నిమిత్తం గత సెప్టెంబరులో స్లాట్ బుక్ చేసుకుని వేములవాడ రూరల్ తహసీల్దార్ కార్యాలయానికి వచ్చారు. అయితే అధికారులు వివిధ కారణాలు చెబుతూ ఆయన దరఖాస్తును రిజెక్ట్ చేసి, పనిని పెండింగ్‌లో పెట్టారు. ఆ పని పూర్తి చేయాలంటే రూ. 10 వేలు ఇవ్వాలని తహసీల్దార్ డిమాండ్ చేయగా, బాధితుడు తన వద్ద అంత మొత్తం లేదని, రూ. 8 వేలు మాత్రమే సర్దుబాటు చేయగలనని చెప్పారు. అనంతరం బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. దీంతో రంగంలోకి దిగిన ఏసీబీ అధికారులు పక్కా వ్యూహంతో వలపన్నారు. తహసీల్దార్ అబూబాకర్ ఆదేశాల మేరకు భూభారతి ఆపరేటర్ అనిల్ రూ. 8 వేలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు అక్కడికక్కడే రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. కేసు నమోదు చేసిన ఏసీబీ అధికారులు విచారణ వేగవంతం చేశారు.

ఉల్లి ధర కొండెక్కింది సామాన్యుడి కంట కన్నీళ్లు..!

కూలి నాలి చేసుకునే నిరుపేద కుటుంబాల నుంచి మధ్యతరగతి జీవుల వరకు పెరుగుతున్న నిత్యావసరాల ధరలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సాధారణ ప్రజల ఆదాయం ఏమాత్రం పెరగకపోయినా నిత్యావసరాల ధరలు మాత్రం విపరీతంగా పెరిగిపోతుండటంతో బతుకుదెరువు భారంగా మారుతోంది. ప్రభుత్వం మరియు సంబంధిత మార్కెట్ అధికారులు స్పందించి ఉల్లి ధరల పెరుగుదలకు ప్రధాన కారణాలను పరిశీలించాలి. అవసరమైన ప్రాంతాల్లో సరఫరాను పెంచి తక్కువ ధరలకే లభించేలా మార్కెట్ నియంత్రణ చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. పేదవారికి ఎలాంటి విలాసాలు అక్కర్లేదని నిత్యావసర వస్తువులు అందుబాటు ధరల్లో దొరికితే చాలని వాపోతున్నారు. సామాన్యుడి వంటింట్లో మళ్లీ చిరునవ్వులు విరియాలంటే విపరీతంగా పెరుగుతున్న ధరల భారానికి వెంటనే అడ్డుకట్ట వేయాలని అన్ని వర్గాల ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు..

సీఎంవోలో 15 శాతం కమీషన్ దందా

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర అవినీతి ఆరోపణలు చేశారు. రాష్ట్రంలోని ప్రతి ప్రాజెక్టులో ముఖ్యమంత్రి కార్యాలయం (సీఎంవో) ఏకంగా 15 శాతం కమీషన్ డిమాండ్ చేస్తోందని, ఇది అవినీతి పరాకాష్ఠ అని ఆయన తీవ్రంగా విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని విస్మరించి, కేవలం సొంత ఖజానా నింపుకోవడమే లక్ష్యంగా పనిచేస్తోందని ధ్వజమెత్తారు. తన ఆరోపణలకు బలం చేకూరుస్తూ, ఆర్‌వీఎం కన్‌స్ట్రక్షన్స్ సంస్థ ఎండీ 2026 అక్టోబర్ 13న రాసినట్లు చెబుతున్న ఒక లేఖను కేటీఆర్ సోషల్ మీడియా వేదికగా విడుదల చేశారు. హైదరాబాద్ గ్రోత్ కారిడార్ లిమిటెడ్ (హెచ్‌జీసీఎల్) రేడియల్ రోడ్-2 టెండర్ల ప్రక్రియలో భారీ అక్రమాలు చోటుచేసుకున్నాయని ఆయన ఆరోపించారు. సుశీ ఇన్‌ఫ్రా వంటి అర్హత కలిగిన సంస్థలను ఉద్దేశపూర్వకంగా అనర్హులుగా ప్రకటించి, ప్రభుత్వ పెద్దలకు అనుకూలమైన సంస్థలకు కాంట్రాక్టులు కట్టబెడుతున్నారని ఆయన పేర్కొన్నారు. ముడుపులు చెల్లించిన తర్వాతే బిల్లులు విడుదల చేస్తున్నారని, ఈ కమీషన్ల దందా వల్లే అభివృద్ధి పనులు కుంటుపడుతున్నాయని కేటీఆర్ విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులు, మౌలిక సదుపాయాలు, ప్రజా సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందని, కేవలం వ్యక్తిగత లాభం, దోపిడీపైనే దృష్టి సారించిందని మండిపడ్డారు.

సింగరేణి ప్రైవేటీకరణపై మంత్రి కీలక ప్రకటన..

సింగరేణి సంస్థను ప్రైవేటీకరించే ప్రసక్తే లేదని రాష్ట్ర మంత్రి శ్రీధర్‌బాబు స్పష్టం చేశారు. సంస్థను ప్రైవేటు వ్యక్తులకు కట్టబెడుతున్నారంటూ ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణల్లో ఏమాత్రం వాస్తవం లేదని కొట్టిపారేశారు. సింగరేణి భవిష్యత్తుపై కార్మికులు గానీ, ప్రజలు గానీ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. సీఎల్పీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై మంత్రి తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. పదేళ్ల పాలనలో సింగరేణిని కేసీఆర్ కుటుంబం సొంత సంస్థలా మార్చుకుందని ఆరోపించారు. బీఆర్ఎస్ హయాంలో కార్మికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని, సంస్థకు భారీగా బకాయిలు పెట్టి ఆర్థికంగా దెబ్బతీశారని విమర్శించారు. అప్పట్లో సంస్థను నిర్వీర్యం చేసిన నాయకులు, ఇప్పుడు కార్మికుల సంక్షేమం గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందని వ్యాఖ్యానించారు. సింగరేణి సంస్థ ప్రతిష్ఠను దెబ్బతీయడమే లక్ష్యంగా బీఆర్ఎస్ నేతలు అసత్య ఆరోపణలు చేస్తున్నారని మంత్రి మండిపడ్డారు. ఆధారాలు లేని విమర్శలను ప్రజలు, కార్మికులు పట్టించుకోవద్దని సూచించారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వమే సింగరేణిని కాపాడిందని, ఇప్పుడు కూడా సంస్థ ప్రయోజనాలను పరిరక్షించేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని పునరుద్ఘాటించారు. యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌ను పూర్తి స్థాయిలో నడిపిస్తామని ఈ సందర్భంగా శ్రీధర్‌బాబు హామీ ఇచ్చారు. వాస్తవాలు తెలుసుకోకుండా, ఎలాంటి ఆధారాలు లేకుండా ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు.

ఆత్మకూర్, పెంచికలపేట సహకార సంఘాలకు నూతన పాలకవర్గాల నియామకం

-ఆరు నెలల పాటు లేదా ఎన్నికలు జరిగే వరకు బాధ్యతలు.. ప్రభుత్వ ఉత్తర్వులు విడుదల

ఆత్మకూర్, అక్టోబర్ 15 (తెలంగాణ పత్రిక):

తెలంగాణ ప్రభుత్వం ఆత్మకూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (పీఏసీఎస్), పెంచికల పేట ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలకు ప్రత్యామ్నాయ సహకార సంఘాల పాలకవర్గాలను నియమించినట్లు ఆత్మకూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రేవూరి జలంధర్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని పేర్కొన్నారు.

ఆత్మకూర్ పీఏసీఎస్ పాలకవర్గం

ఆత్మకూర్ పీఏసీఎస్‌కు నూతన పాలకవర్గ చైర్‌పర్సన్‌గా నాగెల్లి స్వప్నను నియమించారు. సభ్యులుగా కంచ రవి కుమార్, వెల్దె వెంకటేశ్వర్లు, మంతుర్తి రవి, కడబోయిన రవి, ఆలువాల రవి, పులిచెరు విజయ్ కుమార్, లోకబోయిన దేవేందర్, బాలబద్ర కృష్ణ





కిషోర్, పోరెడ్డి ప్రసూన, బుస్స రఘు, బూర సంతోష్ బాబు, పరికీ లక్ష్మయ్యలను నియమించారు.

పెంచికలపేట పీఏసీఎస్ పాలకవర్గం

పెంచికలపేట పీఏసీఎస్ చైర్మన్‌గా అగితే లింగయ్యను నియమించారు. సభ్యులుగా వటుకుల రవీందర్ రెడ్డి, ఉప్పరి సునీత, అర్షం సురమ్మ, నీలం సుభాష్, పిట్టల రామదేవి, పొనుగోటి శ్రీనివాస్, కొడెపాక కుమార స్వామి, మన్నె రాజమౌళి, పులిచెరు పుల్లయ్య, లక్కర్సు రజిత, లక్కర్సు లింగమూర్తి, ఎర్ర శివారెడ్డిలకు అవకాశం కల్పించారు.

ఆరు నెలల పాటు బాధ్యతలు

ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం ఈ పాలకవర్గాలు ఆరు నెలల పాటు లేదా సహకార సంఘాల ఎన్నికలు నిర్వహించే వరకు, లేదా ప్రభుత్వం తదుపరి ఉత్తర్వులు జారీ చేసే వరకు---వీటిలో ఏది ముందు గా జరిగితే అప్పటివరకు బాధ్యతలు నిర్వహించ్నున్నాయి. సహకార పరపతి సంఘాల ద్వారా రైతు లకు రుణాలు, ఇతర సేవలు అందించడంలో పాలక వర్గాలు కీలక పాత్ర పోషించనున్నాయి. ఈ నియా మకాలతో సహకార సంఘాల కార్యకలాపాలు మరిం త సమర్థవంతంగా కొనసాగుతాయని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రేవూరి జలంధర్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.

అధ్యక్షులుగా వేముల కిరణ్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా చిలివేరు పున్నం చందర్

-రావణావద కమిటీ ఏర్పాటు

జయశంకర్ భూపలపల్లి జిల్లా ప్రతినిధి

(తెలంగాణ పత్రిక) అక్టోబర్, 15

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళపల్లి-ముల్కలపల్లి గ్రామాల మధ్యన గల శ్రీ సమ్మక్క-సారలమ్మ జాతర ప్రాంగణంలో ప్రతి ఏటా దసరా ఉత్సవాలలో భాగంగా రావణా వధ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. రావణ వధ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు మొగుళ్లపల్లి గ్రామ సర్పంచ్ చాట్ల విజయ-రవీందర్ దంపతులు గురువారం రావణ వధ కమిటీని ఏర్పాటు చేశారు. కమిటీ గౌరవ అధ్యక్షులు గా గ్రామ సర్పంచ్ చాట్ల విజయ-రవీందర్, వేముల మహేందర్ గౌడ్, మోరే రవీందర్ రెడ్డి, ఎర్రబెల్లి కోటేశ్వర్ రావు, ఉపాధ్యక్షులుగా దండు కుమార స్వామి (లడ్డు), దేవునూరి మధు, నిమ్మల తిరుపతి, ప్రధాన కార్యదర్శిగా చిలివేరు పున్నం చందర్, సంయుక్త కార్యదర్శులుగా తిప్పారపు సురేందర్,





క్యాతరాజు రమేష్, చెక్క శ్రీధర్, కోశాధికారిగా గుడిమల్ల రమేష్, సభ్యులుగా దేవునూరి వెంకటేష్, సిహెచ్ వంశీ, వి పవన్, అభినయ్, డి స్వామి, బన్ని, వనం సాగర్, తూర్పటి దేవేందర్, కొడారి ఓదెలు, చెక్క శ్రీను, అన్నారపు కుమార్, దేవునూరి అశోక్, రాస ప్రశాంత్, ఉడుత రాకేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సర్పంచ్ చాట్ల విజయ-రవీందర్ దంపతులు ప్రకటించారు.

సింగరేణి బొగ్గు బావుల్లో దుర్గామాత నవరాత్రి పూజలు

- ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే గండ్ర సత్య నారాయణ రావు..

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి,

(తెలంగాణ పత్రిక) అక్టోబర్ 15

జయ శంకర్ భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని సింగరేణి వన్ ఇంక్లైన్, సిక్స్ ఇంక్లైన్ బొగ్గు బావుల్లో దుర్గామాత దేవి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయాల్లో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తిశ్రద్ధలతో దుర్గామాతను దర్శించుకుని ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారా



యణ రావు మాట్లాడుతూ..దసరా నవరాత్రి ఉత్సవాలు భక్తి,ఆధ్యాత్మికతకు ప్రతీకలని,దుర్గామాత ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు.అమ్మవారి కృపతో భూపాలపల్లి నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలని, ప్రజలందరికీ మంచి జరగాలని కోరుకున్నట్లు పేర్కొన్నారు.సింగరేణి బొగ్గు బావుల్లో విధులు నిర్వహిస్తున్న కార్మికులు సంస్థ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని, వారి కష్టానికి తగిన గుర్తింపు లభించాలని ఆకాంక్షించారు. కార్మికులు, వారి కుటుంబ సభ్యులు సంతోషంగా,సురక్షితంగా ఉండాలని, సింగరేణి ప్రాంతంలో సుఖశాంతులు వెల్లివిరియాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. అనంతరం పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న భక్తులకు, సింగరేణి కార్మికులకు దుర్గామాత నవరాత్రి ఉత్సవాల శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సింగరేణి అధికారులు, కార్మికులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

అక్టోబర్ 21 నుండి పోలీస్ అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలు ప్రారంభం

-జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

జగిత్యాల, అక్టోబర్ 15 (తెలంగాణ పత్రిక):

పోలీస్ అమరవీరుల ప్రాణత్యాగాల సంస్మరణలో భాగంగా అక్టోబర్ 21న "పోలీస్ ఫ్లాగ్ డే" కార్యక్రమం స్మృతి పరేడ్ నిర్వహించి అమర వీరుల త్యాగానికి నివాళులు అర్పించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలియజేశారు. పోలీస్ అమరవీరుల ప్రాణ త్యాగాల స్మరణలో భాగంగా ప్రతి సంవత్సరం అక్టోబర్ 21న పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం "పోలీస్ ఫ్లాగ్ డే " సందర్భంగా సంస్మరణ కార్యక్రమాలను అక్టోబర్ 21 నుండి జాతీయ ఐక్యత దినోత్సవం, అక్టోబర్ 21 నుండి 31 కొనసాగుతాయని తెలిపారు. ఓపెన్ హౌస్ కార్యక్రమం జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో కళాశాలలో ఆన్లైన్ లో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా విద్యార్థులకు పోలీసులు వినియోగించే ఆయుధాలు చేయు విధులు అత్యవసర పరిస్థితుల్లో చేయవలసిన అంశాలపై పోలీసులు చేసిన ప్రతిభ



తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించడం ఆన్లైన్ ద్వారా ప్రతి పోలీస్ స్టేషన్లో మండలాల వారీగా విద్యార్థులను పోలీస్ స్టేషన్కు ఆహ్వానించి పోలీస్ స్టేషన్ నిర్వహణపై అవగాహనను కల్పించడం జరుగుతుందని తెలిపారు. వ్యాసరచన పోటీలను నిర్వహించడం జరుగుతుందని వ్యాసరచన పోటీలు మూడు భాషల్లో తెలుగు ఇంగ్లీష్ ఉర్దూ భాషల్లో అభ్యర్థులు పాల్గొనవచ్చని తెలిపారు. 12వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు మాదక ద్రవ్యాల ముప్పు వాటి నివారణలో పోలీసుల పాత్ర విద్యార్థులు మాదక ద్రవ్యాలకు ఎలా దూరంగా ఉండాలనే అంశాలు మరియు డిగ్రీ చదువుతున్న విద్యార్థులకు సోషల్ మీడియా దుర్వినియోగాన్ని అరికట్టడంలో పోలీసుల పాత్ర తెలంగాణను మాదకద్రవ్య రహిత రాష్ట్రంగా మార్చడంలో నా పాత్ర అనే అంశాల మీద విద్యార్థులకు "ఆన్లైన్ నందు వ్యాసరచన పోటీలు" నిర్వర్తించడం జరుగుతుందని ఆన్లైన్లో 28 అక్టోబర్ 2026 వరకు సమర్పించవచ్చని ప్రతిభ కనబరిచిన ముగ్గురు అభ్యర్థులను రాష్ట్ర స్థాయికి ఎంపిక చేయడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు.

బాధ్యతలు స్వీకరించి ఎస్ఐ

పాలకుర్తి,అక్టోబర్ 15 (తెలంగాణ పత్రిక):

జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రానికి ఎస్సైగా సృజన్ కుమార్ బదిలీపై దేవరుప్పుల మండలం నుండి పాలకుర్తి కి వచ్చారు. గురువారం రోజు పాలకుర్తి పోలీస్ స్టేషన్లో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. పాలకుర్తి మండల ప్రజలందరికీ బతుకమ్మ దసరా శుభాకాంక్షలు తెలిపారు.పండగ వేల శాంతిభద్రతలకు ఎవరైనా విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.



ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్

-ఉప్పల వెంకటేష్ సహకారంతో యూఎస్ఏ లో ఉద్యోగం పొందిన మల్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి



కల్వకుర్తి అక్టోబర్ 15 తెలంగాణ పత్రిక

ఆమనగల్ మండల కేంద్రానికి చెందిన యువకుడు మల్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి ఖూూ లో ఉద్యోగం పొందిన సందర్భంగా ఈరోజు తెలంగాణ రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ ను హైదరాబాదులో ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆశీర్వాదం పొందారు.ఈ సందర్భంగా ఉప్పల వెంకటేష్ రాజశేఖర్ రెడ్డిని అభినందించి శాలువాతో సన్మానించి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మల్ రెడ్డి లక్ష్మీదేవి,రాఘవేందర్ రెడ్డి,అజిలాపూర్ సర్పంచ్ సిద్ధ గౌని రమేష్ గౌడ్,నల్లచెరువు గ్రామ సర్పంచ్ కట్ట యాదయ్య, గండికోట రాజు, గుమ్మకొండ రాజు తదితరులు పాల్గొన్నారు.

సద్దుల బతుకమ్మను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పరిశీలిస్తున్న పెద్దకోమటిపల్లి సర్పంచ్ సప్పిడి ఇందిరా, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మెరుగు సురేష్ గౌడ్..





జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి : (తెలంగాణ పత్రిక) అక్టోబర్ 15

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలం పెద్ద కోమటిపల్లి గ్రామంలో లిసర్పంచ్ సప్పిడి ఇందిరా కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మెరుగు సురేష్ గౌడ్ (వార్డు మెంబెర్)భారీగా ఏర్పాట్లు చేస్తున్నారు. గ్రామంలో వీధులన్నీ శుభ్రం చేయిస్తూ గ్రామాన్ని సుందరీ కరణ చేయడం వాడ వాడలా ఉన్న రోడ్లను శుభ్రపరచడం గ్రామంలోని చెత్త చెదారాన్ని తొలగించడం మహిళలంతా ఆనందోత్సాహాల మధ్య ఆట పాటలతో బతుకమ్మను ఆడుకునే విధంగా చర్యలు చేపట్టడం లాంటి భారీ ఏర్పాట్లను చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి సాయి కృష్ణ గ్రామ సిబ్బంది ఉన్నారు.

దసరా వేల పేద మహిళలకు చీరల పంపిణీ



పాలకుర్తి అక్టోబర్ 15(తెలంగాణ పత్రిక):

దసరా పండుగ సందర్భంగా అమ్మ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో పేద మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. పాలకుర్తి మండల కేంద్రంలోని స్థానిక బి.సీ హాస్టల్ వెనుక నివాసం ఉంటున్న సుమారు 15 మంది మహిళలకు చీరల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ట్రస్టు ప్రతినిధులు మాట్లాడుతూ పండగ వేల నిరుపేద మహిళలకు అండగా నిలవాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమన్ని చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అమ్మ చారిటబుల్ ట్రస్టు చైర్మన్ యతిపతి శ్రీకాంత్ ట్రస్టు కోశాధికారి ఒర్రె కుమారస్వామి ట్రస్ట్ ప్రతినిధి పల్లెపు శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA
TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా బిజినెస్

బాధిత జర్నలిస్టులకు న్యాయం చేయాలి

-సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి



రాయికల్, అక్టోబర్ 15 (తెలంగాణ పత్రిక):

గంభీరావుపేటలో జర్నలిస్టులపై జరిగినట్లు ఆరోపణలు వస్తున్న దాడి ఘటనపై నిజానిజాలు నిగ్గు తేల్చి,బాధిత జర్నలిస్టులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ రాయికల్ ప్రెస్ క్లబ్ (జాక్) ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయంలో ఆర్ఐ పద్మయ్యకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు చింతకుంట సాయికుమార్, ప్రధాన కార్యదర్శి సింగిడి శంకరయ్య, కోశాధికారి కడకుంట్ల జగదీశ్వర్ మాట్లాడుతూ.. గంభీరావుపేటలో విరుద్ధ వార్తా కథనాలు ప్రచురిస్తున్నారనే కారణంతో జర్నలిస్టులు శేఖర్,సంపత్‌లపై పోలీసులు థర్డ్ డిగ్రీ ప్రయోగించినట్లు వార్తలు వెలువడుతున్నాయని పేర్కొన్నారు. ప్రస్తుతం వారు కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు తెలిపారు. క్రిటికల్ కేర్‌లో చికిత్స పొందుతున్న బాధితులు సరిగా పడుకోలేక, కూర్చోలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు పేర్కొన్నారు.వార్తలు రాసినందుకు జర్నలిస్టులపై కక్షపూరితంగా దాడి చేయడం సరికాదని వారు అన్నారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులకు రక్షణ కల్పించడంతో పాటు, బాధ్యులపై తగిన చర్యలు తీసుకునేలా సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని కోరారు. బాధితులకు న్యాయం జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షుడు శ్యామ్ సుందర్‌తో పాటు జర్నలిస్టులు గంగదారి సురేష్, వాసం లింబాద్రి, ఇమ్మడి విజయ్ కుమార్, మాలావత్ వెంకటేష్, మహమ్మద్ షాకీర్, దుగ్యాల రామాపతిరావు, కొండ కళ్యాణ్, మహేష్, ఇర్ఫాన్, గట్టుపల్లి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

బీజేవైఎం ఆత్మకూర్ మండల అధ్యక్షుడిగా రాచర్ల నరేష్


-నూతన అధ్యక్షుడికి బీజేపీ మండల శాఖ ఘన సన్మానం



ఆత్మకూర్: అక్టోబర్ 15, (తెలంగాణ పత్రిక):

బీజేవైఎం ఆత్మకూర్ మండల అధ్యక్షుడిగా చౌల్లపల్లి గ్రామానికి చెందిన రాచర్ల నరేష్ నియమితులయ్యారు. మండల బీజేపీ అధ్యక్షుడు ఉప్పుగళ్ల శ్రీకాంత్ రెడ్డి ఆయన నియామకాన్ని ప్రకటించారు. ఆత్మకూర్‌లో నిర్వహించిన పట్టభద్రుల ఎమ్మెల్సీ సమావేశంలో నూతన అధ్యక్షుడు రాచర్ల నరేష్‌ను బీజేపీ మండల శాఖ నాయకులు శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా రాచర్ల నరేష్ మాట్లాడుతూ పార్టీ అభివృద్ధికి, యువతను సంఘటితం చేయడానికి నిబద్ధతతో కృషి చేస్తానని తెలిపారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర నాయకులు డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు, పెసరు విజయచందర్ రెడ్డి, సిరంగి సంతోష్ కుమార్, ఉప్పుగళ్ల శ్రీకాంత్ రెడ్డి, ముత్యాల శ్రీనివాస్ గౌడ్, బలవంతుల రాజు, ఇర్సడ్ల సదానందం తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు.

చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్



జగిత్యాల, అక్టోబర్ 15 (తెలంగాణ పత్రిక):

జగిత్యాల జిల్లా కోరుట్ల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో డెబ్భైరెండు లక్షల ఎనిమిది వేల మూడు వందల యాభై రెండు రూపాయల విలువగల 72 కల్యాణలక్ష్మి షాదీముబారక్ చెక్కులను ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు.

ప్రతి పేదవారికి మెరుగైన వైద్యం అందుబాటులోకి తేవడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

-రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

-ధర్మపురిలో ఆరోగ్య ఉప కేంద్రం చిల్డ్రన్ పార్క్ ఓపెన్ జిమ్ ప్రారంభం





జగిత్యాల, అక్టోబర్ 15 (తెలంగాణ పత్రిక):

గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంతో పాటు పిల్లలకు ఆహ్లాదక రమైన వాతావరణం ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. గురువారం ధర్మపురిలో జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్‌తో కలిసి నూతన ఆరోగ్య ఉప కేంద్రం చిల్డ్రన్ పార్క్ ఓపెన్ జిమ్ త్రాగునీటి పైపు లైన్లను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పేద మధ్యతరగతి ప్రజలకు వైద్యం అందని పరిస్థితి ఉండకూడదనే లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం ఆరోగ్య రంగంలో మౌలిక సదుపాయాలను బలోపేతం చేస్తోందన్నారు. వైద్యం కోసం దూర ప్రాంతాలకు వెళ్లే అవసరాన్ని తగ్గించి ప్రాథమిక వైద్య సేవలను గ్రామ స్థాయిలోనే అందుబాటులోకి తీసుకువస్తున్నామని పేర్కొన్నారు. ధర్మపురిలో నూతన ఆరోగ్య ఉప కేంద్రం అందుబాటులోకి రావడంతో స్థానిక ప్రజలకు ప్రాథమిక చికిత్సలు ఆరోగ్య పరీక్షలు వైద్య సలహాలు మరింత చేరువవుతాయని తెలిపారు. మహిళలు గర్భిణులు చిన్నారులు వృద్ధులకు సకాలంలో వైద్య సేవలు అందేలా వైద్య సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. వ్యాధులను ముందుగానే గుర్తించి నివారించేందుకు ప్రజలు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని కోరారు. పిల్లల ఎదుగుదలకు పార్కులు ప్రజల ఆరోగ్యానికి ఓపెన్ జిమ్‌లు పిల్లల శారీరక మానసిక ఎదుగుదలకు చిల్డ్రన్ పార్కులు దోహదపడతాయని మంత్రి తెలిపారు. పిల్లలు ఆట పాటలతో ఆనందంగా గడిపేందుకు ఆరోగ్యకరమైన వాతావరణంలో ఎదిగేందుకు పార్కులు ఉపయోగపడతాయని పేర్కొన్నారు. పార్కులు ఓపెన్ జిమ్‌లను పరిశుభ్రంగా సురక్షితంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. ప్రజలు నిత్యం వ్యాయామం చేయడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని యువతతో పాటు అన్ని వయస్సుల వారు ఓపెన్ జిమ్‌లను సద్వినియోగం చేసుకోవాలని మంత్రి కోరారు. త్రాగునీరు సరఫరాపై నిరంతర పర్యవేక్షణ చేస్తున్నామని ప్రజలకు సురక్షితమైన త్రాగునీరు అందించడం ప్రభుత్వ ప్రాధాన్యత అని మంత్రి స్పష్టం చేశారు. నీటి సరఫరాలో అంతరాయాలు లేకుండా పైపులైన్ల నిర్వహణపై అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్యం పారిశుద్ధ్యం ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తోందన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ ధర్మపురిలో నూతనంగా అందుబాటులోకి వచ్చిన ఆరోగ్య ఉప కేంద్రం చిల్డ్రన్ పార్క్ ఓపెన్ జిమ్ తాగునీటి పైపులైన్ల ద్వారా ప్రజలకు మెరుగైన సదుపాయాలు అందుతాయని తెలిపారు. ఆరోగ్య ఉప కేంద్రంలో వైద్య సేవలు సకాలంలో అందేలా సిబ్బంది విధులు నిర్వహించాలని గ్రామస్థులకు ఆరోగ్య కార్యక్రమాలపై అవగాహన కల్పించాలని సూచించారు. పార్క్ ఓపెన్ జిమ్‌లను పరిశుభ్రంగా నిర్వహించడంతో పాటు తాగునీటి సరఫరాలో ఎలాంటి అంతరాయం కలగకుండ సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల ఆర్డీవో మధుసూదన్ డీఎంహెచ్ఓ సుజాత జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దినేష్ మున్సిపల్ చైర్మన్ నాగలక్ష్మి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ మండల తహసీల్దార్ శ్రీనివాస్ సంబంధిత అధికారులు వైద్య సిబ్బంది స్థానిక ప్రజాప్రతినిధులు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

దసరా ఐక్యత గీతానికి ప్రశంసలు





-ఆర్ఆర్ టీమ్ బృందానికి ప్రముఖుల అభినందనలు

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం అక్టోబర్ 15, (తెలంగాణ పత్రిక)

చందానగర్ బజరంగ్ యూత్ ఆధ్వర్యంలో రూపొందించిన 'దసరా ఐక్యత గీతం' ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే యూనియన్ జిల్లా అధ్యక్షుడు ఉప్పర శేఖర్ సాగర్ చేతుల మీదుగా గీతాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ సంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు ఆర్.వి.ఎస్. రవి, సుప్రజ గ్రూప్స్ మరియు పరంపర స్వీట్స్ అధినేత టీ. ప్రవీణ్, శ్రీకాంత్ రెడ్డి, మధు కుమార్, గాండ్ల యువ కిషోర్, తదితరులు పాల్గొన్నారు. దసరా పండుగ సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడంతోపాటు ఐక్యత, ధర్మం, దేశభక్తి భావాలను ప్రజల్లో పెంపొందించాలనే ఉద్దేశంతో ఈ గీతాన్ని రూపొందించినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా పాటను రూపొందించిన ఆర్ఆర్ టీమ్ బృందాన్ని ప్రముఖులు ప్రత్యేకంగా అభినందించారు. దసరా పండుగ స్ఫూర్తిని, ఐక్యతా సందేశాన్ని ప్రతిబింబించేలా పాట అద్భుతంగా ఉందని ప్రశంసిస్తూ, బృందానికి శుభాకాంక్షలు తెలియజేశారు..

పట్టభద్రుల ఓటరు నమోదుపై బీజేపీ నజర్


- ఎమ్మెల్సీ ఎన్నికలే లక్ష్యంగా క్షేత్రస్థాయిలో అవగాహన కార్యక్రమాలు
- పట్టభద్రుల ఓటరు నమోదుపై బీజేపీ అవగాహన కార్యక్రమం
- అర్హులైన ప్రతి పట్టభద్రుడు ఓటరుగా నమోదు చేసుకోవాలి
- డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు



ఆత్మకూర్: అక్టోబర్ 15, (తెలంగాణ పత్రిక):

బీజేపీ ఆత్మకూర్ మండల శాఖ ఆధ్వర్యంలో వరంగల్--నల్గొండ--ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం, ఓటరు నమోదు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షుడు ఉప్పుగళ్ల శ్రీకాంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, పరకాల నియోజకవర్గ మాజీ పోటీ అభ్యర్థి డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు అర్హులైన ప్రతి పట్టభద్రుడు తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ పట్టభద్రులకు ఓటరు నమోదు ప్రక్రియపై అవగాహన కల్పించాలని సూచించారు. ప్రజాస్వామ్య బలోపేతంలో పట్టభద్రుల ఓటు హక్కు కీలకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా ఉపాధ్యక్షుడు, ఎమ్మెల్సీ మండల ఇన్‌చార్జి ముత్యాల శ్రీనివాస్ గౌడ్, ఓబీసీ జిల్లా అధ్యక్షుడు బలవంతుల రాజు, ఎమ్మెల్సీ మండల కన్వీనర్ ఇర్సడ్ల సదానందం, మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి వేములపల్లి శ్రీలత, మాజీ జడ్పీటీసీ టింగిలికారి సత్యనారాయణ, మండల ప్రధాన కార్యదర్శి రవ్వ శివప్రసాద్, ఊగ సాయికృష్ణ, బీజేవైఎం మండల అధ్యక్షుడు రాచర్ల నరేష్, ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మామూనూరి శ్రీనివాస్, వంగాల బుచ్చిరెడ్డి, జక్కుల మహేందర్ తదితర నాయకులు, బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జయ దుర్గ అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్



జగిత్యాల, అక్టోబర్ 15 (తెలంగాణ పత్రిక):

జగిత్యాల పట్టణంలోని విద్యానగర్‌లో జయదుర్గ సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ జయదుర్గ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారి ఆశీస్సులు పొందారు. జయదుర్గ సేవా సమితి ఆధ్వర్యంలో నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. ప్రతి రోజూ అమ్మవారికి ప్రత్యేక అలంకరణలు పూజా కార్యక్రమాలతో పాటు భక్తులకు అన్నప్రసాద వితరణ చేపడుతున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్, కౌన్సిలర్ అరవలక్ష్మి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు గాజంగి నందయ్య ప్యాక్స్ చేర్మన్ దామోదర్ రావు మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డం నారాయణ రెడ్డి మున్సిపల్ కౌన్షన్ గట్టు సతీష్ మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగాభుషణం అడువల లక్ష్మణ్ మరియు జయ దుర్గ సేవా సమితి నిర్వాహకులు ముసిపట్ల లక్ష్మీనారాయణ దాసరి దామోదర్ నలువాల శ్రీకాంత్ బిట్టు గాదె కార్తీక్ అలిశెట్టి కిషన్ సింగారావు నడిపి గంగారాం ఫణిభూషణ్ ప్రసన్న శ్రీరామ్ భగీరథ నలువాల భగీరత్ అలిశెట్టి సాయిభూషణ్ తమ్ముడు సాయి హరీష్ తిరుపురం రాంచందర్ ద్యావనపెల్లి శంకర్ మాధురి ఆయన్స్ ఆధ్వి యూత్ సభ్యులు పాల్గొన్నారు.

మానవత్వం చాటిన ధర్మాజీపేట్ గ్రామస్తులు

-దివంగత డాకూరి భరత్ కుటుంబానికి అండగా గ్రామస్తులు

-అంత్యక్రియల కోసం వచ్చిన డబ్బులతో నాలుగు సిమెంట్ బెంచీల ఏర్పాటు

-కుటుంబానికి నిత్యావసర సరుకుల అందజేత

రాయికల్ మండలం, తెలంగాణ పత్రిక,అక్టోబర్ 15.



ఆపదలో ఉన్నవారికి అండగా నిలవడమే నిజమైన మానవత్వమని ధర్మాజీపేట్ గ్రామస్తులు చాటిచెప్పారు. ఇటీవల గ్రామానికి చెందిన డాకూరి భరత్ మరణించడంతో ఆయన అంత్యక్రియల సందర్భంగా గ్రామస్తులు అందించిన డబ్బులను సద్వినియోగం చేస్తూ,గ్రామ ప్రజలకు ఉపయోగపడేలా నాలుగు సిమెంట్ బెంచీలను ఏర్పాటు చేయించారు. అంత్యక్రియల సమయంలో గ్రామస్తులు అందించిన ఆర్థిక సహకారాన్ని సమాజానికి ఉపయోగపడే విధంగా వినియోగించడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. గ్రామ ప్రజల సహకారంతో ఏర్పాటు చేసిన ఈ సిమెంట్ బెంచీలు గ్రామ ప్రజలకు ఉపయోగపడనున్నాయి.

బాధిత కుటుంబానికి నిత్యావసర సరుకుల పంపిణీ..

డాకూరి భరత్ మృతితో బాధలో ఉన్న ఆయన కుటుంబానికి అండగా నిలిచేందుకు గ్రామస్తులు మరో ముందడుగు వేశారు. కుటుంబానికి అవసరమైన నిత్యావసర సరుకులను అందజేసి తమ మానవత్వాన్ని చాటుకున్నారు. కష్టకాలంలో కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ సేవా కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వాకిటి గంగారెడ్డి, మాజీ ఎంపీటీసీ పాలిక సుధాకర్,బలుసు రంజిత్, మాజీ ఉపసర్పంచ్ పాలకుర్తి వెంకటేష్ తో పాటు గ్రామ ప్రజలు,స్నేహితుల బృందం సభ్యులు పాల్గొన్నారు.గ్రామస్తుల ఐక్యత,పరస్పర సహకారం సమాజానికి ఆదర్శంగా నిలుస్తాయని స్థానికులు అభిప్రాయపడ్డారు. ఒకవైపు గ్రామ ప్రజలకు ఉపయోగపడేలా నాలుగు సిమెంట్ బెంచీల ఏర్పాటు, మరోవైపు ఆపదలో ఉన్న కుటుంబానికి నిత్యావసర సరుకుల అందజేత ద్వారా ధర్మాజీపేట్ గ్రామస్తులు సేవాభావాన్ని చాటుకున్నారు. కష్టసమయంలో తోటి మనిషికి సహాయం చేయడం,సమాజ శ్రేయస్సు కోసం కలిసికట్టుగా ముందుకు సాగడం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని పలువురు గ్రామస్తులు పేర్కొన్నారు.

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

పాలకుర్తి అక్టోబర్ 15 (తెలంగాణ పత్రిక):





వరంగల్--ఖమ్మం--నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో హన్మకొండలోని మడికొండ సత్యసాయి గార్డెన్‌లో నిర్వహించిన ఎన్నికల సన్నాహక సమావేశంలో పాలకుర్తి శాసనసభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి పాల్గొన్నారు.ఈ సమావేశానికి పాలకుర్తి నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహాల్లో భాగంగా నిర్వహించిన ఈ సమావేశంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని తమ హాజరును నమోదు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి , పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి , కాంగ్రెస్ పార్టీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డితో పాటు ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌చార్జిలు, ఉమ్మడి జిల్లా డీసీసీ అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, టీపీసీసీ నాయకులు పాల్గొన్నారు.

స్కందమాత అలంకరణలో అమ్మవారు







-వైభవంగా శరన్నవరాత్రి ఉత్సవాలు

తానూర్:14అక్టోబర్(తెలంగాణ పత్రిక)

మండల వ్యాప్తంగా దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఐదవ రోజు గురువారం అమ్మవారు స్కందమాత రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. దుర్గ మాత మండపాల వద్ద భక్తులు తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు చిన్నారులు మంగళ హారతులతో తరలివచ్చారు దేవికి కట్న కానుకలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు మండపాల వద్ద అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు.మండల కేంద్రంలోని సాయినాగర్ లో సాయిబాబ ఆలయంలో ఇంక్విలాబ్ యూత్ ఆధ్వర్యంలో కొలువుదీరిన దుర్గామాతకు భక్తులు నైవేద్యాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు.అలాగే మండలం కేంద్రంలో సర్వజనిక్ ఆధ్వర్యంలో కొలువుదీరిన దుర్గమ్మ సన్నిధి భక్తులతో కళకళలాడింది. మండలంలోని కోలూర్ గ్రామంలో నవదుర్గ ఆధ్వర్యంలో కొలువుదీరిన దుర్గామాత దగ్గర భక్తులతో కిటకిటలాడింది. భక్తులు అమ్మవారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు.

వివిధ క్రీడల్లో సత్తా చాటిన పోచంపల్లి మోడల్ స్కూల్ విద్యార్థులు

కరీంనగర్ తెలంగాణ పత్రిక అక్టోబర్ 15





రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ పోటీలకు ఎం. అహల్య ఎంపిక -- స్విమ్మింగ్‌లో ఆదిత్య వర్మ ప్రతిభ ఇటీవల నిర్వహించిన ఉమ్మడి జిల్లా స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (SGF) క్రీడా పోటీల్లో పోచంపల్లి మోడల్ స్కూల్ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి పాఠశాలకు మంచి పేరు తీసుకువచ్చారు. ఎస్‌జీఎఫ్ అండర్-19 బాలికల విభాగంలో నిర్వహించిన ఫుట్‌బాల్ పోటీల్లో పాఠశాల విద్యార్థిని ఎం. అహల్య విశేష ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైంది. అలాగే ఎస్‌జీఎఫ్ అండర్-14 బాలుర విభాగంలో నిర్వహించిన స్విమ్మింగ్ పోటీల్లో ఆదిత్య వర్మ జిల్లా స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఉమ్మడి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ పద్మశ్రీ, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సుమన్, ఫిజికల్ డైరెక్టర్ విష్ణువర్ధన్ విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించడం ఎంతో అభినందనీయమని వారు పేర్కొన్నారు. క్రీడలు విద్యార్థుల్లో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత స్థాయి పోటీల్లో పాల్గొని రాష్ట్ర, జాతీయ స్థాయిలో పతకాలు సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యా యులు, ఫిజికల్ డైరెక్టర్ విష్ణువర్ధన్ తదితరులు పాల్గొని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.

బాధిత జర్నలిస్ట్ లకు న్యాయం చెయ్యండి

-సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి.



రాయికల్ మండల అక్టోబర్ 15(తెలంగాణ పత్రిక):

జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఆర్ఐ పద్మయ్య ప్రెస్ క్లబ్ ఖిజేఏసీ రి ఆధ్వర్యంలో బాధిత జర్నలిస్టులకు న్యాయం చెయ్యాలని వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు చింతకుంట సాయికుమార్ ,ప్రధాన కార్యదర్శి సింగిడి శంకరయ్య కోశాధికారి కడకుంట్ల జగదీశ్వర్ లు మాట్లాడుతు గంభీరావుపేట లో విరుద్ధ వార్త కథనాలు ప్రచురించరంటూ జర్నలిస్టులు శేఖర్, సంపత్‌లపై గంబీరావు పెట్ పోలీస్ అధికారి థర్డు డిగ్రీ ప్రయోగించారనే వార్త లు వెలువడుతున్న సందర్భంలో ప్రస్తుతం కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. క్రిటికల్ కేర్‌లో ఉన్న వీరు సరిగా పడుకోలేక, కూర్చోలేక అవస్థలు పడుతున్నారు. వార్తలు వ్రాస్తే ఇలా కక్ష్య పూరితంగా దాడిచేయడం సరికాదని,ఇట్టి అంశంపై నిజానిర్ధారణ చేసి జర్నలిస్ట్ లకు రక్షణగా నిలిచే సిట్టింగ్ జడ్జితో విచారణజరిపి నిజ నిజాలు నిగ్గు తేల్చాలని బాధితులకు న్యాయం చెయ్యాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు శ్యామ్ సుందర్ ,జర్నలిస్టులు గంగాధరి సురేష్ ,వాసం లింబాద్రి ఇమ్మడి విజయ్ కుమార్ ,మాలావత్ వెంకటేష్ మహమ్మద్ షాకీర్ దుగ్యాల రామాపతి రావు ,కొండ కళ్యాణ్ , మొగిలి పాక మహేష్ ,ఇర్ఫాన్ గట్టుపల్లి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

ధర్మ జాగారణ పాదయాత్ర



తానూర్:15అక్టోబర్(తెలంగాణ పత్రిక)

దుర్గ నవరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని (లలిత పంచమి సందర్భంగా) మండలంలోని బోరిగం గుట్ట బాలాజీ ఆలయంలో గురువారం ఉదయం ధర్మ జాగారణ, పండరీపురం వారి భక్తుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అసంతరం ధర్మ దజ్వాలతో అక్కడి నుంచి భజనలు కీర్తనలు భజన గీతాలు ఆలపిస్తూ ధర్మ జాగారణ నినాదాలతో బాసర అమ్మ వారి క్షేత్రానికి పాదయాత్రగా వెళ్లారు. ఈ సందర్భంగా పాదయాత్రలో పాల్గొన్న భక్తులకు మండల కేంద్రానికి చెందిన డాక్టర్ జోగ్దండే చంద్రకాంత్ ఆధ్వర్యంలో భక్తులకు అల్పాహారం అందించి తన సేవ భావాన్ని చాటుకున్నా. పాదయాత్రలు భక్తులకు ఇలాంటి ఇబ్బందులు కలగకుండా అల్పాహారం ఏర్పాటు చేయడం పట్ల పలువురు అభినందించారు.

టెన్నిస్ పోటీలకు అబ్జర్వర్ గా రాజమల్లయ్య నియామకం

కరీంనగర్ తెలంగాణ పత్రిక అక్టోబర్ 15



70వ ఎస్జీఎఫ్ రాష్ట్రస్థాయి లాన్ టెన్నిస్ పోటీలకు అబ్జర్వర్ గా ఫిజికల్ డైరెక్టర్ బూట్ల రాజమల్లయ్య నియామకమయ్యారు.జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఫిజికల్ డైరెక్టర్ గా పనిచేస్తున్న బూట్ల రాజమల్లయ్యను నియమిస్తూ ఎస్జీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఏ.ఉషారాణి ఆర్.సీ.నంబర్: ఆర్/4/ఎస్.జి.ఎఫ్ టీ జీ /2026, తేదీ:12-10-2026 న ఉత్తర్వులు జారీ చేశారు. హనుమకొండ జిల్లా కేంద్రంలోని జవహర్లాల్ నెహ్రూ స్టేడియం ఆవరణలోని లాన్ టెన్నిస్ కోర్టులో నిర్వహించే అండర్ 17 బాలబాలికల జట్ల టోర్నమెంట్ రాష్ట్రస్థాయి టోర్నమెంట్ అబ్జర్వర్ గా నియామకమైన సందర్భంగా రాజమల్లయ్య గురువారం మాట్లాడుతూ హనుమకొండ జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో గురువారం నుండి శనివారం వరకు ఎస్ జి ఎఫ్ అండర్-17 బాలబాలికలకు లాన్ టెన్నిస్ పోటీలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. 24 ఏళ్ళ తన సర్వీస్ లో తొలిసారిగా తాను రాష్ట్ర స్థాయి ఎస్ జీ ఎఫ్ లాన్ టెన్నిస్ పోటీలకు అబ్జర్వర్ గా నియామకమైనట్లు తెలిపారు.తనను అబ్జర్వర్గా నియమించిన ఎస్జీఎఫ్ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి ఏ .ఉషారాణికి ,తన నియామకానికి సహకరించిన ఎస్జీఎఫ్ సెక్రటరీలు వాసుదేవరావు , చక్రధర్ రావు లకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా డి ఈ ఓ కె. రాము, డీ వై ఎస్ ఓ డాక్టర్ రవికుమార్, ఏ ఎం ఓ చంద్రశేఖర్ రెడ్డి, యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ నోడల్ ఆఫీసర్ శ్రీనివాస్ , కొడిమ్యాల సర్పంచ్ జీవన్ రెడ్డి,జెడ్ పీ హెచ్ ఎస్ కొడిమ్యాల హెచ్ ఎం విజయేంద్ర మరియు ఉపాధ్యాయ బృందంతో పాటు పలువురు పి డి రాజమల్లయ్య ను అభినందించారు.

భీమారం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గా కాసిపేట రవి



భీమారం, అక్టోబర్ 15, తెలంగాణ పత్రిక :

భీమారం మండల ప్రెస్ క్లబ్ రెండేళ్లు పూర్తి చేసుకుని మూడో సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంలో నూతన క్లబ్ ను ఎన్నుకున్నారు.ఈ క్లబ్ ముఖ్య ఉద్దేశ్యం ప్రజా సమస్య లను ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లడంతో పాటు, ప్రజల అండగా నిలిచి సమస్యల పరిష్కారానికి మరింత కృషి చేయాలని ప్రెస్ క్లబ్ కీలక నిర్ణయం తీసుకుంది. అదేవిధంగా ప్రజలకు, ప్రభుత్వాలకు మధ్య వారధిగా ఉంటూ గ్రామీణ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలను వెలుగులోకి తీసుకురావడం, అధికారుల నిర్లక్ష్యాన్ని ప్రశ్నించడం, ప్రజలకు న్యాయం జరిగేలా వార్తా కథనాల ద్వారా కృషి చేయడం ప్రెస్ క్లబ్ ప్రధాన లక్ష్యమని సభ్యులు పేర్కొన్నారు.ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు గా సాయిని శ్రీకాంత్, ఉపాధ్యక్షులుగా నాంపల్లి చంద్రశేఖర్, జనరల్ సెక్రటరీగా నూతి నాగరాజు, కోశాధికారిగా కాల్వ నరేష్, కార్యవర్గ సభ్యుడిగా మంత్రి గజానంద్ ఎన్నికయ్యారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA
TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా బిజినెస్

తలకొండపల్లిలో బీజేపీ నాయకులకు ఘన సన్మానం



కల్వకుర్తి అక్టోబర్ 15 తెలంగాణ పత్రిక

తలకొండపల్లి: బీజేపీ పార్టీలో వివిధ బాధ్యతలు చేపట్టిన నాయకులను బీజేపీ మాజీ మండల అధ్యక్షులు దోర్నాల వెంకటేశ్వర్ రెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బీజేపీ తలకొండపల్లి మండల అధ్యక్షులు నీలకంఠ పాండు, నాగర్ కర్నూలు జిల్లా దళిత మోర్చా ఉపాధ్యక్షులు పెరుమాళ్ల రాజు, దీజీవీ నాగర్ కర్నూలు జిల్లా ప్రధాన కార్యదర్శి పద్మ అనిల్ ముదిరాజ్‌లను శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. పార్టీ కోసం కృషి చేస్తూ వివిధ బాధ్యతలు నిర్వహిస్తున్న నాయకులను ఈ సందర్భంగా ఆయన అభినందించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ, దీజీవీ నాయకులు నర్సింహా,నాయిని కుమార్, ఈసారి బాలకృష్ణ, శ్రీను, పుట్ట రాము, ఈసారి ప్రవీణ్, వెంకటేష్, అనుపటి పాండు, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

రాజరాజేశ్వర విగ్రహ ప్రతిష్టాపన

-హోమంలో పాల్గొన్న దంపతులు



ముధోల్: 15అక్టోబర్(తెలంగాణ పత్రిక)

మండలంలోని చించాల గ్రామంలో గురువారం శ్రీ రాజరాజేశ్వర ఆలయంలో విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ వేద పండితులు బబ్రు మహారాజు ఆధ్వర్యంలో వేద మంత్రోచ్ఛారణల మధ్య విగ్రహాన్ని ప్రతిష్టించారు. దీంతో గ్రామానికి చెందిన ఆలయ నిర్వాహకులు కన్నోల్ల పెద్ద రాజేశ్వర్, నడిపి రాజేశ్వర్, హన్మండ్లు, చిన్న రాజేశ్వర్ నూతన ఆలయాన్ని నిర్మించారు. ఈ సందర్భంగా ఆలయంలో విగ్రహ ప్రతిష్టాపన అనంతరం దంపతులచే హోమ కార్యక్రమాన్ని చేపట్టారు. నూతన ఆలయాన్ని మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి, ముధోల్ ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ అనిల్ కుమార్,పిఎసిఎస్ మాజీ చైర్మన్ సురేందర్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు సాపే వార్ కిష్టయ్య, స్థానిక సర్పంచ్.స్థానిక సర్పంచ్ సర్వేష్ , వెంకటాపూర్ సర్పంచ్ శ్రావణి శేఖర్, తరోడ సర్పంచ్ అరిపోద్దిన్ మాజీ సర్పంచ్ సత్యనారాయణ, ఉప సర్పంచ్ పీసర సాయినాథ్ గౌడ్,విట్టల్, వంశీలు దర్శించుకున్నారు.ఈ కార్యక్రమంలో కన్నోల్ల రాధాకృష్ణ, రవికుమార్, రాంచరణ్, అంజయ్య, రఘు, రామ్ కిషోర్, రాంప్రసాద్, నాయకులు శివరామ్, గట్టుపల్లి భీమెంధర్, చింటు ,అంజయ్య, శ్రీకాంత్ పాల్గొన్నారు.

టెన్నిస్ పోటీలకు అబ్జర్వర్ గా శ్రీనివాస్ నియామకం

కరీంనగర్ తెలంగాణ పత్రిక అక్టోబర్ 15



70వ ఎస్జీఎఫ్ రాష్ట్రస్థాయి లాన్ టెన్నిస్ పోటీలకు అబ్జర్వర్ గా ఫిజికల్ డైరెక్టర్ కొమురోజు శ్రీనివాస్ నియామకమయ్యారు. పెద్దపల్లి జిల్లా మంథని మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఫిజికల్ డైరెక్టర్ గా పనిచేస్తున్న శ్రీనివాస్ ను నియమిస్తూ ఎస్జీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఏ. ఉషారాణి ఆర్.సీ.నంబర్:ఆర్/4/ఎస్.జి.ఎఫ్ టీ జీ /2026, తేదీ:12-10-2026 న ఉత్తర్వులు జారీ చేశారు. హనుమకొండ జిల్లా కేంద్రంలోని జవహర్లాల్ నెహ్రూ స్టేడియం ఆవరణలోని లాన్ టెన్నిస్ కోర్టులో నిర్వహించే అండర్ 19 బాలబాలికల జట్ల టోర్నమెంట్ రాష్ట్రస్థాయి టోర్నమెంట్ అబ్జర్వర్ గా నియామకమైన సందర్భంగా శ్రీనివాస్ గురువారం మాట్లాడుతూ హనుమకొండ జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో గురువారం నుండి శనివారం వరకు ఎస్ జి ఎఫ్ అండర్-19 బాలబాలికలకు లాన్ టెన్నిస్ పోటీలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. తనను అబ్జర్వర్గా నియమించిన ఎస్జీఎఫ్ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి ఏ .ఉషారాణికి ,తన నియామకానికి సహకరించిన ఎస్జీఎఫ్ సెక్రటరీలు వాసుదేవరావు , లక్ష్మణ్ లకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా పలువురు పి డి శ్రీనివాస్ ను అభినందించారు.

ఓటర్ల జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణ ప్రక్రియను ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా, పూర్తి పారదర్శకతతో నిర్వహించాలి

-అధికారులను ఆదేశించిన జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ..

అక్టోబర్ 15 తెలంగాణ పత్రిక

జయశంకర్ భూపాలపల్లి నియోజకవర్గం గోరి కొత్తపల్లి మండలం చెన్నపూర్ గ్రామంలోని 263వ నంబర్ పోలింగ్ కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ఓటరు నమోదు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఓటరు నమోదుకు వచ్చిన దరఖాస్తును పరిశీలించారు. ఇప్పటి వరకు ఎన్ని దరఖాస్తులు వచ్చాయి, ఓటర్ల జాబితా నుంచి తొలగించిన పేర్లు, కొత్త ఓటరు నమోదులు, ఓటరు వివరాల్లో మార్పులు, చేర్పులకు సంబంధించి అందిన దరఖాస్తుల వివరాలను బూత్ స్థాయి అధికారిని అడిగి తెలుసుకున్నారు. దరఖాస్తులను నిబంధనల



ప్రకారం పరిశీలించి, రికార్డులను ఎప్పటికప్పుడు పక్కాగా నిర్వహించాలని సూచించారు. 16వ తేదీ శుక్రవారం కూడా అన్ని పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యేక శిబిరాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు పేర్కొన్నారు. 18 సంవత్సరాలు నిండిన యువతీ, యువకులు ఓటరు జాబితాలో నమోదు కొరకు ఫారం 6 ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. ఇప్పటికే ఓటరుగా నమోదైన వారు తమ ఓటరు కార్డులో పేరు, చిరునామా తదితర వివరాల్లో తప్పులు ఉంటే సరిచేసుకోవడంతో పాటు, అవసరమైన మార్పులు, చేర్పుల కోసం సంబంధిత ప్రత్యేక పోలింగ్ కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు చాలా కీలకమైనదని, అర్హత కలిగిన ప్రతి పౌరుడు తన ఓటు హక్కును వినియోగించుకునేలా ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకోవాలని ఆయన తెలిపారు. ఈ తనిఖీ కార్యక్రమంలో ఆర్డిఓ హరికృష్ణ, తహసీల్దార్ హేమ, సర్పంచ్ భిక్షపతి, బిఎల్ఓ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి విద్యార్థి ఉన్నతికి ఉపాధ్యాయులు బాధ్యతగా పనిచేయాలి

-జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

నిర్మల్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 15 (తెలంగాణ పత్రిక)

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న ప్రతి విద్యార్థి విద్యాపరంగా ఉన్నత స్థాయికి చేరుకునేలా ఉపాధ్యాయులు బాధ్యతగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో విద్యాశాఖపై నిర్వహించిన సుదీర్ఘ సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఉపాధ్యాయులు, విద్యార్థుల క్రమం తప్పని హాజరుతోనే ప్రభుత్వ విద్యావ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని అన్నారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించే ఉపాధ్యాయులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విద్యార్థుల్లో నైపుణ్యాలు, విషయ పరిజ్ఞానం, అవగాహన సామర్థ్యాలను పెంపొందించేలా బోధన కొనసాగించాలని సూచించారు. తరచూ పాఠశాలకు గైర్హాజరవుతున్న విద్యార్థులను గుర్తించి, వారి తల్లిదండ్రులతో మాట్లాడి గైర్హాజరుకు గల కారణాలను తెలుసుకోవాలని, వారు క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బోర్డు పరీక్షలకు విద్యార్థులను ఇప్పటి నుంచే స్పష్టమైన ప్రణాళికతో సిద్ధం చేయాలని కలెక్టర్ సూచించారు. నిర్ణీత గడువులోగా సిలబస్‌ను పూర్తి



చేసి, ప్రతి సబ్జెక్టును విద్యార్థులు సులభంగా అర్థం చేసుకునే విధంగా బోధించాలని అన్నారు. విద్యార్థుల సందేహాలను ఎప్పటికప్పుడు నివృత్తి చేస్తూ, పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు పాఠశాలల్లో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన సౌకర్యాలు కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతిరోజూ నిర్దేశించిన మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందేలా పర్యవేక్షించాలని తెలిపారు. పాఠశాలల్లో అవసరమైన మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. ప్రతి విద్యార్థికి ఆధార్ కార్డు ఉండేలా సంబంధిత అధికారులు చర్యలు



చేపట్టాలని ఆదేశించారు.

విద్యార్థుల కోసం 'అభ్యాస దీపిక' వెబ్‌సైట్ రూపకల్పనపై ప్రధానోపాధ్యాయుడికి అభినందన

ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల కోసం 'అభ్యాస దీపిక' వెబ్‌సైట్‌ను రూపొందించిన ప్రధానోపాధ్యాయుడు మునిందర్ రాజును జిల్లా కలెక్టర్ అభినందించారు. గణితం తదితర సబ్జెక్టులను విద్యార్థులు సులభంగా అర్థం చేసుకునేలా పాఠాలు, మెళకువలు, అభ్యాస విధానాలను అందుబాటులోకి తీసుకువచ్చేందుకు ప్రత్యేక చొరవతో వెబ్‌సైట్‌ను రూపొందించడం అభినందనీయమన్నారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి దోహదపడే ఇలాంటి వినూత్న ఆలోచనలు, సాంకేతిక పరిజ్ఞాన ఆధారిత కార్యక్రమాలను మరింత మంది ఉపాధ్యాయులు చేపట్టాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి భోజన్న, ఎంఈఓలు, విద్యాశాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మహాలక్ష్మి దేవిగా ఏడుపాయల వన దుర్గమ్మ



-కన్నుల పండువగా కొనసాగుతున్న దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

-అమ్మను దర్శించి తరిస్తున్న భక్తజనం

-నేడు చదువుల వరదాయినిగా వన దుర్గమ్మ దర్శనం

పాపన్నపేట, అక్టోబర్ 15: (తెలంగాణ పత్రిక)

మంజీరా నది ఏడుపాయలుగా చీలి ప్రవహించే ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ఏడుపాయల వనదుర్గాదేవి ఆలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు కన్నుల పండుగగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ఐదో రోజైన గురువారం పంచమిని పురస్కరించుకొని వనదుర్గమ్మను మహాలక్ష్మి దేవి రూపంలో



అలంకరించారు.

మహాలక్ష్మి దేవిగా ప్రత్యేక అలంకరణలో అమ్మవారు

ఆలయ అర్చకులు వేకువజామునే అమ్మవారికి అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. అనంతరం పెసర రంగు చీరతో పాటు వివిధ రకాల పుష్పాలు, పూజా సామాగ్రితో అమ్మవారిని సుందరంగా అలంకరించారు. ప్రత్యేక పూజల అనంతరం భక్తులకు దర్శనం కల్పించారు. మహాలక్ష్మి అలంకరణలో కొలువు దీరిన అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. జిల్లాలోని వివిధ ప్రాంతాలతో పాటు ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించు



కున్నారు. తమ కుటుంబాలను చల్లగా చూడాలని దుర్గమ్మను వేడుకున్నారు. ఆలయ ప్రాంగణం భక్తుల రాకతో సందడిగా మారింది. ఉత్సవాల్లో ఆలయ సిబ్బంది, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. నేడు సరస్వతి దేవి రూపంలో వన దుర్గమ్మ దర్శనం శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆరో రోజు శుక్రవారం వన దుర్గమ్మ చదువుల వరదాయిని సరస్వతి దేవి రూపంలో భక్తులకు దర్శనమివ్వనున్నారు. ఈ సందర్భంగా అమ్మవారిని తెలుపు రంగు వస్త్రాలతో అలంకరించనున్నట్లు ఆలయ అర్చకులు తెలిపారు. అమ్మవారి దర్శనం కోసం భక్తులు తరలిరానున్న నేపథ్యంలో ఆలయంలో ఏర్పాట్లు కొనసాగుతున్నాయి.

స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం చిల్పూరులో జనసేన పట్టభద్రుల ఓటర్ నమోదు కార్యక్రమం

-ఎమ్మెల్సీ కో-ఆర్డినేటర్లు మండపాక కావ్య బెక్కం జనార్దన్

జగిత్యాల, అక్టోబర్ 15 (తెలంగాణ పత్రిక):

జనగామ జిల్లా చిల్పూరు స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గ జనసేన పార్టీ నాయకుడు కనకం రంజిత్ ఆధ్వర్యంలో చిల్పూరు మండల కేంద్రంలో నిర్వహించిన పట్టభద్రుల ఓటర్ నమోదు కార్యక్రమానికి ఎమ్మెల్సీ ఎన్నికల నియోజకవర్గ కో-ఆర్డినేటర్లు మండపాక కావ్య బెక్కం జనార్దన్ జనసేన పార్టీ రాష్ట్ర నాయకులు గాదె పృథ్వీ హాజరయ్యారు. ఈ సందర్భంగా పట్టభద్రుల ఓటర్ నమోదు ప్రక్రియను చేపట్టి అర్హులైన పట్టభద్రులు తమ పేర్లను ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాలని సూచించారు. అనంతరం చిల్పూరు మండలానికి చెందిన జనసేన



పార్టీ ముఖ్య నాయకులతో సమావేశమై పట్టభద్రుల ఓటరు నమోదు ప్రక్రియపై చర్చించారు. పార్టీ నాయకులు కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తూ నియోజకవర్గంలోని అర్హులైన పట్టభద్రులందరికీ ఓటరు నమోదుపై అవగాహన కల్పించాలని కోరారు. ఓటరు నమోదు కార్యక్రమాన్ని క్షేత్ర స్థాయిలో విస్తృతంగా చేపట్టి ఎన్నికల ప్రక్రియలో పట్టభద్రులు భాగస్వాములు అయ్యేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి డా: గడల శ్రీనివాసరావుకు మద్దతుగా పట్టభద్రులు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని పార్టీ నాయకులు కోరారు. పట్టభద్రుల సమస్యలు వారి హక్కులకు సంబంధించిన అంశాలపై ప్రజల్లో అవగాహన కల్పిస్తూ పార్టీ శ్రేణులు సమష్టిగా ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు ఆమంచ సునీల్ కొలిపాక వంశీకృష్ణ వస్కుల అనిల్ కరుణాకర్ రాకేష్ రాజు కార్తీక్ వరుణ్ శ్రీధర్ శ్రీనివాస్ తిరుపతి నరేష్ ధనుష్ చరణ్ భూక్య జగన్ తదితరులు పాల్గొన్నారు.

చిన్నతనంలోనే తల్లిని కోల్పోయాడు.. తండ్రి దూరమయ్యాడు

-విద్యుత్ ప్రమాదంలో రెండు చేతులు కోల్పోయాడు
-చేతులు లేకున్నా ఆత్మవిశ్వాసమే అండ
-నానమ్మే లోకంగా బతుకు పోరాటం
-ఉపాధి కల్పించి ఆదుకోవాలని వేడుకోలు

నంగునూరు, అక్టోబరు 15(తెలంగాణ పత్రిక):





విధి అతడికి చిన్నతనంలో కష్టాలను పరిచయం చేసింది. అమ్మ ప్రేమకు దూరం అయింది. నాన్న తోడుకు నోచుకోలేదు. ఆత్మవిశ్వాసంతో నానమ్మ తోడుగా జీవిస్తున్న తను విద్యుత్ ప్రమాదంలో రెండు చేతులు కోల్పోయాడు. చేతులు లేకుండా జీవితాన్ని సాగించాల్సిన పరిస్థితి ఎదురైనా అతడు కుంగిపోలేదు. తన కష్టాలను పంటి బిగువున భరిస్తున్నాడు. వృద్ధాప్యంలో ఉన్న నానమ్మకు అండగా నిలవాలనే ఆశతో జీవిత పోరాటాన్ని కొనసాగిస్తున్నాడు. సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలం గట్ల మల్యాలకు చెందిన ముడికె వెంకటేశ్ చిన్నతనంలోనే తల్లి చనిపోయింది. తండ్రి మరో వివాహం చేసుకుని బతుకు దెరువు కోసం హైదరాబాద్ వలస వెళ్లి అక్కడే స్థిరపడ్డాడు. ఈ పరిస్థితుల్లో తనకంటూ కుటుంబ అండ లేకపోవడంతో కూలీ పనులు చేసుకుంటూ జీవిస్తున్నాడు. రెండేళ్ల కిందట అనుకోని ప్రమాదం ఎదురైంది. విద్యుత్తు ప్రమాదంలో రెండు చేతులు కోల్పోయాడు. చేతులే జీవన ఆధారంగా కష్టపడిన అతడికి అవే దూరం అయ్యాయి. వైద్యం కోసం రూ.20లక్షలు అప్పు చేసి ఖర్చు చేయాల్సి వచ్చింది. వారసత్వంగా వచ్చిన భూమిని అమ్మి అప్పులు తీర్చారు.రెండు చేతులు లేకపోవడం వెంకటేశ్ జీవితాన్ని మరింత కష్టతరం చేసింది. రోజువారీ అవసరాలు తీర్చుకోవడం నుంచి జీవనోపాధి పొందడం వరకు ప్రతిదీ సవాలుగా మారింది. అయినప్పటికీ తన పరిస్థితికి కుంగి పోలేదు. ఎలాగైనా జీవనాన్ని సాగించాలన్న పట్టుదలతో ముందుకు సాగుతున్నాడు. శారీరక వైకల్యం వెనక్కి లాగుతున్నా, ఆత్మవిశ్వాసం అతడిని ముందుకు నడిపిస్తోంది. జీవితంలో అండగా నిలవాల్సిన కుటుంబ సభ్యులు దూరం అవటంతో 90 ఏళ్ల నానమ్మ మల్లవ్వ వెంకటేశ్ కు అండగా నిలిచింది. వృద్ధాప్యంలో ఆమె మనవడిని చూసుకుంటూ నానా అవస్థలు పడుతోంది. నానమ్మనే తాను చూసుకునే పరిస్థితికి చేరాలనేది వెంకటేశ్ లక్ష్యం. తపన ఉన్నా చేతులు లేవు. ప్రభుత్వం మానవతా దృక్పథంతో ప్రభుత్వ కార్యాలయంలో ఉపాధి కల్పించాలని కోరుతున్నారు. ప్రభుత్వ అధికారులు స్పందించి ఆయన చేయతగ్గ ఉద్యగమో, ఉపాధో చూపించాల్సిన అవసరం ఉంది. ఈ పరిస్థితుల్లో వెంకటేష్‌కు తన నానమ్మ మల్లమ్మే ప్రధాన ఆధాంగా నిలిచింది. తల్లిదండ్రుల ప్రేమకు దూరమైన అతడికి నానమ్మే అమ్మగా, నాన్నగా మారి తోడుగా నిలిచింది. ఆమె నీడలోనే జీవితాన్ని ముందుకు నడిపిస్తున్నాడు. వృద్ధాప్యంలో ఉన్న నానమ్మ మల్లమ్మను చూసుకోవాలనే బాధ్యత వెంకటేశ్ మనసులో బలంగా ఉంది. ఆమెకు ఆసరాగా నిలవాలని ఆరాట పడుతున్నాడు. ఇందుకోసం జీవనాధారం సంపాదించుకోవాలని కోరుకుంటున్నాడు. ఉపాధి లేకపోవడంతో వారి జీవితం కష్టాల మధ్య సాగుతోంది. కనీస అవసరాలు తీర్చుకోవడానికి ఇబ్బందులు ఎదురు అవుతున్నాయి. తన పరిస్థితిని అర్థం చేసుకుని ఎవరైనా ఉపాధి కల్పిస్తే, నానమ్మను చూసుకుంటూ గౌరవంగా జీవించవచ్చనే ఆశతో ఎదురు చూస్తున్నాడు. వెంకటేశ్ కు కావాల్సింది కేవలం ఆర్థిక సహాయం మాత్రమే కాదు. తన కష్టాల నుంచి బయటపడి జీవించేందుకు ఓ అవకాశం కోసం ఎదురు చూస్తున్నాడు. దింట్లో భాగంగానే గత సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమానికి తన నానమ్మ మల్లవ్వతో కలిసి వెళ్లిన వెంకటేశ్ తనకు ఉపాధి అవకాశం కల్పించాలని జిల్లా కలెక్టర్ కు విజ్ఞప్తి చేశాడు. అతని జీవిత పోరాటం ప్రతి ఒక్కరి హృదయాలను కదిలిస్తోంది. అనాథ పరిస్థితుల్లో పెరిగి, శారీరక వైకల్యంతో పోరాడుతూ, వృద్ధ నానమ్మకు అండగా నిలవాలని తపిస్తున్న అతనికి చేయూత ఇవ్వాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు, దాతలు స్పందించి వెంకటేశ్ తగిన ఉపాధి కల్పించడంతోపాటు, ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా అండగా నిలవాలని పలువురు కోరుతున్నారు. అతడి సామర్థ్యానికి అనుగుణంగా ఉపాధి లేదా స్వయం ఉపాధి అవకాశం కల్పిస్తే, తన జీవితాన్ని తానే నిర్మించుకునే అవకాశం లభిస్తుంది. అమ్మను కోల్పోయాడు.. నాన్నకు దూరమయ్యాడు. రెండు చేతులు లేక జీవితంతో పోరాడుతున్నాడు.. అయినా నానమ్మను చూసుకోవాలనే ఆశను మాత్రం వదులుకోలేదు. సమాజం అందించే చిన్న చేయూత అతడి జీవితంలో పెద్ద మార్పుకు నాంది కావచ్చు. వెంకటేశ్ కన్నీళ్లను తుడిచి, ఆత్మగౌరవంతో బతికే అవకాశం కల్పిద్దాం.

మహాసభకు వాల్ రైటింగ్ ప్రారంభించిన జూలకంటి రంగారెడ్డి

-కార్మిక ,కర్షక పోరాటాల స్ఫూర్తితో రైతు మహాసభ నిర్వహించలి
-ఏఐకేఎస్ కేంద్ర కమిటీ సభ్యులు జూలకంటి రంగారెడ్డి

అక్టోబరు 15(తెలంగాణ పత్రిక):



మిర్యాలగూడ వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాల పురిటిగడ్డ నల్లగొండ జిల్లాలో నవంబర్ 15నుంచి 18వ తేదీ వరకు జరగనున్న అఖిల భారత 36వ రైతు మహాసభలను విజయవంతం చేయడానికి కార్మికులు, కర్షకులు, ప్రజలు సమష్టిగా కృషి చేయాలని ఏఐకేఎస్ కేంద్ర కమిటీ సభ్యులు జూలకంటి రంగారెడ్డి పిలుపునిచ్చారు. అందులో భాగంగా గురువారం నాడు మిర్యాలగూడ పట్టణంలో మహాసభల గురించి వాల్ రైటింగ్ ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం దేశ రైతాంగ ఉద్యమ చరిత్రలో ప్రత్యేకమైన స్థానాన్ని కలిగి ఉందన్నారు. నల్లగొండ గడ్డ అనేక రైతాంగ పోరాటాలకు స్ఫూర్తినిచ్చిందని, అదే పోరాట స్ఫూర్తితో ప్రస్తుత రైతాంగ సమస్యలపై ఐక్యంగా ఉద్యమించాల్సిన అవసరం ఉందని అన్నారు. దేశంలో రైతులు, వ్యవసాయ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై విస్తృతంగా చర్చించడంతో పాటు, రైతాంగ ఉద్యమ భవిష్యత్ కార్యాచరణపై నిర్ణయాలు తీసుకునేందుకు అఖిల భారత రైతు మహాసభలు వేదికగా నిలుసాయని తెలిపారు. రైతాంగ సమస్యల పరిష్కారం కోసం కార్మిక,కర్షక ఐక్యతను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. రైతుల సమస్యలు కేవలం రైతులకే పరిమితమైనవి కాదని, వ్యవసాయంపై ఆధారపడిన కోట్లాది మంది ప్రజల జీవనంతో ముడిపడి ఉన్నాయని పేర్కొన్నారు. రైతులు, కార్మికులు, వ్యవసాయ కార్మికులు, ప్రజాసంఘాలు ఐక్యంగా ముందుకు సాగితేనే ప్రజా సమస్యల పరిష్కారానికి బలమైన ఉద్యమాలను నిర్మించగలమన్నారు. మహాసభల ప్రచారాన్ని గ్రామగ్రామాన, కార్మిక ప్రాంతాల్లో విస్తృతంగా నిర్వహించాలని, కార్మికులు పెద్ద సంఖ్యలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. మహాసభల విజయవంతం కోసం విరాళాలు, ప్రచారం, ఇతర కార్యక్రమాల్లో కార్మికులు మరియు ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వీరేపల్లి వెంకటేశ్వర్లు, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

తక్కువ నీటితో ఎక్కువ దిగుబడులు సాధించాలి

– టీపీసీసీ కార్యదర్శి, ఏఎంసీ చైర్మన్ దేవులపల్లి యాదగిరి రైతులకు సూచన

సంగునూరు, అక్టోబరు 15,(తెలంగాణ పత్రిక):



యాసంగి సీజన్‌లో రైతులు తక్కువ నీటితో పండే పంటలను సాగు చేసి, అధిక దిగుబడులు సాధించాలని టీపీసీసీ కార్యదర్శి, నంగునూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఏఎంసీ) చైర్మన్ దేవులపల్లి యాదగిరి సూచించారు. గురువారం సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం సిద్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటి కార్యాలయంలో ఆయన మాట్లాడారు. ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని కోరారు. నీటి లభ్యతకు అనుగుణంగా పంటలను ఎంపిక చేసుకోవాలని సూచించారు. వ్యవసాయ శాస్త్రవేత్తలు, అధికారుల సలహాలు తీసుకోవాలని యాదగిరి అన్నారు. శాస్త్రీయ సాగు పద్ధతులను పాటించి మెరుగైన దిగుబడులు సాధించాలని కోరారు. ఆధునిక వ్యవసాయ పద్ధతులను అందిపుచ్చుకోవాలని సూచించారు. తద్వారా పెట్టుబడి ఖర్చులను తగ్గించుకోవచ్చని పేర్కొన్నారు. రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. పంటలకు నిరంతర విద్యుత్ సరఫరా అందేలా సంబంధిత అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని కోరారు. నీటి వనరులను పొదుపుగా వినియోగించుకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాలమాకుల పీఏసీఎస్ వైస్ చైర్మన్ గంగుల రవి, పాలమాకుల గ్రామశాఖ అధ్యక్షుడు బస్వరాజు రాములు పాల్గొన్నారు.

శ్రీ లలిత త్రిపుర సుందరి దేవి అలంకరణలో చండిక అమ్మవారు

పాలకుర్తి,అక్టోబర్ 15(తెలంగాణ పత్రిక):: శ్రీసోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి



ఆలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గురువారం ఐదవ రోజు శ్రీ లలిత త్రిపుర సుందరి దేవి అలంకరణలో చండి అమ్మవారు భక్తులకు దర్శనం ఇచ్చారు. అర్చకులు అమ్మవారికి పంచామృత అభిషేకం,కుంకుమార్చన, చండీ హోమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో భాగం లక్ష్మీ ప్రసన్న, ఆలయ అర్చకులు,సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

దసరా ఐక్యత గీతం ఆవిష్కరణ

-ఐక్యత, ధర్మం, దేశభక్తిని చాటే గీతం..
-ఆర్ఆర్ టీమ్‌కు టీయూడబ్ల్యూజే రంగారెడ్డి జిల్లా, అధ్యక్షుడు ఉప్పర శేఖర్ సాగర్ అభినందనలులి



రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి, అక్టోబర్ 15 (తెలంగాణ పత్రిక)

దసరా పండుగ ప్రాధాన్యతను చాటిచెబుతూ, ప్రజల్లో ఐక్యత, ధర్మం, దేశభక్తి భావాలను పెంపొందించాలనే ఉద్దేశంతో రూపొందించిన దసరా ఐక్యత గీతాన్ని టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు ఉప్పర శేఖర్ సాగర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. దసరా పండుగ సందర్భంగా ప్రజల్లో సామాజిక ఐక్యతను బలోపేతం చేయడంతో పాటు ధర్మం, న్యాయం, దేశభక్తి వంటి ఉన్నతమైన విలువలను చాటిచెప్పే లక్ష్యంతో ఈ గీతాన్ని రూపొందించడం అభినందనీయమని ఉప్పర శేఖర్ సాగర్ పేర్కొన్నారు. సంగీతం ద్వారా ప్రజల్లో స్ఫూర్తిని నింపుతూ, సమాజంలో సోదరభావం, ఐకమత్యం పెంపొందించేందుకు చేస్తున్న ప్రయత్నం ప్రశంసనీయమని అన్నారు. ఈ సందర్భంగా దసరా ఐక్యత గీతాన్ని రూపొందించిన ఆర్ఆర్ టీమ్ బృందాన్ని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. పండుగల అసలైన సందేశాన్ని ప్రజలకు చేరవేయడంతో పాటు యువతలో దేశభక్తి భావాలను పెంపొందించేలా ఇటువంటి సృజనాత్మక కార్యక్రమాలు నిర్వహించడం సంతోషకరమని పేర్కొన్నారు. దసరా పండుగ చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా నిలుస్తుందని, ధర్మబద్ధమైన జీవనం, ఐక్యత, సామాజిక బాధ్యతల ప్రాధాన్యతను గుర్తుచేస్తుందని తెలిపారు. ఈ సందేశాలను గీతం రూపంలో ప్రజల్లోకి తీసుకెళ్లడం ద్వారా పండుగ స్ఫూర్తిని మరింత విస్తృతంగా చాటవచ్చని అభిప్రాయపడ్డారు. ఆర్ఆర్ టీమ్ రూపొందించిన దసరా ఐక్యత గీతం ప్రజల్లో ఐకమత్యం, ధర్మనిష్ఠ, దేశభక్తి భావాలను మరింత బలోపేతం చేయాలని పలువురు ఆకాంక్షించారు..


అస్తవ్యస్తంగా పాములపాడు డ్రైనేజీ వ్యవస్థ

-డెంగ్యూ, మలేరియా ముప్పుతో వణికిపోతున్న గ్రామస్తులు!
-పట్టించుకోని పంచాయతీ పాలకవర్గం, అధికారులు హెచ్చరిస్తున్నా స్పందించని వైనం



మాడుగులపల్లి// నల్గొండ//అక్టోబర్:(తెలంగాణ పత్రిక):-

మాడ్గులపల్లి మండలంలోని పాములపాడు గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా అస్తవ్యస్తంగా తయారైంది గ్రామంలో మురుగునీటి పారుదల సక్రమంగా లేకపోవడంతో ప్రధాన వీధులన్నీ మురుగుమయంగా మారాయి ఎక్కడ చూసినా నిలిచిపోయిన మురుగునీటితో దుర్వాసన వస్తుండటంతో పాటు, ఈగలు, దోమలు విపరీతంగా విజృంభిస్తున్నాయి గ్రామంలో నెలకొన్న ఈ దుస్థితి వల్ల ప్రజలు తీవ్ర ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా దోమల బెడద ఎక్కువ కావడంతో డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటి ప్రాణాంతక జ్వరాలు ప్రబలే ప్రమాదం పొంచి ఉందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ ముప్పుపై స్థానిక వైద్యాధికారులు సైతం పలుమార్లు హెచ్చరించినప్పటికీ, పంచాయతీ పాలకవర్గం మరియు సంబంధిత అధికారులు మాత్రం ఎటువంటి చర్యలు తీసుకోకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇది అధికారుల నిర్లక్ష్యమో లేక రాజకీయ స్వార్థ లాభాల కోసం ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారో అర్థం కావడంలేదని గ్రామస్తులు మండిపడుతున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు పంచాయతీ రాజ్ శాఖ అధికారులు స్పందించి, తక్షణమే పాములపాడు గ్రామంలో డ్రైనేజీలను శుభ్రం చేయించి, బ్లీచింగ్ పౌడర్ చల్లాలని, ఫాగింగ్ చేయించాలని గ్రామ ప్రజలు వేడుకుంటున్నారు.



తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA
TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా బిజినెస్

గుండెపోటుతో మాజీ సర్పంచ్ మృతి

పాపన్నపేట, అక్టోబర్ 15:(తెలంగాణ పత్రిక)



మండల పరిధిలోని నార్సింగి గ్రామ మాజీ సర్పంచ్ నీలగిరి కిష్టయ్య (55) గురువారం ఉదయం గుండెపోటుతో మృతి చెందారు. 15 రోజుల క్రితమే ఆయనకు గుండెకు స్టెంట్ అమర్చారు. అయినప్పటికీ, మరోసారి గుండె సంబంధిత సమస్య తలెత్తడంతో ప్రాణాలు కోల్పోయారు. బుధవారం సాయంత్రం తన కుమార్తె ఇంటి వద్ద ఉన్న సమయంలో గుండెలో నొప్పిగా ఉందని కుటుంబ సభ్యులకు కిష్టయ్య తెలిపారు. దీంతో వారు వెంటనే ఆయనను హైదరాబాదులోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించేందుకు బయలుదేరారు. అయితే మార్గమధ్యంలోనే ఆయన మృతి చెందారు.

గ్రామానికి తీరని లోటు

కిష్టయ్య 2013 నుంచి 2018 వరకు నార్సింగ్ గ్రామ సర్పంచిగా పనిచేశారు.ఆ ఆ సమయంలో ప్రజలకు సేవలందిస్తూ గ్రామస్తుల మన్ననలు పొందారు. ఆయన మృతితో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. గ్రామస్తులు, మండల ప్రజలు, పార్టీ కార్యకర్తలు, తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కిష్టయ్యకు భార్య లక్ష్మి కుమార్తె ఉన్నారు. ఆయన మృతి పట్ల గ్రామస్తులు, స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు సంతాపం తెలిపారు. గ్రామానికి ఆయన చేసిన సేవలను గుర్తుచేసుకున్నారు.

వాసవి క్లబ్ జిల్లా గవర్నర్‌గా దారా మల్లికార్జున రావు ఎన్నిక



తెలంగాణ పత్రిక దమ్మపేట అక్టోబర్ 15

ఉమ్మడి ఖమ్మం--భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల వాసవి క్లబ్ జిల్లా గవర్నర్‌గా దమ్మపేట మాజీ ఉప మండల పరిషత్ అధ్యక్షుడు దారా మల్లికార్జున రావు ఎన్నికయ్యారు. వాసవి క్లబ్ జిల్లా గవర్నర్‌గా ఆయన ఎన్నిక కావడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు. సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ ప్రజలకు సేవలందిస్తున్న దారా మల్లికార్జున రావు, వాసవి క్లబ్ ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు అండగా నిలవాలని పలువురు ఆకాంక్షించారు. ఆయన ఎన్నిక పట్ల అభిమానులు, శ్రేయోభిలాషులు ఆనందం వ్యక్తం చేశారు.

దసరా ఐక్యత గీతం ఆవిష్కరణ

-ఐక్యత, ధర్మం, దేశభక్తి సందేశంతో ప్రత్యేక గీతం..

-ఆర్ఆర్ టీమ్‌కు ప్రముఖుల అభినందనలు



రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి, అక్టోబర్ 15 (తెలంగాణ పత్రిక)

దసరా పండుగ ప్రాధాన్యతను చాటిచెబుతూ, ప్రజల్లో ఐక్యత, ధర్మం, దేశభక్తి భావాలను పెంపొందించాలనే ఉద్దేశంతో రూపొందించిన దసరా ఐక్యత గీతాన్ని శేరిలింగంపల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి మారబోయిన రాజు యాదవ్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నిమ్మ శ్రీకాంత్ రెడ్డి, మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొని గీతాన్ని ఆవిష్కరించారు. దసరా పండుగ కేవలం సంబరాలకే పరిమితం కాకుండా చెడుపై మంచి సాధించిన విజయానికి, ధర్మానికి, ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుందని ఈ సందర్భంగా పలువురు పేర్కొన్నారు. పండుగల ద్వారా ప్రజల్లో సోదరభావం, సామాజిక సమైక్యత, దేశభక్తి భావాలను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ఈ సందేశాలను సంగీత రూపంలో ప్రజల్లోకి తీసుకెళ్లాలనే సంకల్పంతో దసరా ఐక్యత గీతాన్ని రూపొందించడం అభినందనీయమని పేర్కొంటూ, పాట రూపకల్పనలో కృషి చేసిన ఆర్ఆర్ టీమ్ బృందాన్ని అభినందించారు. కళలు, సంగీతం ప్రజలను ఏకం చేయడంలో కీలక పాత్ర పోషిస్తాయని, పండుగల అసలైన స్ఫూర్తిని ప్రతిబింబించే ఇటువంటి గీతాలు ప్రజల్లో సానుకూల ఆలోచనలను పెంపొందిస్తాయని వారు ఆకాంక్షించారు. దసరా పండుగ సందేశాన్ని ప్రజలకు చేరవేస్తూ..

బ్రహ్మంగారి జీవిత ఘట్టాలకు రంగస్థల నీరాజనం







-తిమ్మాయిపల్లిలో వీరబ్రహ్మేంద్ర స్వామి పౌరాణిక నాటకోత్సవం

-భక్తి పారవశ్యంలో ప్రేక్షకులు..

-గ్రామీణ కళాకారుల అద్భుత అభినయం

నంగునూరు, అక్టోబరు 15(తెలంగాణ పత్రిక):

రంగస్థలంపై బ్రహ్మంగారి జీవిత ఘట్టాలు ఆవిష్కృతమయ్యాయి.. కళాకారుల అభినయానికి ప్రేక్షకులు మంత్ర ముగ్ధులయ్యారు. భక్తి, ఆధ్యాత్మికత ఉట్టిపడేలా సాగిన చారిత్రక, పౌరాణిక నాటక ప్రదర్శనతో తిమ్మాయిపల్లి గ్రామం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి జీవిత చరిత్రను భావితరాలకు పరిచయం చేయాలనే సంకల్పంతో చేపట్టిన రెండు రోజుల నాటకోత్సవం బుధవారం ప్రారంభమై గురువారం కొనసాగింది. సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలం తిమ్మాయిపల్లిలో గ్రామస్తులు నాట్య మండలిగా ఏర్పడి ఈ నాటక ప్రదర్శనను నిర్వహించారు. రెండు రోజుల పాటు ప్రదర్శించిన నాటకం ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. స్థానిక కళాకారులు తమ సహజమైన నటనతో వీరబ్రహ్మేంద్ర స్వామి జీవితంలోని ముఖ్య ఘట్టాలను కళ్లకు కట్టినట్లు ఆవిష్కరించారు. సంభాషణలు, పాత్ర ధారణతో నాటకానికి జీవం పోశారు. గ్రామంలో ఆధ్యాత్మిక భావాలను పెంచి, మహాత్ముల జీవిత చరిత్రను యువతరానికి అందించేందుకు ఈ నాటకోత్సవాన్ని నిర్వహించినట్లు గ్రామ సర్పంచ్ చేర్యాల రాజు, వీరబ్రహ్మేంద్ర స్వామి నాట్య మండలి కమిటీ సభ్యులు తెలిపారు. పౌరాణిక నాటకాల ద్వారా భక్తి తత్వాన్ని చాటి చెప్పడంతో పాటు గ్రామీణ కళలను ప్రోత్సహించవచ్చని పేర్కొన్నారు.

రెండు రోజుల నాటక ప్రదర్శన

బుధ, గురువారాల్లో రెండు భాగాలుగా నాటకాన్ని ప్రదర్శించారు. రెండు రోజుల ప్రదర్శనను తిలకించేందుకు తిమ్మాయిపల్లి, పరిసర గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. భక్తి భావంతో నాటకాన్ని ఆస్వాదించారు. ఈ కార్యక్రమంలో నాట్యమండలి కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, నటులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

పూల పండుగతో పీహెచ్‌సీలో సందడి





-రాజగోపాలపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బతుకమ్మ వేడుకలు

నంగునూరు, అక్టోబర్ 15(తెలంగాణ పత్రిక):

విధి నిర్వహణలో నిత్యం బిజీగా ఉండే వైద్య సిబ్బంది ఒక్కచోట చేరారు. రంగు రంగుల పూలతో బతుకమ్మలను పేర్చారు. సంప్రదాయ పాటలు పాడుతూ ఆటపాటలతో సందడి చేశారు. తెలంగాణ సంస్కృతికి, గ్రామీణ సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం రాజగోపాలపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం(పీహెచ్‌సీ) లో గురువారం ఘనంగా నిర్వహించారు. పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ ఉదయ్ కుమార్ ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరిగాయి. వైద్య సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఆస్పత్రి ఆవరణలో పూలతో అందంగా బతుకమ్మలను అలంకరించారు. వాటి చుట్టూ చేరి సంప్రదాయ పాటలు పాడుతూ ఆడి పాడారు. దీంతో ఆస్పత్రి ప్రాంగణంలో పండుగ వాతావరణం నెలకొంది.

గ్రామీణ సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ

ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ ఉదయ్ కుమార్ మాట్లాడుతూ, బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి, గ్రామీణ సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందన్నారు. ప్రకృతిని, పూలను ఆరాధిస్తూ మహిళలు ఈ పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారని పేర్కొన్నారు. ఇలాంటి పండుగలు ప్రజల్లో ఐక్యతను, పరస్పర స్నేహ. భావాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. ప్రజలకు నిరంతరం వైద్య సేవలు అందించే సిబ్బంది విధులతో పాటు సంస్కృతి, సంప్రదాయాలకు కూడా ప్రాధాన్యమివ్వాలని సూచించారు. సిబ్బంది అందరూ ఐకమత్యంతో పనిచేయాలని కోరారు. ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆకాంక్షించారు.

సిబ్బందిలో నూతనోత్సాహం

ప్రతిరోజూ ప్రజలకు ఆరోగ్య సేవలు అందించే సిబ్బందికి బతుకమ్మ వేడుకలు ఆనందాన్ని పంచాయి. గ్రామీణ ప్రాంతాల్లో విధులు నిర్వహించే ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు. విధి నిర్వహణలో ఎదురయ్యే ఒత్తిడిని పక్కనపెట్టి సంప్రదాయ పండుగను కలిసికట్టుగా జరుపుకున్నారు. ఇలాంటి వేడుకలు సిబ్బందిలో ఐక్యతను, పరస్పర సహకార భావనను పెంపొందిస్తాయని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ ఉదయ్ కుమార్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ భాస్కర్,శివయ్య, ఆరోగ్య విస్తరణ అధికారి స్వామి, ఏఎన్ఎంలు శారద, రేణుక, పద్మ, రజని, మంజుల, స్వర్ణలత, బాలలక్ష్మి, ఆరోగ్య సహాయకులు దుంబాల లింగం గౌడ్, నాగిళ్ల మహేందర్ గౌడ్, ల్యాబ్ టెక్నీషియన్ శ్రీనివాస రెడ్డి, ఫార్మసిస్ట్ కృష్ణ, వివిధ గ్రామాల ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

మిర్యాలగూడ లో కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ





-150మంది లబ్ధిదారులకు రూ.1.50 కోట్లకు పైగా విలువైన చెక్కులు పంపిణీ... ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ ప్రతినిధి//అక్టోబర్ 15:(తెలంగాణ పత్రిక):-

మిర్యాలగూడ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. మిర్యాలగూడ పట్టణానికి చెందిన 150మంది లబ్ధిదారులకు మొత్తం రూ.1,50,17,400 విలువైన చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు అండగా నిలుస్తూ ఆడబిడ్డల వివాహాల సమయంలో ఆర్థిక భరోసా కల్పించేందుకు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం ఇస్తున్న సంక్షేమ పథకాలకు ప్రతి ఒక్కరు ఎంతో ఆనందంగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ చిలుకూరి సుధా బాలకృష్ణ, వైస్ చైర్‌పర్సన్ గుడిపాటి శిరీష నవీన్, కౌన్సిలర్లు, ఇంచార్జులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధికి ఉద్యోగుల ఐక్య కార్యాచరణ

-నంగునూరు ఉద్యోగుల సంక్షేమ సంస్థ ఏర్పాటు

-ఏకగ్రీవంగా కార్యవర్గం ఎన్నిక

నంగునూరు, అక్టోబరు 15(తెలంగాణ పత్రిక):



ఉద్యోగుల ఐక్యతే బలం.. పేద విద్యార్థుల విద్యాభివృద్ధే లక్ష్యం.. సామాజిక సేవతో గ్రామాభివృద్ధికి తోడ్పాటే ధ్యేయంగా నంగునూరు ఉద్యోగులు ముందడుగు వేశారు. గ్రామానికి చెందిన ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగులు ఏకమై నంగునూరు ఉద్యోగుల సంక్షేమ సంస్థను ఏర్పాటు చేసుకున్నారు. విద్య, ఆరోగ్యం, సామాజిక సేవ, ప్రజా సంక్షేమానికి సమష్టిగా కృషి చేయాలని నిర్ణయించారు. గురువారం సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన సమావేశంలో సంస్థను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సంస్థ లక్ష్యాలు, భవిష్యత్తు కార్యాచరణపై చర్చించారు. ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు విద్యా సహాయం అందించాలని నిర్ణయించారు. గ్రామంలో ఆరోగ్య అవగాహన, పారిశుద్ధ్యం, పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని తీర్మానించారు. అవసరమైన కుటుంబాలకు సహాయం చేయడం, రక్తదాన శిబిరాలు, సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించారు. యువత నైపుణ్యాభివృద్ధికి తోడ్పడాలని పేర్కొన్నారు.

ఏకగ్రీవంగా ఎన్నికైన కార్యవర్గం

సంస్థ అధ్యక్షుడిగా కోల కనకయ్య గౌడ్, ఉపాధ్యక్షుడిగా పిట్టల రాజయ్య, ప్రధాన కార్యదర్శిగా డాక్టర్ దేవులపల్లి పరశురాములు, కోశాధికారిగా జిడివల్లి సురేందర్ రెడ్డి, సంయుక్త కార్యదర్శిగా ముద్రబోయిన బాలమణి ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా అనుమాసు నరోత్తం రెడ్డి, కల్లూరి నర్సింలు, డి.రజిత ఎన్నికయ్యారు. గౌరవ అధ్యక్షుడిగా మంగు రాధాకిషన్ రావు, గౌరవ సలహాదారులుగా దాసరి రామలింగం, సూదిరెడ్డి మల్లారెడ్డిని ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో అదిరాల సాయినాథ్ శర్మ, వల్లపురెడ్డి భూపాలరెడ్డి, మెతుకు పరమేశ్వర్ రెడ్డి, కె.బాలమల్లు, వల్లపురెడ్డి రవీందర్ రెడ్డి, కట్కూరి శ్రీనివాస రెడ్డి, సుద్దాల రంజిత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. సంస్థ కార్యవర్గ పదవీ కాలాన్ని రెండేళ్లుగా నిర్ణయించారు. ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగులు ఐకమత్యంతో పనిచేస్తూ సంస్థ ఆశయాలను నెరవేర్చాలని సమావేశంలో నిర్ణయించారు. గ్రామాభివృద్ధి, పేద విద్యార్థుల భవిష్యత్తు, ప్రజా సంక్షేమానికి సంస్థను వేదికగా తీర్చిదిద్దాలని ఆకాంక్షించారు.

మైనర్ బాలికపై అత్యాచారం.. నిందితుడికి 20 ఏళ్ల జైలు

-రూ.18 వేల జరిమానా విధించిన సిద్ధిపేట న్యాయస్థానం

నంగునూరు, అక్టోబరు 15(తెలంగాణ పత్రిక):

మైనర్ బాలికను ప్రేమ పేరుతో నమ్మించి, అపహరించి, వివాహం చేసుకుని అత్యాచారానికి పాల్పడిన నిందితుడికి న్యాయస్థానం కఠిన శిక్ష విధించింది. నేరం రుజువు కావడంతో 20 ఏళ్ల కఠిన కారాగార శిక్షతోపాటు రూ.18 వేల జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించింది. మహిళలు, బాలికలపై నేరాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవనే విషయాన్ని ఈ తీర్పు మరోసారి స్పష్టం చేసింది.

పటిష్ఠ దర్యాప్తుతో శిక్ష

సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలానికి చెందిన మైనర్ బాలికను బండి భాస్కర్ (27) ప్రేమ పేరుతో నమ్మించాడు. వివాహం చేసుకుని అత్యాచారం చేశాడని వచ్చిన ఫిర్యాదు మేరకు 2022 ఏప్రిల్ 22న రాజగోపాలపేట పోలీస్ స్టేషన్‌లో పోక్సో చట్టం కింద కేసు నమోదైంది. అప్పటి దర్యాప్తు అధికారి, రాజగోపాలపేట ఎస్సై మహిపాల్‌రెడ్డి, సిద్దిపేట ఏసీపీ దేవారెడ్డి సమగ్ర దర్యాప్తు చేపట్టారు. అవసరమైన సాక్ష్యాధారాలను సేకరించి న్యాయస్థానంలో అభియోగపత్రం దాఖలు చేశారు. విచారణ సందర్భంగా ప్రత్యేక ప్రభుత్వ న్యాయవాది సాదుల ఆత్మారాములు వాదనలు వినిపించారు. సాక్షుల వాంగ్మూలాలు, సమర్పించిన ఆధారాలను పరిశీలించిన సిద్ధిపేట మొదటి అదనపు జిల్లా న్యాయస్థానం న్యాయమూర్తి వై.జయప్రసాద్ నిందితుడిని దోషిగా నిర్ధారించారు. 20 ఏళ్ల కఠిన కారాగార శిక్షతోపాటు రూ.18 వేల జరిమానా విధిస్తూ తీర్పు ప్రకటించారు.

పోలీసు సిబ్బందికి అభినందనలు

ఈ కేసు విచారణలో ప్రస్తుత సిద్ధిపేట రూరల్ సీఐ విద్యాసాగర్, ఎస్సై టి.వివేక్, ఇన్‌స్పెక్టర్ వాసుదేవరావు, లైజనింగ్ అధికారి శ్రీనివాస రెడ్డి, సీడీఓ రవి, భరోసా కేంద్రం ఇన్‌చార్జి ఇన్‌స్పెక్టర్ బి. దుర్గ, భరోసా న్యాయాధికారి సౌమ్య, భరోసా సిబ్బంది సమన్వయంతో సహకరించారు. నిందితుడికి శిక్ష పడేలా కృషి చేసిన అధికారులను, సిబ్బందిని సిద్ధిపేట పోలీసు కమిషనర్ రష్మీ పెరుమాళ్, ఐపీఎస్ అభినందించారు. మహిళల భద్రతకు ప్రాధాన్యం మహిళలు, బాలికలపై ఎలాంటి నేరాలు జరిగినా భయపడకుండా వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని పోలీసు కమిషనర్ సూచించారు. మహిళల భద్రతకు పోలీసు శాఖ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని తెలిపారు. నేరస్థులకు చట్టప్రకారం కఠిన శిక్షలు పడేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

భక్తిభావంతో నవరాత్రి ఉత్సవాలను విజయవంతం చేసుకోవాలి

-మొగుళ్ళపల్లి గ్రామ సర్పంచ్ చాట్ల విజయ-రవీందర్ దంపతులు..

-దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అమ్మవారి పూజా కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ దంపతులు..

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి:

(తెలంగాణ పత్రిక) అక్టోబర్ 15



గ్రామీణ ప్రాంతాలలో ప్రాచీన సంస్కృతీ సంప్రదాయాలను సజీవంగా ఉంచుతూ, భక్తిభావంతో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహిస్తున్న ఉత్సవ కమిటీ సభ్యులను, స్థానిక యువతను అభినందిస్తూ నవరాత్రి ఉత్సవాలు విజయవంతం చేసుకోవాలని మొగుళ్ళపల్లి గ్రామ సర్పంచ్ చాట్ల విజయ-రవీందర్ దంపతులు సూచించారు. గురువారం శవన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శ్రీ సాంబశివ సామూహిక దేవాలయంలో ఏర్పాటు చేసిన అమ్మవారి విగ్రహానికి ఆమె ప్రత్యేక పూజలు, అర్చనలు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ దంపతులు మాట్లాడారు. అమ్మవారి కృపాకటాక్షములతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో, పాడి పంటలతో, అష్టైశ్వర్యాలతో, కలకాలం కుటుంబ సభ్యులతో కలిసి సంతోషమైన జీవనం గడపాలని అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు. అదేవిధంగా తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే సద్దుల బతుకమ్మను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడించారు. బతుకమ్మ పండుగ తెలంగాణ మహిళల ఆత్మగౌరవానికి, పూల సంబరాలకు, మన సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందన్నారు. తరతరాలుగా వస్తున్న ఈ పండుగ విశిష్టతను భావి తరాలకు తెలియజేస్తూ..సాంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. తెలంగాణ సంస్కృతి, ఐక్యతను చాటి చెప్పే బతుకమ్మ ఉత్సవాల్లో ప్రతి ఒక్కరూ ఉత్సాహంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు.

మున్సిపాలిటీల సమగ్ర అభివృద్ధి ధ్యేయం

-శానిటేషన్ పటిష్టంగా అమలు కావాలి

-తడి చెత్త - పొడి చెత్త వేరు చేసి ప్రజలు అందించే విధంగా చూడాలి

-మున్సిపల్ కమిషనర్స్ ప్రజా జీవనంలో ప్రజలతో భాగస్వామ్యం కావాలి

-నగరాభివృద్ధి పనులలో వేగం పెంచాలి.

-పరిసర పరిశుభ్రతకు నిలయాలుగా

-మున్సిపాలిటీలు తయారు కావాలి

-జిల్లా అదనపు కలెక్టర్ నగేష్

మెదక్ జిల్లాప్రతినిది (తెలంగాణ పత్రిక) 15 అక్టోబర్



మున్సిపాలిటీల సమగ్ర అభివృద్ధి ధ్యేయంగా శానిటేషన్ పై పటిష్ట ప్రణాళిక ద్వారా ముందుకు పోతూ తడి చెత్త - పొడి చెత్త వేరు చేసి ప్రజలు అందించే విధంగా అవగాహన కల్పించాలని మున్సిపల్ కమిషనర్స్ ప్రజా జీవనంలో ప్రజలతో భాగస్వామ్యం కావాలి నగరాభివృద్ధి పనులలో వేగం పెంచాలి. పరిసర పరిశుభ్రతకు నిలయాలుగా మున్సిపాలిటీలు తయారు కావాలని అదనపు కలెక్టర్ నగేష్ మున్సిపల్ కమిషనర్ను ఆదేశించారు. కలెక్టరేట్ కార్యాలయంలో వీడియో సమావేశ మందిరంలో జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీల మున్సిపల్ మున్సిపల్ కమిషనర్స్ మున్సిపల్ సిబ్బందితో జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీల సమగ్రాభివృద్ధిపై సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ మున్సిపాలిటీలు ప్రగతి పథంలో నడవాలంటే కమిషనర్స్ ప్రణాళిక బద్ధంగా మున్సిపల్ సిబ్బంది సమగ్ర కార్య చరణతో ముందుకు నడుపుతూ శానిటేషన్ లో భాగంగా పరిసరాల పరిశుభ్రతపై దృష్టి సారిస్తూ మన మన పట్టణం, మన ఇల్లు మన పరిసరాలు పరిశుభ్రతకు నిలయాలుగా మారే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు ప్రాపర్టీ టాక్స్ వసూలు చేసే విషయంలో లక్ష్యాలకు అనుగుణంగా ముందుకు పోవాలన్నారు నగరాభివృద్ధి పథకంలో భాగంగా ాణఖీజ , అమృత్,ాదీవీ ..మున్సిపల్ పెండింగ్ పనులు వేగం పెంచాలని,100 శాతం పన్నులు వసూలు చేసేలా ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. మెదక్ , నర్సాపూర్ రామాయంపేట తూప్రాన్ మున్సిపల్ పరిధిలో ఉన్న పెండింగ్ పనులు పూర్తి చేసి, పట్టణాలను పరిశుభ్రంగా ఉంచాలని, చెత్తను 4 రకాలు గా వేరు చేయాలని ,త్రాగునీటి సమస్య రాకుండా చూడాలని , వీది దీపాలు క్రమం తప్పకుండా వెలగాలని, పట్టణ అభివృద్ధికి నిరంతరం కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మెదక్ మున్సిపల్ కమిషనర్ నవీన్, రామాయంపేట తూప్రాన్ నర్సాపూర్ మున్సిపల్ కమిషనర్ మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికతోనే మనసుకు ప్రశాంతత

-మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి



ముధోల్: 15అక్టోబర్(తెలంగాణ పత్రిక)

ఆధ్యాత్మికతతోనే మనసుకు ప్రశాంతత లభిస్తుందని ముధోల్ మాజీ ఎమ్మెల్యే గడ్డిగారి విట్టల్ రెడ్డి అన్నారు. గురువారం ముధోల్ మండలంలోని చించాల గ్రామంలో నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా భజరంగ్ యువజన సంఘం, ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దుర్గాదేవి, పెద్దమ్మ తల్లిని ఆయన దర్శించుకొని మాట్లాడారు. ప్రతి ఏటా చించాల గ్రామంలో గ్రామస్తులంతా కలిసిమెలిసి నవరాత్రి ఉత్సవాల్లో ఆధ్యాత్మికతను అలవర్చుకోవడం ఎంతో అభినందనీయమని అన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో నెలకొన్న సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. అనంతరం గ్రామస్తులు, నాయకులు, యువజన సంఘాల సభ్యులు మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి, నాయకులను ఘనంగా సన్మానించి అమ్మవారి చిత్రపటాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు సాపే వార్ కిష్టయ్య, మాజీ పిఎసిఎస్ చైర్మన్ సురేందర్ రెడ్డి, సర్పంచ్ లు సర్వేష్,ఆరిపుద్దీన్, శ్రావణి శేఖర్, ఉప సర్పంచ్ పీ సాయినాథ్ గౌడ్, నాయకులు సత్యనారాయణ, విట్టల్, వంశీ, అంజయ్య, శివరాం, పెద్ద సాయిలు తోపాటు తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల రక్షణ చట్టం తీసుకురావాలి

రిపోర్టర్లపై థర్డ్ డిగ్రీని ఖండించిన

-జర్నలిస్ట్ నేత ఎన్నం కిషన్ రెడ్డి

-ఎస్ఐ పై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్

జగిత్యాల, అక్టోబర్ 15 (తెలంగాణ పత్రిక)



వివిధ వర్గాలకు సంస్థలను రక్షించడానికి ఉన్నటువంటి రక్షణ చట్టాలను జర్నలిస్టులకు సైతం వర్తింపజేయాలనీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని జర్నలిస్ట్ నాయకులు కోరుతున్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట ఎస్ఐ శ్రీకాంత్ ఇద్దరు రిపోర్టర్లు శేఖర్, సంపత్ లపై థర్డ్ డిగ్రీ ప్రయోగించడాన్ని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టి.డబ్ల్యూ.జె.ఎఫ్) రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. పోలీసుల అధికార దుర్వినియోగం లంచాల వసూళ్లపై వార్తలు రాసినందుకే కక్ష సాధింపు చర్యలకు పాల్పడటం దారుణమని ఆయన పేర్కొన్నారు. ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తూ ప్రజాస్వామ్యంలో నాల్గవ స్తంభంగా ఉన్న విలేకరుల పట్ల సదరు ఎస్ఐ వ్యవహరించిన తీరు క్షమించరానిదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేవలం ఎస్ఐని ఎస్పీ కార్యాలయానికి అటాచ్ చేయడం పరిష్కారం కాదని పోలీసు ఉన్నతాధికారులు ఈ ఘటనపై లోతైన విచారణ జరిపి బాధ్యుడైన ఎస్ఐపై శాఖాపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని జర్నలిస్టులకు రక్షణ కల్పించాలని కిషన్ రెడ్డి కోరారు.

దుర్గామాతను దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి

-తీజ్ వేడుకల్లో పాల్గొని గిరిజనులతో కలిసి నృత్యం చేసిన గండ్ర...



జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి: (తెలంగాణ పత్రిక) అక్టోబర్ 15



జయశంకర్ భూపాలపల్లి సింగరేణి ఏరియా రెస్క్యూ,1 ఇంక్లైన్, 6 ఇంక్లైన్‌తో పాటు మున్సిపాలిటీ పరిధిలోని రెడ్డి కాలనీలో ఏర్పాటు చేసిన దుర్గామాత అమ్మవారిని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంక ట రమణా రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంత రం కుందూరుపల్లి గ్రామంలో నిర్వహించిన తీజ్ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గిరిజన సోదరులు, సోదరీమణుల తో కలిసి ఉత్సాహంగా నృత్యం చేస్తూ వేడుకల్లో సందడి చేశారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక నాయకులు,పార్టీ కార్యకర్తలు,గిరిజన ప్రజలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA
TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా బలం

దసరా ఐక్యత గీతం ఆవిష్కరణ







-ఐక్యత, ధర్మం, దేశభక్తి భావాలను చాటేలా గీతం..
-ఆర్ఆర్ టీమ్‌కు అభినందనలు

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి, అక్టోబర్ 15 (తెలంగాణ పత్రిక) దసరా పండుగ ప్రాధాన్యతను చాటిచెబుతూ, ప్రజల్లో ఐక్యత, ధర్మం, దేశభక్తి భావాలను పెంపొందించాలనే లక్ష్యంతో రూపొందించిన దసరా ఐక్యత గీతాన్ని చందానగర్ డివిజన్ పరిధిలోని ఇందిరానగర్‌లో హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి ఒకట్ల చంద్రశేఖర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. యువత సమక్షంలో గీతాన్ని ఆవిష్కరించి, దాని రూపకల్పన వెనుక ఉన్న ఉద్దేశాన్ని అభినందించారు. దసరా పండుగ చెడుపై మంచి సాధించిన విజయానికి, అధర్మంపై ధర్మం సాధించిన విజయానికి ప్రతీకగా నిలుస్తుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. పండుగలు ప్రజల మధ్య ప్రేమాభిమానాలను పెంపొందించడంతో పాటు సమాజంలో ఐకమత్యం, సోదరభావం, సామాజిక బాధ్యతను బలోపేతం చేయాలని ఆకాంక్షించారు. ఈ విలువలను సంగీతం ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లాలనే ప్రయత్నం అభినందనీయమని అన్నారు. ప్రస్తుత సమాజంలో యువత దేశభక్తి, ధర్మనిష్ఠ, సామాజిక ఐక్యత వంటి విలువలకు ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగాలని పలువురు అభిప్రాయపడ్డారు. పండుగల అసలైన సందేశాన్ని పాటల రూపంలో ప్రజలకు చేర వేయడం ద్వారా యువతలో సానుకూల ఆలోచనలు పెంపొందించవచ్చని పేర్కొన్నారు. ఈ సందర్భంగా దసరా ఐక్యత గీతాన్ని రూపొందించిన ఆర్ఆర్ టీమ్ బృందాన్ని అభినందించారు. గీతం ద్వారా ప్రజల్లో ఐక్యతా భావాన్ని పెంపొందించడంతో పాటు దసరా పండుగ స్ఫూర్తిని మరింత విస్తృతంగా చాటేందుకు చేసిన కృషిని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో అజయ్, కొండ, శివ, సాయికుమార్, సిద్ధార్థ, విజయ్, ప్రశాంత్, సురేందర్, లోకేష్, శ్రవణ్ కుమార్, మణి తదితరులు పాల్గొన్నారు. యువత భాగస్వామ్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమం పండుగ స్ఫూర్తిని, సామాజిక ఐక్యత సందేశాన్ని చాటిచెప్పింది.

వైభవంగా సంతోషిమాత ఆలయ 41వ వార్షికోత్సవము



మెదక్ జిల్లాప్రతినిది (తెలంగాణ పత్రిక) 15 అక్టోబర్



వేద పండితుల మంత్రోచరణాలు... భక్తుల జయజయ ధ్వానాల మధ్య పట్టణంలోని కుమ్మరిగడ్డ అనాది హనుమాన్ దేవాలయంలో శ్రీ సంతోషిమాత 41 వ వార్షికోత్సవం వైభవంగా జరిగింది. దేవి శరణన్నవరాత్రుల్లో భాగంగా గురువారం ఆలయంలో సంతోషిమాతకు అభిషేకం, దుర్గామాతకు పంచామృతాభిషేకం, అనంతరం చండీ హవనం నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తి శ్రద్ధలతో లలిత సహస్రనామ పారాయణం, కుంకుమార్చన నిర్వహించారు. ఈ సందర్భంగా భవానీమాత మాలదారులు, భక్తులు అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం అన్నదానం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు అరునార్తి వెంకట రమణ, భట్టి ఉదయ్, రా రైస్ మిల్లర్ల సంఘం జిల్లా అధ్యక్షులు వీరేశం, వేద పండితులు భరత్ శర్మ, వైద్య రాజు, వైద్య శ్రీనివాస్, మధుసూదన్, దోర్భల రాజమౌళి, ప్రసాద్, సాయి సుధీర్, స్థానికులు గౌత శేఖర్, అరునార్తి చంద్ర శేఖర్, తొడుపునూరి హరినాథ్, పెండ్యాల చంద్రమోహన్ పాల్గొన్నారు.

ఘనంగా అబ్దుల్ కలాం జయంతి వేడుకలు



టేక్మాల్. తెలంగాణ పత్రిక అక్టోబర్ 15:

భారత మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతి వేడుకలు గురువారం రోజున బొడ్మట్ పల్లి చౌరస్తాలో ఉన్న అబ్దుల్ కలాం విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... ప్రజల రాష్ట్రపతి భారత క్షిపణి పితామహుడు డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జీవితం అందరికీ ఆదర్శప్రాయం, అబ్దుల్ కలాం గారికి విద్యార్థులంటే ఎంతో ఇష్టం కనుక అబ్దుల్ కలాం అక్టోబర్ 15 రోజును ప్రపంచ విద్యార్థుల దినోత్సవం గా ఐక్యరాజ్యసమితి ప్రకటించడం దేశమే గర్వించదగ్గ విషయం. ఉన్న స్థాయి నుంచి ఉన్నత స్థాయికి ఎదిగిన మహోన్నతమైన వ్యక్తి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఎంఈఓ కలాలి ధనుంజయ గౌడ్, ఘటంగారి ఈశ్వరప్ప, సత్యనారాయణ రెడ్డి, కంకర భరత్ భూషణ్, కొటంగారి శంకరయ్య, రిటైర్డ్ ఉపాధ్యాయులు రాజు, ఫీల్డ్ అసిస్టెంట్ కంకర బీరప్ప,గ్రామ పెద్దలు డప్పు పెంటయ్య, కంకర విట్టల్, కలాలి భూపాల్ గౌడ్ ,సయ్యద్ జమీర్, కంకర మొగులయ్య, కొటంగారి పాపయ్య, విశ్వేశ్వర్, మల్లయ్య, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

భూసేకరణపై గ్రామసభలు తహసిల్దార్ పద్మావతి



బొంరాస్ పేట్ (అక్టోబర్ 15) తెలంగాణ పత్రిక ప్రతినిధి:

మక్తల్--నారాయణపేట-కొడంగల్ ఎత్తిపోతల పథకంలో భాగంగా భూ సేకరణపై ప్రజాభిప్రాయ సేకరణకు రేపు గ్రామసభలు నిర్వహించనున్నా రు. తహసీల్దార్ పద్మావతి ఆదేశాల మేరకు ఉదయం 10 గంటలకు బొంరాస్ పేట్ లో 11:30 గంటలకు నాందార్‌పూర్‌లో గ్రామసభలు జరగనున్నాయి. సంబంధిత గ్రామాల ప్రజలు హాజరై తమ అభిప్రాయాలు తెలియజేయాలని అధికారులు సూచించారు.

మిర్యాలగూడ పట్టణ రజక సంఘం నూతన పాలకవర్గం ఎన్నిక

-అధ్యక్షుడిగా ఎర్రబెల్లి దుర్గయ్య, ప్రధాన కార్యదర్శిగా కుమ్మరి కుంట్ల సుధాకర్ ఎన్నిక

మిర్యాలగూడ ప్రతినిధి//అక్టోబర్ 15:(తెలంగాణ పత్రిక):-





మిర్యాలగూడ పట్టణంలోని జ్యోతిరావు పూలే భవన్‌లో పట్టణ స్టీరింగ్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన రజక సంఘం సమావేశంలో నూతన కార్యవర్గాన్ని రజక సభ్యుల సమక్షంలో ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మిర్యాలగూడ పట్టణ రజక సంఘం అధ్యక్షుడిగా ఎర్రబెల్లి దుర్గయ్య ప్రధాన కార్యదర్శిగా కుమ్మరి కుంట్ల సుధాకర్ మరియు గౌరవ అధ్యక్షులుగా బండి రాజుల యల్లయ్య ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అలాగే రజక యూత్ కమిటీ ఏర్పాటు ప్రక్రియలో భాగంగా యూత్ అధ్యక్షుడిగా బద్దేటి శ్యామ్ ప్రధాన కార్యదర్శిగా చింతల మహేష్ ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గంలో ఉపాధ్యక్షులుగా దొనకొండ వెంకన్న, తుపాకుల తుకారం, జానపాటి వెంకన్న, కోశాధికారిగా అక్కినపల్లి పిచ్చయ్య, సంయుక్త కార్యదర్శులుగా యర్ర బెల్లి నాగేశ్వర్, జలనీల రాజశేఖర్, దాసరాజు రామకృష్ణ, సిగపట్ల నవీన్, మహిళ కార్యదర్శి గా జలనీల నాగలక్ష్మి కార్యవర్గ సభ్యులుగా కోయిల కొండ నారాయణ, రాచూరి రాములు మొగ్గల లక్షమయ్య, బండి వెంకన్న, యూత్ కమిటీ ఉపాధ్యక్షులు గా ఎర్రబెల్లి నాగార్జున అక్కినపల్లి లింగయ్య, పలువురికి వివిధ బాధ్యతలను అప్పగించారు. అనంతరం నూతన కార్యవర్గ సభ్యులు మిర్యాలగూడ పట్టణంలోని చిట్యాల ఐలమ్మ రజక విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో స్టీరింగ్ కమిటీ సభ్యులు బాసాని గిరి, జానపాటి రవి, సకిలపురం యాదగిరి, నందికొండ అంజయ్య, రెడ్డిపల్లి సైదులు, పగిళ్ళ కళ్యాణ్‌లతో పాటు పలువురు కుల పెద్దలు, సంఘం నాయకులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జాతీయ విద్యార్థి దినోత్సవము

తెలంగాణ పత్రిక న్యూస్ ప్రతినిధి శేర్లింగంపల్లి

నియోజకవర్గం అక్టోబర్ 15.



గచ్చిబౌలి డివిజన్ పరిధిలోగల గోపన్నపల్లిలో ఉన్న శిశుమంగల్ అనాధ ఆశ్రమం నందు జాతీయ విద్యార్థి దినోత్సవాన్ని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా భారతరత్న డాక్టర్ ఏ . పి . జె . అబ్దుల్ కలాం చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులు అర్పించారు. తదనంతరం విద్యార్థినీ విద్యార్థులకు పండ్లు బిస్కెట్లు, పంచిపెట్టారు ఈ అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిపోయిన రామస్వామి యాదవ్ మాట్లాడుతూ " భారతరత్న అబ్దుల్ కలాం కి జన్మదినోత్సవాన్ని జాతీయ విద్యార్థి దినోత్సవంగా జరుపుకుంటున్నాము. అందుకు కారణం విద్య పట్ల ఆయనకు ఉన్న లోతైన నిబద్ధత మరియు విద్యార్థులతో ఆయనకు ఉన్న అనుబంధం. సమాజంలో విద్యార్థుల ప్రాముఖ్యతను తెలియజేసేందుకు జాతీయ విద్యార్థి దినోత్సవాన్ని ఈరోజు జరుపుకుంటున్నము అని అన్నారు. భారతదేశ 11వ రాష్ట్రపతిగా, భారత అంతరిక్ష మరియు సైనిక పరిశోధనల పురోగతికి గణనీయమైన కృషి చేసిన అత్యుత్తమ విద్యా వేత్తలలో కలాంగారు ఒకరు. భారతదేశ అణు సామర్థ్యాలకు ఆయన విశేషమైన కృషి చేశారు అని అన్నారు. ఆయన డి ఆర్ డి ఓ అధిపతిగా, అలాగే ఇస్రో లో కూడా పనిచేశారు. ఫోక్రన్ అణు పరీక్షలలో కీలకపాత్ర పోషించారు. ఆయన శాస్త్రీయ విజయాలకు మించి విద్య అవిష్కరణ మరియు జాతీయ అభివృద్ధి కోసం కృషి చేసి యువతకు స్ఫూర్తి దాయకంగా నిలిచారు. ఆయన సరళత, దార్శనికత మరియు ప్రజల సంక్షేమం పట్ల నిబద్ధతలే ఆయనను దేశ చరిత్రలో ప్రియమైన అధ్యక్షునిగా చేశాయి. ఆయన నడవడిక మన అందరికి ఆచరణీయం. ఆయన బాలిస్టిక్ క్షిపణులను మరియు లాంఛ్ వెహికల్ టెక్నాలజీని అభివృద్ధి చేయడంతో విశేషమైన కృషి సల్పారు. అందుకనే ఆయనకు మిసైల్ మాన్ (క్షిపణి కర్త) అనే పేరు వచ్చింది. ప్రపంచ గగన వీధులలో భారత కీర్తి పతాకాన్ని యినుమడింపజేసిన గొప్ప అంతరిక్ష శాస్త్రవేత్త అని కొనియాడారు. ఆయన భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశాల సరసన నిలపడానికి విజన్ 2020ని రూపొందించిన గొప్ప దార్శనికుడు. లక్ష్య సాధనలో సాంకేతికత, విద్యా మరియు స్థిరమైన అభివృద్ధి మొదలైన వాటి విలువను నొక్కి చెప్పారు. ఆయన గొప్ప మానవతావాది. వికలాంగులకు కృత్రిమ అవయవాల రూపకల్పన, అలాగే గుండె జబ్బుల వారికి అవసరమైన స్టంట్లు సామాన్య ప్రజలకు ధరలు అందుబాటులో ఉండే విధంగా స్టంట్ల తయారీలో కీలకపాత్ర పోషించారు. ఆయన అందించిన సేవలకు భారత ప్రభుత్వం భారతరత్నతో సత్కరించడం జరిగింది. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అనేక విశ్వవిద్యాలయాలు ఆయనను గౌరవ డాక్టరేట్లు మరియు బిరుదులతో సత్కరించడం జరిగింది అని తెలిపారు. ఆయన జాతి గర్వించదగ్గ ముద్దుబిడ్డ అని కొనియాడారు. ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని నేటి విద్యార్థులు ఈ పోటీ ప్రపంచంలో విలువలతో కూడిన గుణాత్మక విద్యను అభ్యసించడం ద్వారా అది దేశ భవిష్యత్తును మార్చగలదు. విద్య తోటే సంస్కారం అలవడుతుంది. అందుకు ఏకాగ్రత, పట్టుదల, కృషి మొదలైన వాటితో పాటు విద్యా రంగంలో వస్తున్న అనేక మార్పులకు అనుగుణంగా నూతన సాంకేతికతలో ప్రావీణ్యతలను సంపాదించుకోవాలి. అలాగే మద్యపానము, ధూమపానము, మాదకద్రవ్యాల వినియోగం వంటి చెడు అలవాట్లకు దూరముగా ఉండటం, సమయాన్ని వృధా చేసే సోషల్ మీడియాకు దూరంగా ఉండటం చాలా మంచిది. అంతే కాకుండా నిత్యము వ్యాయామము, మెడిటేషన్, యోగా చేయడం, పౌష్టికాహారం తీసుకోవడంతో పాటు, ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ, ప్రపంచ విద్యార్థులకు ధీటుగా రాణించి అన్ని అవకాశాలను అందిపుచ్చు కోవడానికై కలలు కని వాటి సాకారానికై కృషి చేసి, దేశాభివృద్ధిలో పాలు పంచుకొని మన దేశ కీర్తి ప్రతిష్టలను యినుమడింప చేయాలి. భాషా నైపు ణ్యాలను అభివృద్ధి చేసుకోవాలి. చేతి వ్రాత బాగుండాలి. నిత్యము పుస్తక పఠ నము చేయాలి. విద్య తోటే జ్ఞానము, ధైర్యము కలుగుతాయి. అప్పుడే మనం అభివృద్ధి చెందిన దేశాలతో పోటీపడి విజయం సాధించగలుగుతాము. అదే మనము కలాం కి అర్పించే నిజమైన నివాళి అని తెలిపారు. ఈ కార్యక్రమం లో శిశు మంగళ్ అనాధాశ్రమం నిర్వాహకులు శ్రీనివాస్ , అధ్యాప కుల విద్యార్థిని, విద్యార్థులు మరియు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు అమ్మ య్య చౌదరి జీవి రావు శివరామకృష్ణ, పాలం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

మహాసభకు వాల్ రైటింగ్ ప్రారంభించిన జూలకంటి రంగారెడ్డి

-కార్మిక ,కర్షక పోరాటాల స్ఫూర్తితో రైతు మహాసభ నిర్వహించలి

మిర్యాలగూడ ప్రతినిధి//అక్టోబర్ 15:(తెలంగాణ పత్రిక):-

మిర్యాలగూడ వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాల పురిటిగడ్డ నల్లగొండ జిల్లాలో నవంబర్ 15నుంచి 18వ తేదీ వరకు జరగనున్న అఖిల భారత 36వ రైతు మహాసభలను విజయవంతం చేయడానికి కార్మికులు, కర్షకులు, ప్రజలు సమష్టిగా కృషి చేయాలని ఏఐకేఎస్ కేంద్ర కమిటీ సభ్యులు జూలకంటి రంగారెడ్డి పిలుపునిచ్చారు. అందులో భాగంగా గురువారం నాడు మిర్యాలగూడ పట్టణంలో మహాసభల గురించి వాల్ రైటింగ్ ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం దేశ రైతాంగ ఉద్యమ చరిత్రలో ప్రత్యేకమైన స్థానాన్ని కలిగి ఉందన్నారు. నల్లగొండ గడ్డ అనేక రైతాంగ పోరాటాలకు



స్ఫూర్తినిచ్చిందని, అదే పోరాట స్ఫూర్తితో ప్రస్తుత రైతాంగ సమస్యలపై ఐక్యంగా ఉద్యమించాల్సిన అవసరం ఉందని అన్నారు. దేశంలో రైతులు, వ్యవసాయ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై విస్తృతంగా చర్చించడంతో పాటు, రైతాంగ ఉద్యమ భవిష్యత్ కార్యాచరణపై నిర్ణయాలు తీసుకునేందుకు అఖిల భారత రైతు మహాసభలు వేదికగా నిలుసాయని తెలిపారు. రైతాంగ సమస్యల పరిష్కారం కోసం కార్మిక,కర్షక ఐక్యతను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. రైతుల సమస్యలు కేవలం రైతులకే పరిమితమైనవి కాదని, వ్యవసాయంపై ఆధారపడిన కోట్లాది మంది ప్రజల జీవనంతో ముడి పడి ఉన్నాయని పేర్కొన్నారు. రైతు లు, కార్మికులు, వ్యవసాయ కార్మికులు, ప్రజాసం ఘాలు ఐక్యంగా ముందుకు సాగితేనే ప్రజా సమస్యల పరిష్కారానికి బలమైన ఉద్యమాలను నిర్మించగల మన్నారు. మహాసభల ప్రచారాన్ని గ్రామగ్రామాన, కార్మిక ప్రాంతాల్లో విస్తృతంగా నిర్వహించాలని, కార్మికులు పెద్ద సంఖ్యలో భాగస్వాములు కావాలని పిలుపుని చ్చారు. మహాసభల విజయవంతం కోసం విరాళాలు, ప్రచారం, ఇతర కార్యక్రమాల్లో కార్మికులు మరియు ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వీరేపల్లి వెంకటేశ్వర్లు, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

భక్తి పారవశ్యంతో బోనమెత్తిన ఏడుపాయల







-భక్తి పారవశ్యంలో వన దుర్గమ్మ భక్తులు

-మహాలక్ష్మి దేవి రూపంలో వన దుర్గమ్మ దర్శనం

-భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించిన మాజీ ఎమ్మెల్యేలు..

-ఆకట్టుకున్న చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు

పాపన్నపేట, అక్టోబర్ 15:(తెలంగాణ పత్రిక)

రాష్ట్రంలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన పాపన్నపేట మండలం ఏడుపాయల వనదుర్గామాత చెంత గురు వారం బోనాల జోరు హోరెత్తింది. వనదుర్గమ్మ ఆల యం చెంత ఉన్న గోకుల్ షెడ్ లో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా సాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా 5వ రోజైన గురువారం వనదుర్గమ్మను మహాలక్ష్మి దేవి రూపంలో సుందరంగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. అనం తరం గోకుల్ షెడ్ లో ప్రతిష్టించిన ఉత్సవ విగ్రహం వద్ద జ్యోతి ప్రజ్వలన చేసి బోనాల ఊరేగింపు ఘనంగా నిర్వహించారు. బోనాలను డప్పు చప్పుళ్ళు.. మేళ తాళాల మధ్య ఊరేగింపుగా తీసుకెళ్లి వన దుర్గమ్మకు సమర్పించారు. భక్తుల జయ జయ ద్వానాల మధ్య ఏడుపాయల వనదుర్గమ్మ క్షేత్రం హోరెత్తింది. వనదుర్గమ్మ తల్లి.. మమ్ము చల్లంగా చూడమ్మా అంటూ భక్తులు వేడుకున్నారు.

భక్తి శ్రద్ధలతో అమ్మవారికి బోనాల సమర్పణ

మాజీ ఎమ్మెల్యేలు పద్మాదేవేందర్ రెడ్డి, గొంగిడి సునీత, తుల ఉమ ఏడుపాయల వన దుర్గామాతను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో అమ్మవారికి బోనం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. అమ్మవారికి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ప్రార్థించారు. బోనాల సమర్పణతో సాంప్రదాయ భక్తి వైభవం ఉట్టి పడింది.

గోకుల్ షెడ్ లో అలరించిన చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు

గోకుల్ షెడ్ లో నిర్వహిస్తున్న ఉత్సవాల ప్రాంగణంలో చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. సాంప్రదాయ అమ్మవారి కళారూపాలు, చిన్నారుల నృత్యాలు కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణంగా నిలిచాయి. చిన్నారుల ప్రదర్శనలను భక్తులు ఆసక్తిగా తిలకించి అభినందించారు.

భక్తి.. సంప్రదాయం.. ఆధ్యాత్మిక వైభవం!

అమ్మవారి దర్శనం, బోనాల సమర్పణలు, భక్తుల పూజలు, చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలతో ఏడుపాయల క్షేత్రం ఆధ్యాత్మిక కళను సంతరించుకుంది. భక్తుల కొంగుబంగారంగా విరాజుల్లుతున్న వన దుర్గమ్మను దర్శించుకుని మొక్కులు చెల్లించుకునేందుకు వచ్చిన భక్తులతో ఆలయ పరిసరాలు సందడిగా మారాయి.

ఐలమ్మ విగ్రహాన్ని కూల్చిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి:బహుజన రాష్ట్ర నాయకులు డాక్టర్ కల్నల్ బిక్షపతి

-కూల్చిన చోట ఐలమ్మ విగ్రహాన్ని పున: ప్రతిష్ఠాపన చేయాలి

పాలకుర్తి,అక్టోబర్ 15 (తెలంగాణ పత్రిక)

మెదక్ జిల్లాలో వీరనారి ఐలమ్మ విగ్రహం ధ్వంసం చేసిన వారిని అరెస్టు చేయకపోవడం వెనక ఉన్న ఆంతర్యం ఏమిటని బీసీ బహుజన రాష్ట్ర నాయకులు డాక్టర్ కల్నల్ బిక్షపతి, తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఏదునూరి మదార్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. గురువారం పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు ఐలమ్మ కాంస్య విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలవేసి నివాళులర్పించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు పాల్గొని మాట్లాడుతూ వీరనారి ఐలమ్మ విగ్రహాన్ని కూల్చిన వారిపై చట్టపర్యమైన చర్యలు చేపట్టాలని తెలంగాణ రాష్ట్రంలో మహనీయుల విగ్రహాలకు భద్రత లోపించిందని ఐలమ్మ వర్ధంతి జయంతి ప్రభుత్వం అధికారికంగా నిర్వహించినప్పటికీ గత





మూడు రోజులుగా బహుజన కులానికి చెందిన ఐలమ్మ విగ్రహం కూల్చి మూడు రోజులు గడిచిన ప్పటికీ ప్రభుత్వం పోలీసు యంత్రాంగం ఎందుకు వివక్షత చూపిస్తున్నారని వారు మండిపడ్డారు, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో భూమికోసం భుక్తి కోసం తెలంగాణ విముక్తి కోసం చేసిన పోరాట యోధురాలు ఐలమ్మ పోరాటం సువర్ణ అక్షరాలతో చరిత్రలో లిఖించుతా పడిందని అటువంటి మహనీయుల విగ్రహాన్ని కూల్చడం బాధాకరమని వారు అన్నారు, ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఐలమ్మ విగ్రహాన్ని కూల్చిన వారిపై చర్యలు తీసుకొని అరెస్టులు చేయాలని ఐలమ్మ విగ్రహాన్ని కూల్చిన చోటనే పునప్రతిష్టించాలని లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు ఉదృతం చేస్తామని వారు హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో మైనార్టీ రాష్ట్ర కార్యదర్శి అంజలి పాషా, ఎల్ఐసి ఏజెంట్ల రాష్ట్ర నాయకులు సోమ అశోక్ బాబు, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు పానుగంటి నరసింహారావు, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ఎడవెల్లి సోమచంద్రు, బీసీ సంఘం మండల అధ్యక్షులు సంగీ వెంకన్న, లొంక ఐలయ్య, చిట్యాల సంధ్యారాణి, ఆర్ఎంపీల నియోజకవర్గ కన్వీనర్ డాక్టర్ లొంక మల్లేష్, ఉద్యమకారుల రాష్ట్ర నాయకులు పోలాస సోమయ్య, మైనార్టీ జిల్లా అధ్యక్షులు రహిమాన్, చీరాల ఎల్లయ్య, రావుల యాదగిరి, తదితరులు పాల్గొన్నారు

ప్రభుత్వ వైఫల్యంపై రాష్ట్రపతి పాలన విధించాలి తాటిపర్తి జీవన్ రెడ్డి

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) అక్టోబర్ 15

రాష్ట్రంలో ప్రభుత్వ యంత్రాంగం పూర్తిగా విఫలమైందని, రైతులకు సాగునీరు, విద్యుత్ అందించడంలో విఫలమైన సీఎం రేవంత్ రెడ్డిని పదవి నుంచి తొలగించాలని మాజీ మంత్రి, బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి డిమాండ్ చేశారు. ప్రభుత్వ వైఫల్యాలపై రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించాలని కోరారు.జగిత్యాల జిల్లా కేంద్రంలోని తెలంగాణ భవన్‌లో కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్, జిల్లా తొలి జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత సురేష్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ ఎల్లల శ్రీకాంత్ రెడ్డి, ఇతర బీఆర్ఎస్ నాయకులతో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మధ్య అంతర్గత విభేదాల కారణంగా రైతులు నష్టపోతున్నారని ఆరోపించారు. విద్యుత్ ఉత్పత్తి, సరఫరాలో వైఫల్యాలకు ముఖ్యమంత్రే బాధ్యత వహించాలని, రైతులకు సాగునీరు, నిరంతర విద్యుత్ అందించాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ హయాంలో విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం పెంచినప్పటికీ, యాదాద్రి విద్యుత్ ప్రాజెక్టు నుంచి పూర్తి స్థాయిలో ఉత్పత్తి ఎందుకు చేయడం లేదని ప్రశ్నించారు. కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ మాట్లాడుతూ విద్యుత్ ఉత్పత్తిపై బహిరంగ చర్చకు సిద్ధమని సవాల్ విసిరారు. సాగునీరు వృథాగా పోతున్నప్పటికీ ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవడం లేదని



ఆరోపించారు.ఎండిపోతున్న పంటలను కాపాడేందుకు మరో 15 రోజులపాటు సాగునీరు విడుదల చేయాలని, వరద కాలువ, కాకతీయ కాలువలకు నీరు అందించాలని, వ్యవసాయానికి రోజుకు 12 గంటల విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో ఆయిల్నేని వెంకటేశ్వర రావు, వోళ్ళం మల్లేశం, మున్నా, దేవేందర్ నాయక్, కళ్లేపల్లి దుర్గయ్య, పుప్పాల అశోక్, అబ్దుల్ బారి, పోనిశెట్టి మహేష్ నేహాల్, ధర రమేష్ బాబు, పూర్ణ చందర్ రెడ్డి, మొగిలి, మామిడిపల్లి మహిపాల్, శివ తదితరులు పాల్గొన్నారు.

అచ్చంపేట, మల్లూరు పీఏసీఎస్ నూతన చైర్మన్ల ప్రమాణ స్వీకారం









జుక్కల్ ఆర్సీ / (తెలంగాణ పత్రిక) అక్టోబర్ 15

గురువారం నిజాంసాగర్ మండలంలోని అచ్చంపేట, మల్లూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల పీఏసీఎస్ నూతన చైర్మన్ల ప్రమాణ స్వీకార మహోత్సవం గురువారం గోర్గల్ సొసైటీ ఫంక్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. అచ్చంపేట పీఏసీఎస్ చైర్మన్‌గా పట్లోళ్ల జనార్దన్ రెడ్డి, మల్లూరు పీఏసీఎస్ చైర్మన్‌గా భుజంగారి వినోద వెంకట్రామిరెడ్డి బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు, కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ డీసీసీ అధ్యక్షుడు ఏలే మల్లికార్జున్ హాజరై నూతన చైర్మన్లకు శుభాకాంక్షలు తెలిపారు. సహకార రంగాన్ని బలోపేతం చేస్తూ రైతులకు మెరుగైన సేవలు అందించాలని, వ్యవసాయ రంగ అభివృద్ధికి కృషి చేయాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పిట్లం మార్కెట్ కమిటీ చైర్మన్ మనోజ్ కుమార్, నిజాంసాగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ప్రజాపండరి, జుక్కల్ నియోజకవర్గంలోని వివిధ మండలాల మార్కెట్ కమిటీ చైర్మన్లు, పార్టీ అధ్యక్షులు, నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

సీసీ కెమెరాల పర్యవేక్షణ వ్యవస్థను ప్రారంభించిన డీఎస్పీ అరుణ్ కుమార్



భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక అక్టోబర్ 15



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం డీఎస్పీ అరుణ్ కుమార్ గురువారం దుమ్ముగూడెం పోలీస్ స్టేషన్‌ను సందర్శించి, పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పర్యవేక్షణ వ్యవస్థను ప్రారంభించారు. దుమ్ముగూడెం పోలీస్ స్టేషన్ పరిధిలోని లక్ష్మీనగర్, ములకపాడు గ్రామాల్లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను పోలీస్ స్టేషన్ నుంచే పర్యవేక్షించే విధంగా ఈ వ్యవస్థను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ గ్రామాల్లో జరిగే అనుమానాస్పద కార్యకలాపాలను ఎప్పటికప్పుడు గమనించేందుకు, నేరాల నియంత్రణకు, నేరాల ఛేదనకు సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు ద్వారా ప్రజల భద్రతను మరింత బలోపేతం చేయడంతో పాటు శాంతిభద్రతల పరిరక్షణకు సమర్థవంతమైన చర్యలు చేపట్టవచ్చని పేర్కొన్నారు. సీసీ కెమెరాల ఏర్పాటుకు ఆర్థికంగా సహకరించిన వ్యాపారులను ఈ సందర్భంగా డీఎస్పీ సన్మానించి అభినందించారు. ప్రజల భద్రత కోసం పోలీసులకు సహకరిస్తూ, గ్రామాల్లో నేరాల నివారణకు ప్రజలు, వ్యాపారులు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ప్రజల సహకారంతో గ్రామాల్లో నిఘా వ్యవస్థను మరింత బలోపేతం చేస్తామని తెలిపారు. అనంతరం దుమ్ముగూడెం పోలీస్ స్టేషన్‌లోని రికార్డులు, పరిసరాలను పరిశీలించి, విధులు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులు, సిబ్బందితో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ, వారి సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. అధికారులు, సిబ్బంది అంకితభావంతో విధులు నిర్వహిస్తూ పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితుల సమస్యలను బాధ్యతాయుతంగా పరిష్కరించి, ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం సీఐ వెంకటప్పయ్య, ఎస్ఐ జగన్మోహన్ చారి, పోలీస్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా బిజినెస్

కలెక్టరేట్ లో ఘనంగా బతుకమ్మ వేడుకలు

-పాల్గొన్న జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా.



నిర్మల్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 15 (తెలంగాణ పత్రిక)

జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో గురువారం సాయంత్రం బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా బతుకమ్మలకు పూజలు చేశారు. వివిధ శాఖల ఆధ్వర్యంలో పూల బతుకమ్మలను పేర్చి, ఆయా శాఖల మహిళా అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది, వీరితో పాటుగా జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా లయబద్దంగా బతుకమ్మ ఆడారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, బతుకమ్మ పండుగ అంటే ప్రకృతి, వ్యవసాయం, రైతులతో మమేకం అయ్యి ఉంటుందని అన్నారు. ప్రస్తుతం వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో రైతులు ఇబ్బందులు ఎదుర్కుంటున్నారని చెప్పారు. వర్షాలు సమృద్ధిగా కురిసి, రైతులు అన్ని సమస్యల నుంచి బయటపడాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరు రైతులకోసం ప్రార్థించాలని కోరారు. జిల్లా ప్రజలకు, అధికారులకు, సిబ్బందికి ఈ సందర్భంగా బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ బతుకమ్మ వేడుకల్లో ఇన్ చార్జ్ అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రాథోడ్ రమేష్, ఖజానా శాఖ అధికారి సరోజ, మహిళా శిశు సంక్షేమ అధికారి వినూత్న, ఉపాధి కల్పన శాఖ అధికారి విజయలక్ష్మి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

నేరేడుచర్ల మార్కెట్ కమిటీ చైర్మన్‌గా చలసాని స్పందన రాజీవ్ ప్రమాణ స్వీకారం

-మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆశీస్సులతో బాధ్యతల స్వీకరణ

-రైతుల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తా: చలసాని స్పందన రాజీవ్



నేరేడుచర్ల మండలం అక్టోబర్ 15 తెలంగాణ పత్రిక

నేరేడుచర్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన చైర్మన్‌గా నియమితులైన చలసాని స్పందన రాజీవ్ గురువారం ప్రమాణ స్వీకారం చేశారు. హుజూర్‌నగర్ నియోజకవర్గ పరిధిలోని నేరేడుచర్ల అగ్రికల్చర్ మార్కెట్‌లో ఉదయం 9 గంటలకు నిర్వహించిన ఈ ప్రమాణ స్వీకార మహోత్సవానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు, కల్లూరు గ్రామ ప్రజలు, అభిమానులు, మిత్రులు, శ్రేయోభిలాషులు హాజరై నూతన చైర్మన్‌కు శుభాకాంక్షలు తెలిపారు. మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆశీస్సులతో నేరేడుచర్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన చలసాని స్పందన రాజీవ్‌కు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అభినందనలు తెలియజేశాయి. పార్టీ నాయకత్వం తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, రైతుల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ మార్కెట్ కమిటీ అభివృద్ధికి కృషి చేయాలని పలువురు ఆకాంక్షించారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ రైతులకు ఎంతో కీలకమైన వేదిక అని, రైతులు తమ పంట ఉత్పత్తులను మార్కెట్‌కు తీసుకువచ్చినప్పుడు వారికి మెరుగైన సౌకర్యాలు కల్పించడం, వ్యవసాయ ఉత్పత్తుల విక్రయాల్లో ఇబ్బందులు ఎదురుకాకుండా చూడటం, మార్కెట్ అభివృద్ధికి అవసరమైన చర్యలు చేపట్టడం వంటి అంశాలకు ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా పలువురు పేర్కొన్నారు. రైతుల అవసరాలను గుర్తించి, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ, మార్కెట్ కమిటీ పరిధిలో మౌలిక సదుపాయాల మెరుగుదలకు చొరవ చూపాలని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు నూతన చైర్మన్‌కు సూచించారు. రైతులకు ప్రభుత్వ పథకాలు, వ్యవసాయ మార్కెట్ ద్వారా అందే సేవలపై అవగాహన కల్పించడంలోనూ మార్కెట్ కమిటీ కీలక పాత్ర పోషించాలని ఆకాంక్షించారు. చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన చలసాని స్పందన రాజీవ్‌కు పలువురు శుభాకాంక్షలు తెలుపుతూ, ఆమె పదవీకాలంలో నేరేడుచర్ల వ్యవసాయ మార్కెట్ మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. రైతుల ఆదాయాభివృద్ధి, సంక్షేమం, మార్కెట్‌లో మెరుగైన సౌకర్యాల కల్పనకు కృషి చేయడం ద్వారా ప్రజల ఆదరణ పొందాలని కోరారు. నూతన చైర్మన్ ప్రమాణ స్వీకారంతో నేరేడుచర్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ అభివృద్ధికి కొత్త దిశలో అడుగులు పడతాయని కాంగ్రెస్ శ్రేణులు ఆశాభావం వ్యక్తం చేశాయి. ఈ కార్యక్రమం నూతన చైర్మన్‌కు శుభాకాంక్షలు తెలిపే సందర్భంగా నిలిచింది.

యాదాద్రి పవర్ ప్లాంట్ సిఈ సురేష్ పై సస్పెన్షన్ వేటు

-విధుల్లో నిర్లక్ష్యం, పర్యవేక్షణ లోపం, పనుల పురోగతిపై సమన్వయం లేకపోవడంపై ఉన్నతాధికారుల చర్యలు

-మరింత లోతుగా విచారణ, మరికొందరిపై వేటు పడే అవకాశం

మిర్యాలగూడ ప్రతినిధి//అక్టోబర్ 15,(తెలంగాణ పత్రిక):-

ప్రతిపక్షానికి ప్రధాన అస్త్రంగా మారిన రాష్ట్రంలోని 'విద్యుత్' సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది... ఎన్నిసార్లు చెప్పినా అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని... జెన్కో సిఎండి సహా, స్పెషల్ సి ఎస్ పై చర్యలు తీసుకునేందుకు వెనుకాడబోమంటూ సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి హెచ్చరించిన నేపథ్యంలో తొలి వేటు యాదాద్రి ధర్మల్ పవర్ ప్రాజెక్ట్ స్టేజ్ - 1 చీఫ్ ఇంజనీర్ సురేష్ నాయక్ పై పడింది. విధుల్లో అలసత్వం వహిస్తున్నాడని ప్లాంట్ నిర్వాహణలో నిర్లక్ష్యంగా ఉంటున్నాడన్న కారణంతో సస్పెండ్ చేస్తూ జెన్కో సిఎండి డాక్టర్ ఎస్.హరీష్ ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్రంలో విద్యుత్ కోతలను నివారించి, మిగులు విద్యుత్ సాధించే లక్ష్యంతో గత ప్రభుత్వ హయాంలో నల్లగొండ జిల్లా మిర్యాలగూడ నియోజకవర్గం లోని దామరచర్ల మండలం వీర్లపాలెం వద్ద 4 వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం గల యాదాద్రి ధర్మల్ పవర్ ప్రాజెక్టును దాదాపు 35 వేల కోట్ల నిధులతో మొదలుపెట్టారు. దశాబ్దకాలం గడిచినప్పటికీ , పనులు ఇంకా కొలిక్కి రాకపోగా పూర్తయిన యూనిట్లలో విద్యుత్ ఉత్పత్తి కూడా అంతంత మాత్రమే కొనసాగుతుందనే ఆరోపణలు ఉన్నాయి. ఈ ప్లాంట్లో మొత్తం 800 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం గల ఐదు యూనిట్లను నిర్మిస్తుండగా, ఇప్పటివరకు కేవలం మూడు



యూనిట్లు పూర్తికాగా, అందులో కేవలం రెండే పని చేస్తుండగా మరొకటి మరమ్మత్తుకు గురైనట్లు సమాచారం. మరో రెండు యూనిట్లలో పనులు కొనసాగుతున్నాయి. విద్యుత్ సరఫరా, లక్ష్యాల సాధనలో వెనుకబాటు పై అధికారులు దృష్టి సారించారు. సరైన పర్యవేక్షణ,మానిటరింగ్ లోపాలే కారణమన్న ఆరోపణలు ప్రాథమికంగా గుర్తించినట్లు సమాచారం. యూనిట్ -1 లో గత పది,15రోజులుగా విద్యుత్ ఉత్పత్తి లేకుండా షట్ డౌన్ చేసినట్లు, సిబ్బందిని సమన్వయం చేయటంలో విఫలమైనట్లు పనులను ఎక్కడిక క్కడ పెండింగ్ పెట్టడంలో చీఫ్ ఇంజనీర్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాడని ఉన్నతాధికారులు గుర్తించినట్లు సమాచారం. గత నెల నుండి ప్రభుత్వం ప్లాంట్ పై ప్రత్యేక దృష్టి పెట్టింది. ఇప్పటికే పలుమార్లు జెన్కో సిఎండి, స్పెషల్ చీఫ్ సెక్రటరీ, ఎనర్జీ సెక్రటరీలు ఆకస్మిక తనిఖీలు చేశారు. బొగ్గు నాణ్యత లోపాలు ఉన్నాయని, మహానది కోల్డ్ బెల్ట్ (ఒడిశా) నుండి బొగ్గు సరఫరా పెంచే ఏర్పాట్లను ఉన్నత అధికారులు చేసినప్పటికీ, రైల్వే వ్యాగన్ల నుంచి బొగ్గును సకాలంలో దిగుమతి చేయడంలో తీవ్ర జాప్యం జరిగినట్లు గుర్తించారు. ఈ ప్రక్రియ పర్యవేక్షణలోనూ చీఫ్ ఇంజనీర్ నిర్లక్ష్యంగా ఉన్నారని ప్రస్తావించారు. కన్వేయర్ బెల్ట్ సక్రమంగా పనిచేయకపోవడం, ఏమాత్రం లోడు పడినా నిలిచిపోవడం, రోలర్ల మరమ్మత్తుల విషయంలో నిర్లక్ష్యం వహించారని ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. గత నెలలో డి ఈ ఎల్డిఓ ఆయిల్ స్టాక్ సరిగా మైంటైన్ చేయక పోవడంతో యూనిట్ ప్రారంభ సమయంలో ఉన్నతాధికారులకు సమాచారం ఇవ్వకపోవడంలో విఫలమయ్యారని ఆరోపణలు ఉన్నాయి. నాణ్యత లేకుండానే పీజీ టెస్టు పూర్తి చేయడంతో ఏడాదిలోనే యూనిట్లో సాంకేతిక సమస్యలు వచ్చినట్లు ఉన్నత అధికారులు గుర్తించారని సమాచారం. యాష్ వాటర్ రికవరీ సిస్టం సరిగ్గా లేకపోవడంతో బూడిద నీరు సమీపంలోని కృష్ణా నదిలో కలవడం ద్వారా నదీ జలాలు కలుషితమైతున్నాయని దీనిపై సంబంధిత అధికారులు నిర్లక్ష్యంగా ఉన్నారని ఉన్నతాధికారులు ఆ గ్రహించినట్లు సమాచారం. ప్రాధాన్యత కలిగిన పనుల ప్రణాళిక, అమలు, పర్యవేక్షణలో చీఫ్ ఇంజనీర్ బాధ్యతల నిర్వహణపై ఉన్నతాధికారులు అసంతృప్తి వ్యక్తం చేసినట్లు సమాచారం. ఈ అంశాలన్నిటిపై అక్టోబర్ 14న, ఉదయం నిర్వహించిన సమీక్ష సమావేశం అనంతరం విధుల్లో నిర్లక్ష్యం, పర్యవేక్షణ లోపాలు, విభాగీయ విచారణ పెండింగ్లో ఉండగానే, సురేష్ ను తక్షణమే సస్పెండ్ చేసినట్లు ఆదేశాలు జారీ అయ్యాయి. మరికొందరి పై వేటు పడే అవకాశం యాదాద్రి పవర్ ప్లాంట్ నిర్వహణ లో ప్రత్యేక దృష్టి సారించిన ప్రభుత్వం పూర్తిస్థాయి విచారణకు ఐదుగురు ఐఏఎస్ అధికారులను ప్రత్యేకంగా ఏర్పాటు చేసినట్లు సమాచారం. ఇప్పటివరకు జరిగిన ప్రాథమిక విచారణలో చీఫ్ ఇంజనీర్ సురేష్ పై సస్పెన్షన్ వేటుపడగా, పూర్తి విచారణ అనంతరం మరికొందరు అధికారుల నిర్లక్ష్యంపై కూడా చర్యలు చేపట్టనున్నట్లు విశ్వసనీయ సమాచారం.

రీసర్వే కార్యక్రమాన్ని పకడ్బందీగా, నిబంధనల ప్రకారం నిర్వహించాలి

-రీసర్వే షెడ్యూల్‌పై రైతులకు ముందస్తు సమాచారం అందించాలి

-రైతుల సమక్షంలోనే భూముల రీసర్వే నిర్వహించాలి

-ఆధునిక సాంకేతికతతో భూముల హద్దులను కచ్చితంగా నమోదు చేయాలి

-రీసర్వే పై సంబంధిత అధికారులతో శిక్షణ కార్యక్రమం నిర్వహించిన అదనపు కలెక్టర్ బి. శ్రీ రాములు

పెద్దపల్లి,ప్రతినిధి అక్టోబర్ 15 (తెలంగాణ పత్రిక)

పెద్దపల్లి జిల్లాలో చేపట్టిన భూముల రీసర్వే కార్యక్రమాన్ని పకడ్బందీగా, నిబంధనల ప్రకారం నిర్వహించాలని అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో రీసర్వే కార్యక్రమం అమలుపై సంబంధిత అధికారులతో శిక్షణ కార్యక్రమాన్ని అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు మాట్లాడుతూ జిల్లాలో చేపట్టిన రీసర్వే కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. ప్రతి రీసర్వే బృందంలో ఇన్చార్జి అధికారి ,గ్రామ పరిపాలన అధికారి, సర్వేయర్, లైసెన్స్‌డ్



సర్వేయర్లు సమన్వయంతో పనిచేస్తూ, నిర్దేశిత నిబంధనలకు అనుగుణంగా సర్వే ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు.రీసర్వే నిర్వహించడానికి ముందుగా సంబంధిత భూములకు సంబంధించిన షెడ్యూల్ వివరాలను రైతులకు ముందస్తుగా తెలియజేయాలని తెలిపారు. సర్వే నిర్వహించే తేదీ, సమయం గురించి రైతులకు సమాచారం అందించి, వారి సమక్షంలోనే రీసర్వే ప్రక్రియను చేపట్టాలని సూచించారు.భూముల వాస్తవ విస్తీర్ణం, సరిహద్దులు, హద్దులను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించాలని, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి హద్దులను కచ్చితంగా గుర్తించి నమోదు చేయాలని ఆదేశించారు. సర్వే సమయంలో గుర్తించిన వివరాలను నిబంధనల ప్రకారం రికార్డుల్లో నమోదు చేయాలని, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని తెలిపారు. రీసర్వే ప్రక్రియలో భూములకు సంబంధించిన వివరాలు, రికార్డులను జాగ్రత్తగా పరిశీలించాలని,



హద్దులకు సంబంధించి ఏవైనా తేడాలు లేదా సందేహాలు గుర్తించినట్లయితే నిబంధనల ప్రకారం పరిశీలించి పరిష్కరించాలని సూచించారు.రైతులకు రీసర్వే ప్రక్రియపై అవసరమైన అవగాహన కల్పిస్తూ, పారదర్శకంగా సర్వే నిర్వహించాలని తెలిపారు. సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేస్తూ, రీసర్వే ప్రక్రియను నిర్ణీత కార్యాచరణ ప్రకారం పూర్తి చేయాలని ఆదేశించారు. రీసర్వే పూర్తయిన అనంతరం ప్రభుత్వం స్పష్టమైన హద్దులతో కూడిన ఆధార్ తరహా ప్రత్యేక భూధారణ సంఖ్యను భూములకు కేటాయించే విధానం అమలు చేయనున్నట్లు తెలిపారు. భూముల వివరాల్లో కచ్చితత్వం, పారదర్శకత పెంపొందించేలా అధికారులు బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని అదనపు కలెక్టర్ సూచించారు. బంధించిన నాయిబ్ తాసిల్దార్లు, లైసెన్సుడ్ సర్వేయర్లు,తదితరులు పాల్గొన్నారు.

రీసర్వే కార్యక్రమాన్ని పకడ్బందీగా, నిబంధనల ప్రకారం నిర్వహించాలి

-రీసర్వే షెడ్యూల్‌పై రైతులకు ముందస్తు సమాచారం అందించాలి

-రైతుల సమక్షంలోనే భూముల రీసర్వే నిర్వహించాలి

-ఆధునిక సాంకేతికతతో భూముల హద్దులను కచ్చితంగా నమోదు చేయాలి

-రీసర్వే పై సంబంధిత అధికారులతో శిక్షణ కార్యక్రమం నిర్వహించిన అదనపు కలెక్టర్ బి. శ్రీ రాములు

పెద్దపల్లి,ప్రతినిధి అక్టోబర్ 15 (తెలంగాణ పత్రిక)

పెద్దపల్లి జిల్లాలో చేపట్టిన భూముల రీసర్వే కార్యక్రమాన్ని పకడ్బందీగా, నిబంధనల ప్రకారం నిర్వహించాలని అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో రీసర్వే కార్యక్రమం అమలుపై సంబంధిత అధికారులతో శిక్షణ కార్యక్రమాన్ని అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు మాట్లాడుతూ జిల్లాలో చేపట్టిన రీసర్వే కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. ప్రతి రీసర్వే బృందంలో ఇన్చార్జి అధికారి ,గ్రామ పరిపాలన అధికారి, సర్వేయర్, లైసెన్స్‌డ్ సర్వేయర్లు సమన్వయంతో పనిచేస్తూ, నిర్దేశిత నిబంధనలకు అనుగుణంగా సర్వే ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు.రీసర్వే నిర్వహించడానికి ముందుగా సంబంధిత భూములకు సంబంధించిన షెడ్యూల్ వివరాలను రైతులకు ముందస్తుగా తెలియజేయాలని తెలిపారు. సర్వే నిర్వహించే తేదీ, సమయం గురించి రైతులకు సమాచారం అందించి, వారి సమక్షంలోనే రీసర్వే ప్రక్రియను చేపట్టాలని సూచించారు.భూముల వాస్తవ విస్తీర్ణం, సరిహద్దులు, హద్దులను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించాలని, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి హద్దులను కచ్చితంగా గుర్తించి నమోదు చేయాలని ఆదేశించారు. సర్వే సమయంలో గుర్తించిన వివరాలను నిబంధనల ప్రకారం రికార్డుల్లో నమోదు చేయాలని, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని తెలిపారు. రీసర్వే ప్రక్రియలో భూములకు సంబంధించిన వివరాలు, రికార్డులను జాగ్రత్తగా పరిశీలించాలని, హద్దులకు సంబంధించి ఏవైనా తేడాలు లేదా సందేహాలు గుర్తించినట్లయితే నిబంధనల ప్రకారం పరిశీలించి పరిష్కరించాలని సూచించారు.రైతులకు రీసర్వే ప్రక్రియపై అవసరమైన అవగాహన కల్పిస్తూ, పారదర్శకంగా సర్వే నిర్వహించాలని తెలిపారు. సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేస్తూ, రీసర్వే ప్రక్రియను నిర్ణీత కార్యాచరణ ప్రకారం పూర్తి చేయాలని ఆదేశించారు. రీసర్వే పూర్తయిన అనంతరం ప్రభుత్వం స్పష్టమైన హద్దులతో కూడిన ఆధార్ తరహా ప్రత్యేక భూధారణ సంఖ్యను భూములకు కేటాయించే విధానం అమలు చేయనున్నట్లు తెలిపారు. భూముల వివరాల్లో కచ్చితత్వం, పారదర్శకత పెంపొందించేలా అధికారులు బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో పెద్దపల్లి ఆర్డీవో గంగయ్య, ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే డి. సోమేశ్వర్, రీసర్వేకు సంబంధించిన నాయిబ్ తాసిల్దార్లు, లైసెన్సుడ్ సర్వేయర్లు,తదితరులు పాల్గొన్నారు.



Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

సీఎంను మంత్రులను ఎమ్మెల్యేను జీవన్ రెడ్డి విమర్శిస్తే తీవ్ర పరిణామాలుంటాయి

-జగిత్యాల డిసిసి అధ్యక్షుడు గాజంగి నందయ్య హెచ్చరిక

జగిత్యాల, అక్టోబర్ 15 (తెలంగాణ పత్రిక):



జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ అధ్యక్షుడు గాజంగి నందయ్య విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ఏర్పాటు చేసి దశాబ్ది ఉత్సవాలు చేసుకునే సందర్భంగా పార్టీ మారిన మాజీ మంత్రి జీవన్ రెడ్డి ముఖ్యమంత్రినీ తిట్టడమే పనిగా పెట్టుకున్నారని విమర్శించారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ కొరుకు తవ్విన మొరం మెడికల్ కళాశాల కు తీసుకువెళ్లితే మొరం ఎమ్మెల్యే అమ్ముకున్నారని అనడం సరికాదని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడక ముందు 1951 పాఠశాలలు గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వం మూసి వేసిందని గుర్తు చేశారు. 141 పాటశాలలు కాంగ్రెస్ ప్రభుత్వం మళ్ళీ పున:ప్రారంభించిందని తెలిపారు. కాంట్రాక్టర్ ఎవడు అని జీవన్ రెడ్డి మాట్లాడడం తగదని ఆవేదన వ్యక్తం చేశారు. 139 కోట్ల మెడికల్ కళాశాలకు కేవలం 14 కోట్ల పై చిలుకు గత బిఆర్ఎస్ ప్రభుత్వం కేటాయించిందని ఇంత తక్కువ నిధులతో మెడికల్ కళాశాల పూర్తి అవుతుందా అని అన్నది కూడా మీరేనని గుర్తు చేశారు. ఎమ్మెల్యే సంజయ్ కాంగ్రెస్ తో కలిసి పని చేస్తూ 55 కోట్ల నిధులు మెడికల్ కళాశాలకు నిధులు మంజూరు చేయించారని మీరే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మీరు రేవంత్ వద్దకు వెళ్లి చేప పిల్లలు కాకుండా సొసైటీ లకు నిధులు ఇవ్వాలని అన్నది మీరేనని అన్నారు. జులై 14 2024 లో కాటమయ్య కిట్టు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభిస్తే మీరు కేసీఆర్ ప్రారంభించారని అంటున్నారని విమర్శించారు. బెల్ట్ షాపులు ప్రోత్సహించింది టిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వమే అని అన్నారు. రేవంత్ రెడ్డి లంగా దొంగ అని మీరు అంటునారు.. ఆయన మీకు 2 సార్లు టికెట్ ఇచ్చారని గుర్తు చేశారు. కోరుట్ల ఎమ్మెల్యే చెప్తే నీరు విడుదల చేశారని అంటున్నారు. కానీ నీరు విడుదల కోసం నేను మంత్రి అడ్లూరి లక్ష్మణ్ తో జగిత్యాల ఏంఎల్ఏ తో కలిసి నీటి పారదుల శాఖ మంత్రి కి ముఖ్య మంత్రి కి విన్నవి వివరించింది మేమే అని గుర్తు చేశారు. రోళ్ళవాగు అంచన్ 0.25 దాని కూడా మీరు చేయలేకపోయారని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 800 పై చిలుకు ఎకరా భూమి కొనుగోలు చేశామని ఇంక 48 ఎకరాల భూమిని కొనుగోలు చేయాల్సి ఉందని, జీవన్ రెడ్డికి జగిత్యాల అభివృద్ధి కనపడక పోతే మా ఎమ్మెల్యే సంజయ్ కి చెప్పి ఉచితంగా కంటి చికిత్స చేపిస్తామని సూచించారు. మీరు కాంగ్రెస్ ప్రభుత్వన్నీ ముఖ్యమంత్రినీ మంత్రులను జగిత్యాల ఎమ్మెల్యేను విమర్శిస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని తీవ్ర స్థాయిలో హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డం నారాయణ రెడ్డి పాక్స్ చైర్మన్ దామోదర్ రావ్ గట్టు సతీష్ కౌన్సిలర్ దుమాల రాజ్ కుమార్ బండ శంకర్ డీసీసీ ఉపాధ్యక్షుడు జెల్ల రవీందర్ కూసరి అనిల్ చాంద్ పాషా సమిండ్ల శ్రీనివాస్ గిరి నాగభూషణం గట్టు రాజ్ కోలాగని సత్యం తదితరులు పాల్గొన్నారు.

శ్రీ లలితా త్రిపుర సుందరి దేవిగా దర్శనమిచ్చిన దుర్గామాత

- ఆధ్యాత్మిక శోభతో అమ్మవారి పూజలు..

- పురవీధుల్లో పల్లకీ సేవ

ఆత్మకూర్, అక్టోబర్ 15 (తెలంగాణ పత్రిక):

ఆత్మకూరు మండల కేంద్రంలోని హిందూ ధర్మ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తి, ఆధ్యాత్మిక శోభతో కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా గురువారం అమ్మవారు శ్రీ లలితా త్రిపుర సుందరి దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. సర్వమంగళ స్వరూపిణిగా, భక్తుల కోరికలు తీర్చే జగన్మాతగా కొలువుదీరిన అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. పురోహితులు పవన్ మంత్రోచ్చారణల నడుమ వేదమంత్రాలు, భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అమ్మవారికి పుష్పాలంకరణ చేసి, ధూపదీప నైవేద్యాలతో పూజలు సమర్పించారు. లలితా త్రిపుర సుందరి దేవి అలంకారంలో దర్శనమిచ్చిన దుర్గామాతను దర్శించుకున్న భక్తులు భక్తిపారవశ్యంలో మునిగిపోయారు. అమ్మవారి కృపాకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని, లోకమంతా సుఖశాంతులతో వర్ధిల్లాలని భక్తులు ప్రార్థించారు.

వైభవంగా అమ్మవారి పల్లకీ సేవ

సాయంత్రం ఆత్మకూరు మండల కేంద్రంలోని పురవీధుల్లో దుర్గామాత పల్లకీ సేవను వైభవంగా నిర్వహించారు. మంగళవాయిద్యాలు, భక్తుల నామస్మరణల నడుమ అమ్మవారి పల్లకీ సేవ సాగింది. అమ్మవారిని పల్లకీలో దర్శించుకుంటూ భక్తులు భక్తిశ్రద్ధలతో పూజలు సమర్పించారు. వీధులన్నీ ఆధ్యాత్మిక వాతావరణంతో అలరారగా, మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి మంగళ హారతులతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కొంపెల్లి రవీందర్, వెల్ది కపిల్, మార్త రంజిత్ కుమార్,



కందగట్ల విజయకుమార్, కొంపల్లి మణికుమార్, రాజమౌళి, కృష్ణమూర్తి, సుమంత్ తేజతో పాటు మహిళా భక్తులు, స్థానిక భక్తజనం అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

దివ్యాంగుల ఆత్మవిశ్వాసానికి సమాజం అండగా నిలవాలి

-లూయిస్ బ్రెయిలీ భవన్‌లో తెల్లకర్ర దినోత్సవం, అబ్దుల్ కలాం జయంతి

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, అక్టోబర్ 15:

దృష్టిలోపం ఉన్నవారు ఆత్మవిశ్వాసంతో స్వతంత్రంగా జీవించేందుకు సమాజం అండగా నిలవాలని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ శాసనసభాపక్ష విప్ కేపీ వివేకానంద్ అన్నారు. విద్య, ఉపాధి సహా అన్ని రంగాల్లో దివ్యాంగులకు సమాన అవకాశాలు కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యతని పేర్కొన్నారు. ప్రపంచ తెల్లకర్ర దినోత్సవం, భారత మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతిని పురస్కరించుకుని గురువారం సూరారంలోని 130వ డివిజన్ పరిధి లూయిస్ బ్రెయిలీ భవన్‌లో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. దృష్టిలోపం ఉన్నవారికి తెల్లకర్ర కేవలం నడకకు ఉపయోగపడే సాధనం మాత్రమే కాదని,



అది ఆత్మవిశ్వాసానికి, స్వతంత్ర జీవనానికి ప్రతీక అని పేర్కొన్నారు. దివ్యాంగులు ఆత్మగౌరవంతో జీవించేలా ప్రతి ఒక్కరూ సహకరించాలని పిలుపునిచ్చారు. వారి ప్రతిభను గుర్తించి, విద్యా, ఉపాధి, సామాజిక రంగాల్లో తగిన ప్రాధాన్యం కల్పించాలన్నారు. డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం ఆశయాలను ఆదర్శంగా తీసుకుని యువత తమ లక్ష్యాలను సాధించేందుకు కృషి చేయాలని సూచించారు. దివ్యాంగుల సంక్షేమం, సాధికారతకు ప్రాధాన్యమిస్తూ సమానత్వంతో కూడిన సమాజ



నిర్మాణానికి కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సురేష్‌రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు పోలే శ్రీకాంత్, కొంపల్లి మాజీ మున్సిపల్ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, వరాల వినోద్, కోలా శ్రీకాంత్, గుబ్బల లక్ష్మీనారాయణ, గట్టు అశోక్, రాజ్‌కుమార్, జన్ముల ప్రభాకర్, రామ్‌బాబు, బైరేష్ గౌడ్, సత్యం గౌడ్, చిన్న వెంకటస్వామి, రాజు, అనిల్, గణేష్, మహమూద్, బద్రి, జహీర్ తదితరులతో పాటు లూయిస్ బ్రెయిలీ భవన్ ప్రతినిధులు, నిర్వాహకులు, దివ్యాంగులు పాల్గొన్నారు.

జగద్గిరిగుట్టలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

-మహిళలు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో వేడుకలు

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, అక్టోబర్ 15:

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను కాపాడుకోవాలని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రజానాట్యమండలి, భారత జాతీయ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో జగద్గిరిగుట్ట చివరి బస్టాప్ వద్ద గురువారం బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. వివిధ బస్తీలకు చెందిన మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని సుమారు మూడు గంటలపాటు బతుకమ్మ ఆడారు. కార్యక్రమానికి సీపీఐ జాతీయ సమితి సభ్యుడు ఎం.డి. యూసుఫ్, ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి పల్లె నరసింహ, భారత జాతీయ మహిళా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షురాలు ఉస్తేల సృజన, సీపీఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మహిళలు సంప్రదాయబద్ధంగా బతుకమ్మలను పేర్చి పాటలు పాడుతూ వేడుకల్లో పాల్గొన్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించాల్సిన అవసరాన్ని నాయకులు గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో ఏసురత్నం, హైమావతి, మాధవి, ప్రమీల, వెంకటాచారి, ప్రవీణ్, జె. లక్ష్మి, మహాలక్ష్మి, చంద్రమ్మ, నీలమ్మ, దీపిక, స్థానిక సీపీఐ మండల కార్యదర్శి స్వామి, సహాయ కార్యదర్శి రాములు, హరినాథరావు, వెంకటేష్, ప్రజానాట్యమండలి అధ్యక్షుడు బాబు, యువజన సమాఖ్య నాయకులు కీర్తి, ప్రవీణ్, సదానంద తదితరులు పాల్గొన్నారు.

చిత్తాపురం వద్ద బయో ఎనర్జీ కంపెనీ ఏర్పాటుకు భూమి పూజ

-రైతులకు లాభదాయకంగా బయో ఎనర్జీ పరిశ్రమ



తెలంగాణ పత్రిక వలిగొండ మండలం అక్టోబరు 15.

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని చిత్తాపురం స్టేజి సమీపంలో నూతనంగా ఏర్పాటు చేయనున్న బయో ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీకి యాజమాన్యం ఆధ్వర్యంలో భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కంపెనీ ఏర్పాటు ద్వారా స్థానిక రైతులకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని యాజమాన్యం తెలిపింది. రైతులు తమ పొలాల్లో లభించే వరిగడ్డిని నేరుగా కంపెనీకి విక్రయించుకునే అవకాశం ఉంటుందని, వరిగడ్డిని వినియోగించి బయో ఎనర్జీని ఉత్పత్తి చేయనున్నట్లు వివరించింది. దీంతో రైతులకు అదనపు ఆదాయం లభించడంతో పాటు ఈ ప్రాంతంలో ఆర్థిక కార్యకలాపాలు పెరిగే అవకాశం ఉందని పేర్కొంది. తెలంగాణ రాష్ట్రంలో ఈ తరహా పరిశ్రమల్లో ఇది నాలుగో కంపెనీగా ఏర్పాటు చేయాలనే ఉద్దేశంతో భూమి పూజ నిర్వహించినట్లు యాజమాన్యం వెల్లడించింది. త్వరలోనే కంపెనీ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలిపింది. ఈ కార్యక్రమంలో ముద్దాపురం సర్పంచ్ సామ రామిరెడ్డి, చిత్తాపురం సర్పంచ్, నరసాపురం సర్పంచ్ ఉప్పలయ్య, వేములకొండ సర్పంచ్, గోపరాజుపల్లి సర్పంచ్‌తో పాటు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

అంగన్వాడీ, పారిశుద్ధ్య కార్మికులకు ఘన సన్మానం

-సేవ సంకల్ప అభియాన్

-బీజేపీ మండల నాయకులు



బొంరాస్ పేట్ (అక్టోబర్ 15) తెలంగాణ పత్రిక ప్రతినిధి:

బొంరాస్‌పేట్ మండలం మెట్లకుంట గ్రామంలోని బూత్ నంబర్ 190. బూత్ అధ్యక్షురాలి ఆధ్వర్యంలో సేవా సంకల్ప అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ప్రజలకు సేవలందిస్తున్న అంగన్వాడీ వర్కర్లు, పారిశుద్ధ్య కార్మికులను సన్మానించి వారి సేవలను గుర్తించారు. ప్రధాని నరేంద్ర మోదీ ప్రజాజీవితంలో 25 ఏళ్లు పూర్తిచేసుకున్న సందర్భంగా చేపట్టిన సేవా కార్యక్రమాల్లో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామస్థాయిలో ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ, తమ విధులను నిర్వర్తిస్తున్న అంగన్వాడీ వర్కర్లు, పారిశుద్ధ్య కార్మికుల సేవలను అభినందించారు. చిన్నారుల సంరక్షణ, పోషకాహారంపై అవగాహన కల్పించడం, గ్రామ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం వంటి కార్యక్రమాల్లో వీరు కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. సమాజ అభివృద్ధిలో వివిధ రంగాల్లో సేవలందిస్తున్న వారిని గుర్తించి గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని నిర్వాహకులు తెలిపారు. సేవాభావం, సామాజిక బాధ్యతను చాటిచెప్పేలా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు పేర్కొన్నారు. బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొని అంగన్వాడీ వర్కర్లు, పారిశుద్ధ్య కార్మికులను సన్మానించారు.

వలిగొండ మండల కేంద్రంలో స్మార్ట్ రేషన్ కార్డులు కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ

-ఎమ్మెల్యే సమక్షంలో.

తెలంగాణ పత్రిక వలిగొండ మండలం అక్టోబర్ 15.



ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, అర్హులైన పేద కుటుంబాలకు స్మార్ట్ రేషన్ కార్డులు అందించడం ద్వారా ఆహార భద్రతకు భరోసా కల్పించడంతో పాటు, ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు పొందేందుకు మరింత సౌలభ్యం కలుగుతుందని తెలిపారు. అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డుల ద్వారా అందాల్సిన ప్రయోజనాలు సక్రమంగా చేరేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు. అదేవిధంగా, సొంత ఇల్లు లేని నిరుపేద కుటుంబాలకు గృహ వసతి కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. అర్హులైన లబ్ధిదారులకు ఇళ్ల మంజూరు ప్రొసీడింగ్స్ అందించడం ద్వారా వారి సొంతింటి కల సాకారమయ్యేందుకు మార్గం సుగమం అవుతుందని అన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తూ, అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా పనోచేయడమే మా ప్రజాప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే గారు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో లింగరాజు పెల్లి సర్పంచ్ బొడిగ లింగస్వామి లింగరాజు పల్లి గ్రామ శాఖ కాంగ్రెస్ అధ్యక్షులు బొడిగె నరసింహ మండలం కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు గంధ మల్ల నరసింహ మత్స్యగిరి గుట్ట ధర్మకర్త బొడిగె వెంకటేశం లబ్ధిదారులు గంధమల్ల పుష్ప మాజీ ఎంపీపీ నూతి రమేష్ కాంగ్రెస్ నాయకులు ఇన్నయ్య.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA
TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా బిజినెస్

సాయినగర్‌లో సీసీ రోడ్డు ప్రారంభం

-రూ.20 లక్షలతో నిర్మాణం.. ప్రారంభించిన కొలన్ హన్మంత్‌రెడ్డి



తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, 15:

కాలనీల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యమిస్తూ అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి కొలన్ హన్మంత్‌రెడ్డి తెలిపారు. ప్రగతినగర్ 276వ డివిజన్ పరిధిలోని సాయినగర్ ఆలయ ప్రాంతంలో సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎంసీ) నిధులు రూ.20 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డును గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా హన్మంత్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రజలకు మెరుగైన రహదారి సౌకర్యాలు కల్పించడంతో పాటు కాలనీల్లో అవసరమైన మౌలిక వసతులను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. అనంతరం భారత మాజీ రాష్ట్రపతి, భారతరత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దేశాభివృద్ధికి కలాం అందించిన సేవలను, యువతకు ఆయన ఇచ్చిన స్ఫూర్తిని స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్‌రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు బొమ్ము వెంకటేశ్వరరెడ్డి (తాతిరెడ్డి), మాజీ కార్పొరేటర్ చిట్ల దివాకర్, 277వ డివిజన్ అధ్యక్షుడు సిద్ధనోళ్ల సంజీవరెడ్డి, ఆలేటి శ్రీనివాస్, గజ్జెల కాంతం, కూతురు నిర్మల, ప్రవీణ్ (లడ్డు), మల్లికార్జున్, నవీన్‌రెడ్డి, వీరబాబు, సురేందర్ యాదవ్, పిల్లి ఆంజనేయులు, మురళి తదితరులు పాల్గొన్నారు.

దుర్గామాత నవరాత్రి ఉత్సవాల్లో రవి

-అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు



తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, అక్టోబర్ 15:

కైతలాపూర్ డివిజన్ పరిధిలోని ఆంజనేయులునగర్ కాలనీలో దుర్గామాత నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఉత్సవ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు బీఆర్‌టీయూ రాష్ట్ర కార్మిక నాయకుడు, శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి గురువారం అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ.. దుర్గామాత ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరి జీవితాల్లో సుఖశాంతులు నెలకొనాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక కాలనీవాసులు, మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

ఎస్.ఆర్. నాయక్‌నగర్ అభివృద్ధి పనులపై చర్చ



-మున్సిపల్ కమిషనర్‌ను కలిసిన మన్నె రాజు

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, అక్టోబర్ 15:

ఎస్.ఆర్. నాయక్‌నగర్ కాలనీలో అభివృద్ధి పనులకు అవసరమైన సహకారం అందించాలని మేడ్చల్ జిల్లా మత్స్యశాఖ చైర్మన్ మన్నె రాజు సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ శ్రీజనను కోరారు. గురువారం ఆమెను కలిసి కాలనీకి సంబంధించిన పలు సమస్యలు, అభివృద్ధి అవసరాలపై చర్చించారు. కాలనీలోని సంపు స్థలాన్ని అభివృద్ధి పనుల కోసం వినియోగించుకునేందుకు అనుమతి, సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై స్పందించిన కమిషనర్ ఈ అంశాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి, వారితో చర్చించిన అనంతరం తనవంతు సహకారం అందించేందుకు ప్రయత్నిస్తానని తెలిపినట్లు సమాచారం. ఈ సమావేశంలో ఎస్.ఆర్. నాయక్‌నగర్ కాలనీ అధ్యక్షుడు బాబి, మాజీ అధ్యక్షుడు టక్ శ్రీను, కిషోర్, చంద్రకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యత

-కూకట్‌పల్లి వై జంక్షన్ వద్ద బీజేపీ అధ్వర్యంలో అవగాహన కార్యక్రమం

తెలంగాణ పత్రిక, కూకట్ పల్లి, అక్టోబర్ 15:

రహదారి ప్రమాదాలను నివారించేందుకు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని బీజేపీ నాయకులు సూచించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినం సందర్భంగా నిర్వహిస్తున్న సేవా సంకల్ప అభియాన్‌లో భాగంగా కూకట్‌పల్లి వై జంక్షన్ వద్ద గురువారం ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. నియోజకవర్గ ఓబీసీ మోర్చా కన్వీనర్ వినోద్‌కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో ప్లకార్డులతో ప్రదర్శన నిర్వహించి వాహనదారులకు సూచనలు చేశారు. కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ఓబీసీ మోర్చా అధ్యక్షుడు ఆనంద్ గౌడ్, మేడ్చల్--మల్కాజిగిరి అర్బన్ జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడు జె.కె. శేఖర్ యాదవ్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వడ్డేపల్లి రాజేశ్వరరావు, రాష్ట్ర మున్సిపల్ సెల్ కో-కన్వీనర్ రావుల శేషగిరి, ఓబీసీ మోర్చా జిల్లా ఇన్‌ఛార్జి లక్ష్మణ్ గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆనంద్ గౌడ్ మాట్లాడుతూ.. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, కార్లలో



ప్రయాణించేవారు సీటు బెల్టు పెట్టుకోవాలని సూచించారు. ట్రాఫిక్ సిగ్నళ్లను గౌరవించాలని, అతివేగం, నిర్లక్ష్యపు డ్రైవింగ్‌కు దూరంగా ఉండాలని, ట్రిపుల్ రైడింగ్ చేయకూడదని తెలిపారు. రహదారి భద్రత ప్రతి పౌరుడి సామాజిక బాధ్యతని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సుజాత, రాష్ట్ర ఐటీ సెల్ కన్వీనర్ కర్ణ శ్రీ, జిల్లా ప్రధాన కార్యదర్శి సతీష్ గౌడ్, ఉపాధ్యక్షులు యాదగిరి, జిల్లా కార్యదర్శులు శ్రీధర్‌వర్మ, రేణుక, రమేష్ నేత, కుత్బుల్లాపూర్ ఓబీసీ నాయకులు కరీంనగర్ శ్రీనివాస్ గౌడ్, నరసింహాచారి, జిల్లా అధికార ప్రతినిధి వినోద్‌కుమార్, సబిత యాదవ్, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ అనురాధాదేవి, లక్ష్మి, విజేత, శ్రీదేవి, బీజేపీ సీనియర్ నాయకుడు కంచి మహేందర్, కైతలాపూర్ డివిజన్ అధ్యక్షుడు తిరుపతి, అసెంబ్లీ కో-కన్వీనర్ శివ తదితరులు పాల్గొన్నారు.

సంఘమిత్ర శివాజీ యూత్ ఆధ్వర్యంలో మహా అన్నప్రసాదం



రాయికల్ మండల అక్టోబర్ 15(తెలంగాణ పత్రిక):

జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలో సంఘమిత్ర యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దర్గామాత నవరాత్రి ఉత్సవాలు భక్తిభావంతో కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా అన్నపూర్ణ దేవిగా అలంకరించిన అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. మహిళామణులు మంగళహారతులు, కుంకుమార్చనలతో అమ్మవారిని కొలుస్తూ, బ్రాహ్మణోత్తముల వేదమంత్రాల నడుమ ప్రత్యేక పూజలు



నిర్వహించారు. ఈసందర్భంగా మాజీ మంత్రి, బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీవన్ రెడ్డి ,మాజీ జడ్పీ చైర్‌పర్సన్ వసంత,మున్సిపల్ చైర్మన్ రవీందర్ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో వందలాది మంది భక్తులు పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, నాయకులు,సంఘమిత్ర శివాజీ యూత్, గోనెకాపు రెడ్డి సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

చిన్న శంకరంపేట మండల కాంగ్రెస్ నూతన కార్యవర్గం ఏర్పాటు

-మండల అధ్యక్షుడిగా హలావత్ మోహన్ నాయక్.. ప్రధాన కార్యదర్శిగా శంభుని రాజకుమార్

మెదక్ జిల్లా చిన్న శంకరంపేట, అక్టోబర్ 15 (తెలంగాణ పత్రిక):

చిన్న శంకరంపేట మండల కాంగ్రెస్ పార్టీ నూతన కార్యవర్గాన్ని గురువారం మండల కేంద్రంలోని స్థానిక రాధేశ్యాం ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేశారు. మెదక్ జిల్లా డీసీసీ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్ ఆదేశాల మేరకు, జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కోల్కూరి రాజిరెడ్డి పర్యవేక్షణలో, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు హలావత్ మోహన్ నాయక్ ఆధ్వర్యంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇప్పటికే పార్టీ అధిష్ఠానం మండల అధ్యక్షుడిగా హలావత్ మోహన్ నాయక్‌ను నియమించగా, తాజాగా మిగతా కార్యవర్గాన్ని ఏర్పాటు



చేశారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా శంభుని రాజకుమార్, పెండాల రమేష్‌లను, ఉపాధ్యక్షుడిగా ఉదయ్ కుమార్‌ను, జాయింట్ సెక్రటరీగా చింతల సత్యనారాయణను ఎన్నుకున్నారు. ఇతర కార్యవర్గ సభ్యులను కూడా ఏకగ్రీవంగా ఎంపిక చేశారు.

పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ నాయకుడు కోల్కూరి రాజిరెడ్డి, మండల అధ్యక్షుడు హలావత్ మోహన్ నాయక్ మాట్లాడుతూ రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు మైనంపల్లి హనుమంతరావు, స్థానిక ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు, డీసీసీ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్ ఆదేశాల మేరకు మండల పార్టీ సంపూర్ణ కార్యవర్గాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నూతనంగా నియమితులైన కార్యవర్గ సభ్యులు, కాంగ్రెస్ కార్యకర్తలు పార్టీ బలోపేతానికి సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి, ప్రజలకు మరియు ప్రభుత్వాన

పూలతో పేర్చిన బతుకమ్మ లు ఆటపాటలతో మహిళల సందడి

-తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ...

కోటగిరి, తెలంగాణ పత్రిక అక్టోబర్ 15.

తెలంగాణ సంస్కృతి,సంప్రదాయాల కు ప్రతీకగా నిలిచే బతుకమ్మ సంబరాలు కోటగిరి మండల కేంద్రంతో పాటు కొత్తపల్లి బస్వాపూర్, వివిధ గ్రామాల్లో బతుకమ్మ సంబరాలు ఘనంగా జరిగాయి. బతుకమ్మ పండుగను పురస్కరించుకుని మహిళలు, యువతులు రంగురంగుల పూలతో అందంగా బతుకమ్మలను పేర్చి వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. బతుకమ్మ పాటలు పాడుతూ సంప్రదాయ బద్ధంగా ఆటపాటలతో సందడి చేశారు.పూలతో పేర్చిన బతుకమ్మల చుట్టూ మహిళలు వలయంగా తిరుగుతూ ఆడిన ఆటలు, ఆలపించిన జానపద గీతాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల గొప్పత నాన్ని చాటి



చెప్పారు ప్రకృతిని ఆరాధిస్తూ, పూలను పూజిస్తూ జరుపుకునే బతుకమ్మ పండగ తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను ప్రతి ఒక్కరూ ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. స్థానిక సర్పంచ్ బర్ల మధుకర్, కొత్తపల్లి సర్పంచ్ ఉప్పల చిన్న గంగారం మండలంలోని వివిధ గ్రామాల సర్పంచ్ లు కొత్తపల్లి మాజీ సర్పంచ్ జయశ్రీ సైదయ్య మహిళలు సంధ్య రూతుజ పంచశీల గ్రామ నాయకులు



సుదర్శన్ గణేష్ సతీష్ శేఖర్ గంగారం గ్రామస్తులు, మహిళలు పాలుగోన్నారు.

నిమ్స్ ఆసుపత్రిలో గాజర్ల అశోక్ ను పరామర్శించిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి:(తెలంగాణ పత్రిక) అక్టోబర్ 15

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి గాజర్ల అశోక్ అనారోగ్యంతో నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న జయశంకర్ భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆసుపత్రికి వెళ్లి ఆయనను పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. నిమ్స్ వైద్యులతో మాట్లాడి సరైన వైద్యం అందించాలని కోరారు. అలాగే వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో చెల్పూర్ పి ఎ సి ఎస్ చైర్మన్ గండ్ర సత్యనారాయణ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో దుర్గామాత మండపాల దర్శనం

-బీజేపీ మండల అధ్యక్షులు జగదీశ్వర్ సాగర్

బొంరాస్‌పేట్ (అక్టోబర్ 15) తెలంగాణ పత్రిక ప్రతినిధి:



బొంరాస్‌పేట్ మండలం మెట్లకుంట గ్రామంలో దుర్గామాత నవరాత్రుల సందర్భంగా గురువారం గ్రామస్థులతో కలిసి బీజేపీ నాయకులు దుర్గామాత మండపాలను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తిశ్రద్ధలతో మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామంలో నవరాత్రి ఉత్సవాలు భక్తిమయ వాతావరణంలో కొనసాగుతున్నాయి. నవరాత్రుల సందర్భంగా గ్రామంలోని వివిధ దుర్గామాత మండపాలను సందర్శించి అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. గ్రామస్థులు, భవానీ భక్తులు, చిన్నారులు, పెద్దలు ఉత్సాహంగా పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. నవరాత్రి ఉత్సవాలు ప్రజల్లో భక్తిభావాన్ని, ఐక్యతను పెంపొందిస్తాయని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు ఉప్పరి జగదీశ్వర్, సాగర్, మహేష్, రేగడి మైలారం, వార్డు సభ్యులు వెంకటయ్య, హనుమంతు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు. మెట్లకుంట గ్రామానికి చెందిన భవానీ భక్తులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని దుర్గామాతకు పూజలు నిర్వహించారు.

గ్రామీణ వైద్యుల సమస్యల పరిష్కారానికి సంఘం బలోపేతానికి కృషి చేయాలి



-ఆర్ఎంపీపీ ఎంపీ వెల్ఫేర్ అసోసియేషన్ నియోజకవర్గ అధ్యక్షులు మల్లేష్.
రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటాచారి.



-ఆర్.ఎం.పి పి.ఎం.పి తొర్రూరు మండల నూతన కమిటీ ఎన్నిక.

పాలకుర్తి) తొర్రూర్ తెలంగాణ పత్రిక ప్రతినిధి పున్నం సారయ్య

గ్రామీణ వైద్యులందరూ సంఘటితంగా ఉండి సమస్యల పరిష్కారానికి సంఘం బలోపేతానికి కృషి చేయాలని ఆర్ఎంపీ పి.ఎం.పి వెల్ఫేర్ అసోసియేషన్ పాలకుర్తి నియోజకవర్గం అధ్యక్షులు మల్లేష్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటాచారి లు అన్నారు. గురువారం పట్టణ కేంద్రంలో తొర్రూరు మండల గ్రామీణ వైద్యుల కమిటీని నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ సింగారపు భీమయ్య, నియోజకవర్గ ఉపాధ్యక్షులు గద్దం రాజమౌళి ల ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేసి నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తొర్రూరు మండల అధ్యక్షుడిగా గద్దల వెంకటేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ గా మన్యం వెంకన్న, ప్రధాన కార్యదర్శి గా కొమ్మనబోయిన యాకయ్య, కోశాధికారి మంగళపల్లి ప్రకాష్, ఉపాధ్యక్షులుగా సహాయ కార్యదర్శులుగా కార్యవర్గ సభ్యులుగా నియోజకవర్గ అధ్యక్షులు మల్లేష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటాచారి జిల్లా కార్యదర్శి అన్నపురపు వెంకన్న లు ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంఘటితంగా ఉంటూ సమస్యలను పరిష్కరించుకుంటూ సంఘం బలోపేతానికి కృషి చేస్తామని నూతన కమిటీ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సమావేశంలో గ్రామీణ వైద్యులు జిలకర నాగన్న, నిమ్మల శీను, మదనాచారి, అబ్దుల్లా, పల్లె రవి, రాము గౌడ్, దామోదర్, వినమాల రవి, గుండాల వేణు, యాకన్న, సందీప్, ఐలయ్య, సిద్ధూ, నితీష్, రాజేష్, మరో 20 మంది గ్రామీణ వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

సింగరేణి లాభాల తగ్గుదలపై సమగ్ర నివేదిక విడుదల చేయాలి

-కార్మికుల హక్కులు, రైతుల ప్రయోజనాలు, రాష్ట్ర విద్యుత్ భద్రతను కాపాడాలి: మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు

మిర్యాలగూడ ప్రతినిధి// అక్టోబర్ 15:(తెలంగాణ పత్రిక):-



మిర్యాలగూడ పట్టణంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు సింగరేణి సంస్థలో లాభాల తగ్గుదల, బొగ్గు ఉత్పత్తి, విద్యుత్ సరఫరా, రైతుల సమస్యలు, కార్మికుల సంక్షేమం తదితర అంశాలపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. తెలంగాణ ఆర్థిక వ్యవస్థకు, విద్యుత్ రంగానికి కీలకమైన సింగరేణి సంస్థకు సంబంధించిన ఆర్థిక వివరాలను ప్రభుత్వం ప్రజలకు పారదర్శకంగా వెల్లడించాలని డిమాండ్ చేశారు. సింగరేణి లాభాలు తగ్గడానికి గల కారణాలను వివరిస్తూ పూర్తి ఆర్థిక నివేదిక, ఆడిట్ వివరాలను విడుదల చేయాలని కోరారు..సింగరేణి ఆర్థిక లావాదేవీలపై స్పష్టత ఇవ్వాలి పన్నులకు ముందు లాభం పిబిటి పన్నుల అనంతర లాభం పిఏటి ప్రొవిజన్లు, ఇతర కేటాయింపుల వివరాలను వెల్లడించాలని, కార్మికులకు లాభాల వాటా పెంపుపై పునఃపరిశీలన జరపాలని అన్నారు. సోలార్ ప్లాంట్లు, డీజిల్, డిటోనేటర్ల కొనుగోళ్లలో అవకతవకలు జరిగినట్లు వచ్చిన ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. సింగరేణి వాటాల విక్రయం, ప్రైవేటీకరణకు సంబంధించిన ప్రతిపాదనలు ఏమైనా ఉంటే ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని, సంస్థ ప్రయోజనాలకు విఘాతం కలగకుండా చూడాలని పేర్కొన్నారు. బొగ్గు ఉత్పత్తి తగ్గితే విద్యుత్ రంగంపై ప్రభావం సింగరేణి బొగ్గు ఉత్పత్తి తగ్గడానికి గల కారణాలను ప్రభుత్వం వెల్లడించాలని, గనుల అభివృద్ధికి చేపడుతున్న చర్యలు, భవిష్యత్ ఉత్పత్తి లక్ష్యాలపై స్పష్టమైన ప్రణాళిక ప్రకటించాలని కోరారు. రాష్ట్ర విద్యుత్ అవసరాలకు సింగరేణి బొగ్గు ఉత్పత్తి ఎంత మేరకు ఉపయోగపడుతోంది, ఉత్పత్తి తగ్గుదల వల్ల విద్యుత్ సరఫరాపై ఎలాంటి ప్రభావం పడుతోంది అనే వివరాలను గణాంకాలతో ప్రజలకు తెలియజేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో నిరంతర విద్యుత్ సరఫరా, పరిశ్రమల అభివృద్ధి, వ్యవసాయ రంగానికి విద్యుత్ లభ్యత వంటి అంశాల్లో ప్రభుత్వం బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అన్నారు. విద్యుత్ ఉత్పత్తి, సరఫరా విషయంలో ముందస్తు ప్రణాళిక లేకపోతే ప్రజలు, రైతులు ఇబ్బందులు ఎదుర్కొనే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. రైతులకు సాగునీరు, పంటలకు విద్యుత్ అందించాలి రైతులకు సాగునీరు, పంటలకు అవసరమైన విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం కలగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని నల్లమోతు భాస్కర్ రావు కోరారు. సాగునీరు, విద్యుత్ అందక పంటలు నష్టపోయే పరిస్థితులు ఏర్పడకుండా చూడాలని, వ్యవసాయ రంగానికి ఇచ్చిన హామీలను ఆచరణలో అమలు చేయాలని అన్నారు. రైతుల సమస్యలను పట్టించుకోకుండా ప్రకటనలకే పరిమితమైతే వ్యవసాయ రంగం తీవ్రంగా నష్టపోయే అవకాశం ఉందని పేర్కొంటూ, వంటలకు అవసరమైన నీరు, విద్యుత్ సరఫరాపై ప్రభుత్వం స్పష్టమైన కార్యాచరణ ప్రకటించాలని డిమాండ్ చేశారు. కార్మికుల సంక్షేమాన్ని పరిరక్షించాలి సింగరేణి కార్మికుల ఉద్యోగ భద్రత, వైద్య సదుపాయాలు, గృహ వసతి, లాభాల వాటా వంటి సంక్షేమ ప్రయోజనాలను పరిరక్షించాలని కోరారు. సంస్థలో పనిచేస్తున్న కార్మికుల కష్టానికి తగిన గుర్తింపు, న్యాయమైన లాభాల వాటా అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. సింగరేణి సంస్థను ఆర్థికంగా బలోపేతం చేయడంతో పాటు బొగ్గు ఉత్పత్తిని పెంచేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని, కార్మికుల ప్రయోజనాలకు నష్టం కలిగించే నిర్ణయాలు తీసుకోరాదని స్పష్టం చేశారు. ప్రభుత్వమే ప్రజలకు సమాధానం చెప్పాలి సింగరేణి లాభాల తగ్గుదల, బొగ్గు ఉత్పత్తి, విద్యుత్ సరఫరా, రైతుల సమస్యలు, కార్మికుల సంక్షేమంపై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు సమాధానం చెప్పాలని మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు డిమాండ్ చేశారు. ఆర్థిక వివరాలను పారదర్శకంగా వెల్లడించి, వచ్చిన ఆరోపణలపై విచారణ జరిపి, రైతులు, కార్మికులు, సామాన్య ప్రజల ప్రయోజనాలను కాపాడాలని కోరారు.ఈ కార్యక్రమములో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహ రెడ్డి, చింతరెడ్డి శ్రీనివాస రెడ్డి, ఎం.డి. యూసుఫ్, జొన్నలగడ్డ రంగా రెడ్డి, ఎండి.ఇలియాస్ ఖాన్, ధనావత్ బాలాజీ నాయక్, నామిరెడ్డి కరుణాకర్ రెడ్డి, ఎండి.మగ్దూం పాషా, అంగోతు హాతిరాం నాయక్, ఎండి.మాజీద్, కుర్రా శ్రీను నాయక్, దీపిక విజయ్, గుడిసె దుర్గా ప్రసాద్, తిరుమలగిరి వజ్రం, పునాటి లక్ష్మీనారాయణ, ప్రసాద్, వడ్డేపల్లి శ్రీనివాస్, కట్టా మల్లేష్ గౌడ్, నేనావత్ కొట్య నాయక్, కనిగిరి శ్రీను, రామావత్ వినోద్ నాయక్, కాతోజు వినోద్ కుమార్, చంద్రశేఖర్, షేక్ మస్తాన్ , షేక్ ఫయాజ్, మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

ములుగు జిల్లా విద్యుత్ అధికారికి వినతి పత్రం

-గొండ్వానా సంక్షేమ పరిషత్ జిల్లా అధ్యక్షుడు పూనెం ప్రతాప్.

-సకాలంలో రైతులకు విద్యుత్ సరఫరా అందించాలి

వెంకటాపురం. (నూగురు) అక్టోబర్ 15 : తెలంగాణ పత్రిక ::



సకాలంలో రైతులకు విద్యుత్ సరఫరా అందించాలని గొండ్వానా సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా అధ్యక్షుడు పూనెం ప్రతాప్ డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా వెంకటాపురం మండల కేంద్రం విద్యుత్ కార్యాలయానికి విధుల నిర్వహణలో వచ్చిన జిల్లా అధికారి ఎస్ఈ జె.నరేష్ కి రైతులు సమస్యల పై వివరిస్తూ వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా పూనెం ప్రతాప్ మాట్లాడుతూ. వెంకటాపురం మండలంలో సబ్-డివిజన్ విద్యుత్ సరఫరా, నిర్వహణ,అసిస్టెంట్ ఇంజనీరింగ్ ఏఈ లేక విద్యుత్ సరఫరా యొక్క పనులకు ఆటంకం కలుగుతుంది.రైతులకు సకాలంలో విద్యుత్ సరఫరా అందడం ఆవేదన వ్యక్తం చేశారు,అలాగే కొత్తగా విద్యుత్ త్రీఫేస్ లైన్ కోసం ఆదివాసి రైతులు డీడీలు తీసి సంవత్సరం కాలం నడుస్తున్న విద్యుత్ సరఫరా అందించడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆయన మండిపడ్డారు.వర్క్ శాంక్షన్లు ఆర్డర్లు తీసుకునే అధికారి లేకపోవడంతో కొత్త త్రీఫేస్ కనెక్షన్లు పనులు నిలిచిపోవడం జరిగింది.రాబోయే రోజుల్లో ఏలినో ప్రభావం తీవ్రంగా ఉండడం వలన అసిస్టెంట్ ఇంజనీరింగ్ ఏఈ ని వెంటనే నియమించి,రైతులకు విద్యుత్ లైన్లు సకాలంలో అందించాలని కోరారు.

శ్రీగిరి పర్వతంపై కనకదుర్గమ్మకు బోనాల సమర్పణ

-ఒగ్గు కళాకారుల నృత్యాల నడుమ 128 మంది భక్తుల మొక్కులు



రాయికల్ మండల అక్టోబర్ 15(తెలంగాణ పత్రిక):



జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని మహితాపూర్ గ్రామ శివారులోని శ్రీగిరి పర్వతంపై కొలువుదీరిన శ్రీ కనకదుర్గాదేవి గురువారం శ్రీ లలితా త్రిపుర సుందరి దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారికి 128 మంది భక్తులు బోనాలు సమర్పించారు.ఒగ్గు కళాకారుల నృత్యాల నడుమ సుమారు రెండు కిలోమీటర్ల మేర బోనాలతో ఊరేగింపుగా తరలివచ్చి అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ అర్చకులు జగదీశ్వర్, విశాల్, రంజిత్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారికి బోనాలను నివేదించారు.అనంతరం భక్తులకు మద్దూరి జనార్ధన్--శారద, స్వామిరెడ్డి--కృష్ణవేణి అన్నప్రసాదం అందించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

భారతదేశ అభివృద్ధికి, యువతలో స్ఫూర్తిని నింపడానికి విశేష కృషి చేసిన మహనీయుడు అబ్దుల్ కలాం

-అంకుషాపురం గ్రామ సర్పంచ్ క్యాతరాజు కవిత-లింగమూర్తి దంపతులు



జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి:(తెలంగాణ పత్రిక) అక్టోబర్ 15

అణు శాస్త్ర రంగాల్లో విశేష కృషి చేసిన మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం 95వ జయంతి సందర్భంగా అంకుశాపురం గ్రామ సర్పంచ్ క్యాతరాజు కవిత-లింగమూర్తి దంపతులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని అంకుషాపురం గ్రామపంచాయతీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. డాక్టర్ అబ్దుల్ కలాం దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. శాస్త్ర, సాంకేతిక రంగాల్లో భారతదేశం ప్రపంచ స్థాయిలో గుర్తింపు పొందేందుకు ఆయన చేసిన కృషి అపారమని కొనియాడారు. భారత రాష్ట్రపతిగా దేశ ప్రజలకు సేవలందించడంతో పాటు, విద్యార్థులు, యువతలో ఆత్మవిశ్వాసాన్ని నింపి, ఉన్నత లక్ష్యాలను సాధించే దిశగా వారిని ప్రోత్సహించారని తెలిపారు. “కలలు కనండి..ఆ కలలను సాకారం చేసుకునేందుకు నిరంతరం కృషి చేయండి” అనే ఆయన సందేశం నేటి యువతకు మార్గదర్శకమని కొనియాడారు. నిరాడంబర జీవితం, దేశభక్తి, అంకితభావం, విజ్ఞానంపై ఆయనకున్న నిబద్ధత ప్రతి ఒక్కరికీ ఆదర్శమని పేర్కొన్నారు.

కాయకల్ప అవార్డులో పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి ప్రథమ బహుమతి



పెద్దపల్లి, ప్రతినిధి అక్టోబర్ 15 (తెలంగాణ పత్రిక)

ప్రభుత్వ ఆసుపత్రుల్లో పరిశుభ్రత, పారిశుద్ధ్యం, రోగుల భద్రత, ఆసుపత్రి నిర్వహణ ప్రమాణాలను మెరుగుపరిచే లక్ష్యంతో నిర్వహిస్తున్న కాయకల్ప కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి మొదటి బహుమతి లభించింది.2025--26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ప్రకటించిన కాయకల్ప అవార్డుల జాబితాలో పెద్దపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి 90 స్కోరు సాధించి, బెస్ట్ షేరింగ్ విభాగంలో 91 స్కోర్ సాధించి, ఎకో ఫ్రెండ్లీ” విభాగాలలో ఈ అవార్డుకు ఎంపికైంది.ఆసుపత్రిలో పరిశుభ్రత, పారిశుద్ధ్య నిర్వహణ, ఇన్‌ఫెక్షన్ నియంత్రణ, బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణ, రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించే దిశగా చేపడుతున్న చర్యలకు ఈ గుర్తింపు లభించింది.ఈ అవార్డు ఆసుపత్రి వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, పారామెడికల్ సిబ్బంది, పారిశుద్ధ్య సిబ్బంది మరియు ఇతర ఉద్యోగుల సమిష్టి కృషికి గుర్తింపుగా నిలుస్తుంది. ఈ పురస్కారం ఆసుపత్రిలో సేవల నాణ్యతను మరింత మెరుగుపరిచేందుకు ప్రోత్సాహాన్ని అందించనుంది.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ ని ఆసుపత్రి వైద్యులు ఇతర సిబ్బందిని అభినందించారు

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA
TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా బిజినెస్

రాష్ట్రంలో విద్యుత్ కోతకు సీఎంపీ కారణం

-కామారెడ్డి మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్



కామారెడ్డి, అక్టోబర్ 15,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

రాష్ట్రంలో విద్యుత్ కోతలకు సీఎం తప్పిదమే కారణమని, తన వైఫల్యాన్ని కప్పిపుచ్చుకునేందుకు అధికారులపై నెట్టేస్తున్నారని కామారెడ్డి మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ విమర్శించారు. గురువారం తన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. హడావుడిగా విద్యుత్ అధికారులతో సమావేశం నిర్వహించి ఎన్నిసార్లు చెప్పినా మారరా అంటూ ముఖ్యమంత్రి బెదిరించడం సరికాదని గంప గోవర్ధన్ అన్నారు. సీఎం తప్పిదంతో కరెంట్ కోతలు వస్తే సురేష్ అనే అధికారిని సస్పెండ్ చేయడం ఏంటని ప్రశ్నించారు. కేసీఆర్ ప్రభుత్వం రాకముందు రాష్ట్రంలో ఇదే పరిస్థితి ఉండేదని, 2014 తర్వాత మూడేళ్లలో వేల కోట్లు ఖర్చు చేసి గృహ, వ్యవసాయ, పారిశ్రామిక అవసరాలకు 24 గంటల కరెంట్ సరఫరా చేశారని గుర్తు చేశారు. కేసీఆర్ హయాంలో ఉన్న అధికారులే ఇప్పుడు కూడా ఉన్నప్పుడు కోతలు లేని కరెంట్ ఇవ్వడం ఎందుకు చేతకావడం లేదని ప్రశ్నించారు. ఎన్నినో పేరుతో ప్రభుత్వం తప్పించుకునే ప్రయత్నం చేస్తోందని, ప్రపంచ వ్యాప్తంగా ఎన్నినో ప్రభావం ఉంటే ఒక్క తెలంగాణలోనే కోతలు ఎందుకు వస్తున్నాయని ప్రశ్నించారు.

శ్రీ సరస్వతీ దేవి అలంకారం

-మూలా నక్షత్రం
-కవి,లెక్చరర్ ఉమాశేషారావు వైద్య



కామారెడ్డి ,అక్టోబర్ 15 (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగం గా మూలా నక్షత్రం రోజున శ్రీ కనకదుర్గమ్మవారు శ్రీ సరస్వతీ దేవి అలంకారంలో భక్తులకుదర్శన మిస్తా రు. అమ్మ వారి జన్మనక్షత్రంగా భా వించే మూలానక్షత్రానికి నవరాత్రుల్లో విశేష ప్రాధాన్యం ఉంది. త్రిశక్తి స్వరూపిణి అయిన దుర్గాదేవి, మహా కాళి, మహాలక్ష్మి, మహా సరస్వతి రూపాల్లో భక్తులను అనుగ్రహిస్తుంది. సరస్వతీ దేవివిద్య, జ్ఞానం, వాక్చాతుర్యం, సంగీత సాహిత్యాలకు అధిష్ఠాన దేవతగాపూజలందు కుంటుంది. శ్వేతవర్ణంలో, పద్మాసనంపై ఆసీనురాలై, వీణ, పుస్తకం ధరించి జ్ఞాన ప్రదాయినిగా దర్శనమిచ్చే అమ్మవారు భక్తుల అజ్ఞానాన్ని తొలగించి జ్ఞానజ్యోతిని వెలి గిస్తారని భక్తుల విశ్వాసం. వ్యాసుడు, వాల్మీకి, కాళిదాసు వంటి మహనీయులకు వాగ్వై భవాన్ని ప్రసాదించిన వాగ్దేవిని ఆరాధించడం వల్లవిద్యార్థులకు బుద్ధివికాసం, విద్యాభివృద్ధి కలుగుతాయని నమ్ముతారు. అందుకే ఈ పవిత్రమైన రోజున విద్యార్థులు ప్రత్యేకంగా సర స్వతీ దేవినిపూజిస్తారు.బాసర జ్ఞాన సరస్వతీ దేవి ఆలయం లోనూ ఈ రోజున విశేష పూజ లు నిర్వహిస్తారు. మూలా నక్షత్రం నుంచి విజయదశమి వరకు ఉన్న రోజులను విశేష పుణ్యదినాలుగా భావించి అమ్మవారిని భక్తిశ్రద్ధలతో ఆరాధిస్తారు. ఈ సందర్భంగా చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించడం సంప్రదాయంగా వస్తోంది. విద్యాభ్యాసాన్ని ప్రారంభిం చడానికి చేసే ఈ శుభకార్యాన్ని 'విద్యారంభం' లేదా 'విజయారంభం' అని పిలుస్తారు. ఈ రోజున అమ్మ వారికి తెల్లని వస్త్రాలను సమ ర్పించి, దధ్యోజనాన్ని నైవే ద్యంగా అర్పిస్తారు. 'సరస్వతీ నమస్తుభ్యం వరదే కామరూపి ణీ, విద్యారంభం కరిష్యామి సిద్ధిర్భవతు మే సదా' అంటూ వాగ్దేవిని ప్రార్థిస్తారు. శ్రీ సర స్వతీ దేవి అనుగ్రహంతో సకల విద్యల్లో విజయం, జ్ఞానం,వివే కం, వాక్పటిమ లభించాలని భక్తులు కోరుకుం టారు. జ్ఞానప్రదాయిని అయిన శ్రీ సరస్వతీ దేవి దర్శనం సర్వ విద్యాభ్యుదయాన్ని ప్రసాది స్తుందని భక్తుల విశ్వాసం. శ్రీ మాత్రే నమః

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించాలి

కామారెడ్డి, అక్టోబర్ 15, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా కలెక్టరేట్లోబతుకమ్మ సంబరాలను జనహిత గణేష్ మండలి, టీఎన్జీవో, టీజీవో సంఘాలు గురువారం ఘనంగా నిర్వహించారు. కామారెడ్డి జిల్లాలో జనహిత గణేష్ మండలి ఆధ్వర్యంలో టీఎన్జీవో, టీజీవో సంఘాల సహకారంతో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ముఖ్య అతిథిగా హాజరై కొబ్బరికాయ కొట్టి సంబరాలను ప్రారంభించారు. అనంతరం బతుకమ్మ పండుగ పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఉద్యోగులు, మహిళలతో కలిసి బతుకమ్మ ఆటలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,



బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. ప్రకృతిని ఆరాధిస్తూ, వివిధ రకాల రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి మహిళలు భక్తిశ్రద్ధలతో జరుపుకునే ఈ పండుగ తెలంగాణ రాష్ట్ర ప్రత్యేకతను చాటుతుందని తెలిపారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, ఆచార వ్యవహారాల విశిష్టతను భావితరాలకు తెలియజేసేలా పండుగలను సంప్రదాయబద్ధంగా నిర్వహించాలని సూచించారు. ప్రజలందరూ ఐకమత్యంతో పండుగలను జరుపుకోవాలని, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించి, వాటిని భావితరాలకు అందించడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు విక్టర్, ఎన్.వై. గిరి, టీఎన్జీవో కార్యదర్శి, టీజీవో అధ్యక్షుడు దేవేందర్, టీజీవో కార్యదర్శి సాయిరెడ్డి, జనహిత గణేష్ మండలి ప్రతినిధులు, జిల్లా అధికారులు, ప్రభుత్వ ఉద్యోగులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

కొత్తగూడెం 132 కేవీ సబ్స్టేషన్లో విద్యుత్ భద్రతా తనిఖీ



భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక అక్టోబర్ 15





హై వోల్టేజీ పనుల్లో భద్రతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలి–డైరెక్టర్ ఆఫ్ మైన్ సేఫ్టీ (ఎలక్ట్రికల్) కె. మహేశ్వర్ రెడ్డి కొత్తగూడెం కార్పొరేట్ పరిధిలోని 132 కేవీ సబ్స్టేషన్ను గురువారము నాడు డైరెక్టర్ ఆఫ్ మైన్ సేఫ్టీ ఎలక్ట్రికల్ కె. మహేశ్వర్ రెడ్డి సందర్శించి, విద్యుత్ భద్రతా ప్రమాణాల అమలుపై తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బందిని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ, హై వోల్టేజీ విద్యుత్ పరికరాల వద్ద పనిచేసే సమయంలో తగిన రక్షణ చర్యలు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. విద్యుత్ ప్రమాదాలను నివారించేందుకు షట్డౌన్ విధానాన్ని కచ్చితంగా పాటించాలని, సరైన ఐసోలేషన్, ఎర్తింగ్, అనుమతి పత్రాల ప్రక్రియలను అనుసరించిన తర్వాతే పనులు ప్రారంభించాలని ఆదేశించారు. అదే విధముగా, ఎత్తైన ప్రదేశాల్లో పనిచేసేటప్పుడు నాణ్యమైన సేఫ్టీ బెల్ట్ లేదా ఫుల్ బాడీ హార్నెస్ను తప్పనిసరిగా ధరించాలని సూచించారు. విద్యుత్ పనుల సమయంలో రక్షణాత్మక హ్యాండ్ గ్లోవ్స్, ఎలక్ట్రికల్ ఇన్సులేటింగ్ షూస్, తగిన ఆర్క్ ఫ్లాష్ ప్రొటెక్షన్ కిట్ వంటి వ్యక్తిగత రక్షణ పరికరాలను (పి పి ఈ) వినియోగించాలని తెలిపారు. సబ్స్టేషన్లో పనిచేసే ప్రతి ఉద్యోగి భద్రతకు ప్రాధాన్యతనిస్తూ, నిర్దేశిత భద్రతా నియమాలు, ఆపరేటింగ్ విధానాలను కచ్చితంగా పాటించాలని ఆయన స్పష్టం చేశారు. ప్రమాదరహిత వాతావరణంలో విధులు నిర్వహిస్తూ, సబ్స్టేషన్ను భద్రతా ప్రమాణాల్లో ప్రథమ శ్రేణిలో నిలపాలని అధికారులకు, సిబ్బందికి సూచించారు. డైరెక్టర్ ఆఫ్ మైన్ సేఫ్టీ (ఎలక్ట్రికల్) కె. మహేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ భద్రతా తనిఖీ లో డిడిఎంఎస్ షేక్ నాగుల్ మీరా, డిడిఎంఎస్ దేవ్ కిషన్ శర్మ, జనరల్ మేనేజర్ (ఈడిఎం) సెంట్రల్ వర్క్ షాప్ కె. రామ్మోహన్, జనరల్ మేనేజర్(ఈడిఎం) వర్క్ షాప్ ఎ ఎనర్జీ మేనేజ్మెంట్ వై. విజయ శేఖర్ బాబు, సబ్స్టేషన్ డిజిఎం కె. వేలాద్రి, ఎస్ఈ(ఈడిఎం) వి. నరేంద్ర కుమార్, డివైఎస్ఈ ఎం.డి. ఫరూక్, జేఈ(ఈడిఎం) కోట శ్రీనివాసరావు, సూపర్వైజర్లు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యామ్నాయ పంటల సాగుతో రైతులకు అధిక ఆదాయం

-భూమి, నీటి లభ్యతకు అనుగుణంగా పంటలు సాగు చేయాలి
-జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

కామారెడ్డి ,అక్టోబర్ 15, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లాలో రైతులు సాగు చేస్తున్న ఆయిల్పామ్, టమోటా తోటలను జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ సందర్శించి, పంటల సాగు విధానం, దిగుబడులు, రైతులకు లభిస్తున్న ఆదాయాన్ని పరిశీలించారు. మొదటగా రైతు అర్జున్ రావు సాగు చేస్తున్న ఆయిల్పామ్ తోటను కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా రైతు తన అనుభవాలను వివరిస్తూ, సంప్రదాయ వరి సాగుతో పోలిస్తే ఆయిల్పామ్ సాగు ద్వారా మెరుగైన ఆదాయం పొందుతున్నానని, ఈ పంట సాగు పట్ల సంతృప్తిగా ఉన్నానని తెలిపారు. అనంతరం శివాయిపల్లి గ్రామంలో రైతు గురువా రెడ్డి సాగు చేస్తున్న టమోటా తోటను కలెక్టర్ పరిశీలించారు. టమోటా సాగు ద్వారా వరి పంట కంటే అధిక ఆదాయం



పొందుతున్నానని, ప్రత్యామ్నాయ పంటల సాగు తనకు ఆర్థికంగా ప్రయోజనం చేకూరుస్తోందని రైతు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ, ఎల్నినో ప్రభావంతో ప్రతికూల వాతావరణ పరిస్థితులు ఏర్పడే అవకాశం, సాగునీటి కొరతను దృష్టిలో ఉంచుకుని రాబోయే యాసంగి పంట కాలంలో రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని సూచించారు. భూమి స్వభావం, నీటి లభ్యత, వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటలను ఎంపిక చేసుకోవడం ద్వారా సాగు ఖర్చులను తగ్గించుకుని, అధిక ఆదాయం పొందేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రత్యామ్నాయ పంటల సాగుతో వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకోవచ్చని పేర్కొన్నారు. రైతులు సంప్రదాయ పంటలతో పాటు ఆయిల్పామ్, టమోటా వంటి ప్రత్యామ్నాయ పంటల సాగును పరిశీలించాలని, వ్యవసాయ శాఖ అధికారుల సూచనలు పాటిస్తూ ఆధునిక సాగు పద్ధతులను అవలంబించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమల అధికారి జ్యోతి, ఉద్యాన శాఖ అధికారి సుమన్, ఉద్యాన విస్తరణ అధికారి బాపురెడ్డి, హిందుస్థాన్ యూనిలీవర్ సంస్థ నిర్వాహకులు చంద్రబాబు, సీనియర్ నిర్వాహకులు శ్రీనివాస్, ఆయిల్పామ్ సిబ్బంది హిమకుమార్, అరుణ్, మురళి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక ఓటరు నమోదు శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

-అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలి
-కామారెడ్డిజిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

కామారెడ్డి, అక్టోబర్ 15 ,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లాలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న ప్రత్యేక ఓటరు నమోదు శిబిరాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ సూచించారు. గురువారం రాజంపేట మండలం శివాయిపల్లి గ్రామంలోని పోలింగ్ కేంద్రం నంబరు 160లో నిర్వహించిన ప్రత్యేక ఓటరు నమోదు శిబిరాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఓటరుగా నమోదు చేసుకోవడానికి అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ తమ పేర్లను ఓటర్ల జాబితాలో నమోదు చేసుకోవాలని సూచించారు. కొత్తగా ఓటరుగా నమోదు చేసుకోవాలనుకునే వారు, ఓటర్ల జాబితాలో పేర్లు లేని అర్హులు ఈ నెల 15, 16 తేదీల్లో నిర్వహిస్తున్న ప్రత్యేక శిబిరాలను వినియోగించుకోవాలని తెలిపారు. ఓటర్ల జాబితాలో పేర్లు సక్రమంగా ఉన్నాయో లేదో పరిశీలించుకోవాలని, అవసరమైన మార్పులు, చేర్పుల కోసం సంబంధిత అధికారులను సంప్రదించాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని



ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ జానకి, మండల ప్రత్యేక అధికారి అపర్ణ, హార్టికల్చర్ అధికారి జ్యోతి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి సూర్యజి, డివిజన్ పంచాయతీ అధికారి శ్రీనివాస్, సర్పంచులు సంధ్య, బాబు, తదితరులు పాల్గొన్నారు.

ఏకన గూడెం గ్రామ శివారులో గుర్తుతెలియని మృతదేహం

వెంకటాపురం. (నూగురు) అక్టోబర్ 15 : తెలంగాణ పత్రిక :



వెంకటాపురం మండలంలోని ఏకన్న గూడెం గ్రామ శివారులో గోదావరి వద్ద గుర్తుతెలియని మగ మృతదేహం లభించింది. సమాచారం తెలుసుకున్న వెంకటాపురం ఎస్ఐ. తిరుపతిరావు. మృతదేహం ఎవరు అనే కోణంలో విచారణ ప్రారంభించారు. మృతదేహాన్ని ఎవరైనా గుర్తించిన యెడల వెంకటాపురం పోలీసు వారికి సమాచారం ఇవ్వగలరు..

దోమకొండలో ఇందిరమ్మ గృహ లబ్ధిదారుకి బట్టలు అందజేత



కామారెడ్డి, అక్టోబర్ 15 ,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లాదోమకొండ మండల కేంద్రంలో ఇందిరమ్మ గృహ లబ్ధిదారు ఎర్రని పద్మ స్వామిలకు గురువారం మాజీ జడ్పిటిసి సభ్యుడు తీగల తిరుమల గౌడ్ బట్టలు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ ఐరేని నరసయ్య, నాయకులు మధు, నర్సింలు, రాజయ్య తదితరులు పాల్గొన్నారు..

లలిత త్రిపుర సుందరిగా దర్శనమిచ్చిన దుర్గమ్మ



ఇల్లంతకుంట అక్టోబర్ 15 తెలంగాణ పత్రిక

ఇల్లంతకుంట హిందూ వాహిని ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీ దుర్గామాత మండపంలో గురువారం నాలుగో రోజు అమ్మవారు లలిత త్రిపుర సుందరి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు.ఈ సందర్భంగా మండపం వద్ద కుంకుమ పూజ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ పూజకు మహిళలు అధిక సంఖ్యలో హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.

వైద్యుడిపై కేసు నమోదు.

-అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించిన చుంచుపల్లి పోలీసులు



భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక అక్టోబర్ 15

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో వైద్యం పేరుతో తనను వేధింపులకు గురిచేశాడని ఒక మహిళ ఇచ్చిన ఫిర్యాదు మేరకు డాక్టర్ నాడికూడి శైలేష్ కుమార్ (39)పై పోలీసులు కేసు నమోదు చేసి అరెస్ట్ చేశారు. నిందితుడు కొత్తగూడెం విద్యానగర్ కాలనీలోని శ్రీ కృష్ణ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిలో వైద్యుడిగా పనిచేస్తున్నాడు. మహిళ ఫిర్యాదు మేరకు చుంచుపల్లి పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నంబర్ 114/2026గా భారతీయ న్యాయ సంహిత (బిఎన్ఎస్), ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీల నిరోధక చట్టంలోని సంబంధిత సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. ఈ కేసులో భాగంగా అక్టోబర్ 15వ తేదీ తెల్లవారుజామున విద్యానగర్ కాలనీ వద్ద నిందితుడిని అదుపులోకి తీసుకొని చట్టపరమైన ప్రక్రియలను పూర్తి చేసి అరెస్ట్ చేశారు. అనంతరం నిందితుడిని న్యాయస్థానంలో హాజరుపరచగా, న్యాయస్థానం ఆదేశాల మేరకు జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించడం జరిగింది.

సారస్ మేళా--2026లో కామారెడ్డి మహిళల విజయాలు అభినందనీయం



కామారెడ్డి ,అక్టోబర్ 15, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతి నిధి)

మహిళల ఆర్థిక స్వావలంబనకు స్వయం సహాయక సంఘాలు, ప్రభుత్వ పథకాలు దోహదం విజయగాథలు సృష్టిస్తున్న మహిళలను, ప్రోత్సహిస్తున్న సిబ్బందిని కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అభినందించారు. హైదరాబాద్‌లోని హెచ్ఎండీఏ మైదానంలో నిర్వహిస్తున్న సారస్ మేళా--2026లో కామారెడ్డి జిల్లాకు చెందిన మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు తమ ఉత్పత్తులను ప్రదర్శిస్తూ, విక్రయాలు చేపడుతూ జాతీయ స్థాయిలో గుర్తింపు పొందడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అన్నారు. సారస్ మేళాలో సంప్రదాయ వంటకాలు, పచ్చళ్ళు, చిరుధాన్య ఉత్పత్తులు, గానుగ నూనెలను విక్రయిస్తూ స్వయం ఉపాధితో ఆర్థిక స్వావలంబన సాధిస్తున్న దేవల సరోజ, కే. సుజాత, మోతే సుప్రియ విజయాలను జిల్లా కలెక్టర్ అభినందించారు. మహిళా సంఘాల సభ్యులు తమ నైపుణ్యాలను వ్యాపార అవకాశాలుగా మలుచుకుని ఆదాయం పొందడంతో పాటు ఇతర మహిళలకు ఉపాధి కల్పించడం స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. మహిళా స్వయం సహాయక సంఘాల ద్వారా అందుతున్న పొదుపు, రుణ సదుపాయాలు, బ్యాంకుల సహకారం, ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుంటూ మహిళలు ఆర్థికంగా ఎదగాలని కలెక్టర్ సూచించారు. మహిళలు తయారు చేస్తున్న సంప్రదాయ ఉత్పత్తులకు విస్తృత ప్రచారం కల్పించి, మార్కెట్ అవకాశాలను పెంపొందించేందుకు సంబంధిత అధికారులు కృషి చేయాలని తెలిపారు. సారస్ మేళా వంటి ప్రదర్శనలు గ్రామీణ మహిళలు తమ ఉత్పత్తులను విస్తృత స్థాయిలో వినియోగదారులకు పరిచయం చేసుకునేందుకు, వ్యాపారాన్ని విస్తరించుకునేందుకు చక్కని వేదికగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. మహిళల ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడం ద్వారా వారి కుటుంబాల ఆర్థిక పరిస్థితి మెరుగుపడటంతో పాటు గ్రామీణ ఆర్థికాభివృద్ధికి దోహదం జరుగుతుందని తెలిపారు. సారస్ మేళాలో కామారెడ్డి జిల్లా మహిళలకు అవసరమైన సహకారం అందిస్తూ వారి విజయాలకు తోడ్పడుతున్న సంబంధిత అధికారులు, సిబ్బందిని కూడా జిల్లా కలెక్టర్ అభినందించారు. మహిళా సంఘాల సభ్యులు ఇదే స్ఫూర్తితో మరింత అభివృద్ధి సాధించి, ఇతర మహిళలకు ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ఆధ్వర్యంలో మహిళల విజయాలను, వారికి సహకరిస్తున్న సిబ్బంది కృషిని అభినందించడం ద్వారా మహిళా సాధికారతకు జిల్లా యంత్రాంగం తన ప్రోత్సాహాన్ని తెలియజేసింది.

కోమటిపల్లిలో గుడుంబా విక్రయాల కలకలం!

-యువత భవిష్యత్తుపై నీలినీడలు.. అధికారుల చర్యలకు గ్రామస్తుల డిమాండ్

మంగపేట, అక్టోబర్ 15 (తెలంగాణ పత్రిక):



మంగపేట మండలం కోమటిపల్లి గ్రామంలో గుడుంబా విక్రయాలు జరుగుతున్నాయన్న ఆరోపణలు స్థానికంగా ఆందోళన కలిగిస్తున్నాయి. నాటుసారా విక్రయాల వల్ల యువత మద్యానికి బానిసలై ఆరోగ్యాన్ని, భవిష్యత్తును దెబ్బతీసుకుంటున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ సందర్భంగా గ్రామానికి చెందిన పగిడిపెల్లి సంపత్ మాట్లాడుతూ, కొందరు స్వార్థపరులు డబ్బు కోసం ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడటం బాధాకరమన్నారు. యువజన సంఘాలు ఐక్యంగా ముందుకొచ్చి గుడుంబా విక్రయాల నిర్మూలనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

అధికారులు స్పందించాలి

కోమటిపల్లిలో గుడుంబా విక్రయాలపై పోలీసు, ఎక్సైజ్ శాఖ అధికారులు తక్షణమే స్పందించి తనిఖీలు నిర్వహించాలని గ్రామస్తులు, మహిళలు కోరుతున్నారు. నాటుసారా విక్రయాలకు పాల్పడుతున్నట్లు తేలిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని, గ్రామంలో గుడుంబా విక్రయాలను అరికట్టాలని డిమాండ్ చేస్తున్నారు.

నవరాత్రుల్లో భాగంగా కుంకుమార్చన పూజలు



కామారెడ్డి , అక్టోబర్ 15 , (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని దేవునిపల్లి స్వప్నలోక్ కాలనీలో దుర్గాదేవి నవరాత్రుల్లో భాగంగా గురువారం కుంకుమ పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పురోహితుడు శ్రీ హర్ష మాట్లాడుతూ ప్రతిరోజు భవాని మాత వద్ద ఉదయం, సాయంత్రం ప్రత్యేక పూజలతో పాటు మాలాదారులు, కంకణదారులతో గణపతి పూజ, ప్రత్యేకార్చనలు, నవగ్రహ పూజ, పంచామృత అభిషేకాలు తదితర వైదిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇందులో భాగంగా కౌమారీ పూజలు, ప్రత్యేక దీపాలంకరణ, శ్రీ లక్ష్మీ సమేత సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలతో పాటు గురువారం కుంకుమ పూజలు, మంగళ హారతి, మహా నివేదన, అన్నప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్.పి.ఆర్ పాఠశాల యాజమాన్యం కొమిరెడ్డి మారుతి, మాలాధారులు, కంకణదారులు, కార్యవర్గం, కాలనీవాసులు, మహిళా మణులు, భక్తులు పాల్గొన్నారు.

నేడు ఏరియా లో నందు బతుకమ్మ పండుగ ఫ్యామిలీ డే

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక అక్టోబర్ 15



(శుక్రవారం)న కొత్తగూడెం ఏరియా సింగరేణి ఆధ్వర్యంలో ఈ సంవత్సరం 2026 నందు బతుకమ్మ పండుగ ఫ్యామిలీ డే రుద్రంపూర్ ప్రగతి వనం నందు నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ సిహెచ్ వెంకటరమణ, సేవ అధ్యక్షురాలు సిహెచ్ గీత రాణి పాల్గొనడం జరుగుతుంది. బతుకమ్మ ఆటపట వేడుకలు ప్రగతి వనం రుద్రంపూర్ నందు జరుపుకోవడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో ఆసక్తిగలవారు ఫుడ్ స్టాల్ కూడా ఏర్పాటు చేసుకోవచ్చని, ఈ పండగ యొక్క ముఖ్య ఉద్దేశం తెలంగాణ యొక్క సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించడం అని ఈ వేడుకలకు ప్రతి ఒక్కరు వారి కుటుంబ సభ్యులతో హాజరై ఆహ్లాదంగా గడపాలని ఉద్దేశంతో ఈ వేడుకలు సింగరేణి సంస్థ ఏర్పాటు చేశారని ఈ కార్యక్రమంలో బతుకమ్మలను పేర్చి తీసుకొచ్చిన వారికి పోటీలు నిర్వహించి వారికి బహుమతులు బహుకరించడం జరుగు తుందని అలాగే సేవ సభ్యులు కూడా ఆటల పోటీలను నిర్వహించి గెలుపొందిన వారికి ఫ్యామిలీ డే ఉ బతుకమ్మ కార్యక్రమం ప్రగతివనం, రుద్రంపూర్ నందు జరుపుకునే రోజున బహుమతులను బహుకరిస్తారని అన్నారు. ఈ కార్యక్రమానికి సేవా సభ్యులు వారి కుటుంబ సభ్యులతో అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సేవా సెక్రెటరీ సేవా సభ్యులకు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

చేనేత భవన నిర్మాణానికి 50 లక్షలు మంజూరు చేయాలని వినతి

-చేనేత సహకార సంఘం చైర్మన్ బత్తిని సిద్ధ రాములు



కామారెడ్డి, అక్టోబర్ 15, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

చేనేత కార్పొరేషన్ కార్యాలయం హైదరాబాద్ లో చేనేత టెస్కో చైర్మన్ దూడెం వెంకటరమణ కి దోమకొండ చేనేత సహకార సంఘం నూతన భవనానికి 50 లక్షల నిధులు మంజూరు చేయాలని గురువారం వినతిపత్రం అంద చేసినట్లు చైర్మన్ బత్తిని సిద్ధ రాములు తెలిపారు. చేనేత భవన నిర్మాణానికి రూ.50 లక్షల నిధులు మంజూరు చేయాలని కోరుతూ దోమకొండ చేనేత సహకార సంఘం చైర్మన్ బత్తిని సిద్ధ రాములు చేనేత టెస్కో చైర్మన్ దూడెం వెంకటరమణ కి చేనేత కార్పొరేషన్ కార్యాలయం హైదరాబాదులో వినతిపత్రం అందజేశారు. చేనేత కార్మికుల అభివృద్ధికి, వారి సంక్షేమానికి, చేనేత రంగానికి సంబంధించిన కార్యక్రమాలను నిర్వహించడానికి భవనం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఆయన వివరించారు. చేనేత భవన నిర్మాణానికి అవసరమైన రూ.50 లక్షల నిధులను మంజూరు చేసి సహకరించాలని కోరారు. చేనేత కార్మికుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు ఈ విజ్ఞప్తిని పరిశీలించి సానుకూలంగా స్పందించాలని కోరారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా బిజినెస్

యాసంగిలో వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా వరి సాగుకు దూరంగా ఉండాలి







-తక్కువ నీటితో పండే ఆరుతడి పంటల సాగుపై రైతులకు విస్తృత అవగాహన కల్పించాలి

-పీపీసీలకు వచ్చే ధాన్యం, ప్రైవేటు మార్కెట్‌కు వెళ్లే ధాన్యం పరిమాణాన్ని అంచనా వేయాలి

-వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి,ప్రతినిధి అక్టోబర్ 15 (తెలంగాణ పత్రిక)

యాసంగి సీజన్‌లో వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని రైతులు వరి సాగు చేయకుండా ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులను ఆదేశించారు. తక్కువ నీటితో పండే ఆరుతడి పంటలను సాగు చేసేలా రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు.గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,యాసంగి సీజన్‌లో వర్షాభావ పరిస్థితులు నెలకొనే అవకాశాన్ని దృష్టిలో ఉంచుకొని రైతులు వరి సాగుకు దూరంగా ఉండాలని సూచించారు. నీటి లభ్యతను పరిగణనలోకి తీసుకొని సాగు నిర్ణయాలు తీసుకోవాలని, అవసరమైతే పొలాలను బీడుగా ఉంచుకోవాలని తెలిపారు. వరి సాగుకు బదులుగా మొక్కజొన్న, పప్పుధాన్యాలు, కూరగాయలు వంటి తక్కువ నీటితో పండే ఆరుతడి పంటలను సాగు చేసేలా రైతులకు సూచించాలని అధికారులను ఆదేశించారు. తక్కువ కాలంలో దిగుబడి వచ్చే ప్రత్యామ్నాయ పంటలపై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలని పేర్కొన్నారు.వర్షాభావ పరిస్థితుల్లో పంట నష్టాలను నివారించేందుకు, నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించుకునేందుకు రైతులకు అవసరమైన సూచనలు అందించాలని తెలిపారు. వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో రైతులకు అందుబాటులో ఉంటూ ప్రత్యామ్నాయ పంటల సాగుపై మార్గదర్శనం చేయాలని ఆదేశించారు. వానాకాలం సీజన్‌లో ధాన్యం సేకరణకు సంబంధించి ముందస్తు అంచనాలు సిద్ధం చేయాలని సూచించారు. జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలకు (పీపీసీ) ఎంత పరిమాణంలో ధాన్యం వచ్చే అవకాశం ఉంది, ప్రైవేటు మార్కెట్‌కు ఎంత పరిమాణంలో వెళ్లే అవకాశం ఉందనే అంశాలపై స్పష్టమైన అంచనాలు రూపొందించాలని ఆదేశించారు. ఈ వివరాల ఆధారంగా ధాన్యం సేకరణకు అవసరమైన ప్రణాళికను సిద్ధం చేసుకోవాలని తెలిపారు.వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులు సమన్వయంతో పనిచేస్తూ, వర్షాభావ పరిస్థితులకు అనుగుణంగా రైతులకు సరైన పంటల ఎంపికపై సూచనలు అందించాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా సహకార అధికారి శ్రీమాల, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి ప్రసాద్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

మిర్యాలగూడలో 150 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

-రూ.1.50 కోట్లకు పైగా విలువైన చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

తెలంగాణ పత్రిక అక్టోబర్ 15 మిర్యాలగూడ:



పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మిర్యాలగూడ శాసన సభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథ కాల లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా మిర్యాలగూడ పట్టణానికి చెందిన 150 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.1,50,17,400 విలువైన చెక్కులను పంపిణీ చేశారు.ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు అండగా నిలుస్తూ, ఆడబిడ్డల వివాహాల సమయంలో ఆర్థిక భరోసా కల్పించేందుకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని ఈ సందర్భంగా పేర్కొన్నారు.అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా కృషి చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ చిలుకూరి సుధా బాలకృష్ణ , వైస్ చైర్‌పర్సన్ గుడిపాటి శిరీష నవీన్ కౌన్సిలర్లు, ఇంచార్జులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రూ.2.50 లక్షల లంచం తీసుకుంటూ డిప్యూటీ తహశీల్దార్



తెలంగాణ పత్రిక, (అక్టోబర్ 15) హైదరాబాద్ :

మేడ్చల్–మల్కాజిగిరి జిల్లాలో అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు దాడులు నిర్వహించారు. కీసర డిప్యూటీ తహశీల్దార్ సందీప్‌రెడ్డి రూ.2.50 లక్షల లంచం తీసుకుంటూ అధికారులకు పట్టుబడ్డారు. ఓ అధికారిక పని పూర్తి చేసేందుకు ఆయన బాధితుడి నుంచి నగదు డిమాండ్ చేసినట్లు సమాచారం. లంచం డిమాండ్‌పై బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించడంతో వారు పథకం ప్రకారం దాడి నిర్వహించారు. ఈ క్రమంలో నగదు తీసుకుంటుండగా డీటీని రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నట్లు తెలిసింది. ఈ ఘటనకు సంబంధించి కీసర తహశీల్దార్ కార్యాలయంలో ఏసీబీ అధికారులు సోదాలు కొనసాగిస్తున్నారు. తనిఖీల్లో భాగంగా పలు కీలక పత్రాలు, దస్త్రాలను స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. కార్యాలయంలోని ఇతర సిబ్బందిని సైతం విచారిస్తున్నట్లు తెలుస్తోంది. దాడికి సంబంధించిన పూర్తి వివరాలు, తదుపరి చర్యలపై అధికారిక సమాచారం వెలువడాల్సి ఉంది.

రోడ్డు భద్రత మనందరి బాధ్యత- నిబంధనలు పాటించి ప్రమాదాలను నివారించాలి







-జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, ఎస్పీ కె. నరసింహ

-జిల్లాలో 45 బ్లాక్‌స్పాట్ల వద్ద ప్రమాద హెచ్చరిక బోర్డుల ఏర్పాటు

తెలంగాణ పత్రిక, అక్టోబర్ 15, సూర్యాపేట:

రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యతని, ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, జిల్లా ఎస్పీ కె. నరసింహ అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ చర్యల్లో భాగంగా జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సూర్యాపేట పట్టణంలోని అంజనాపురి చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన ప్రమాద హెచ్చరిక బోర్డులను గురువారం వారు ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ మాట్లాడుతూ.. జిల్లాలో రహదారి భద్రతను మెరుగుపరిచేందుకు, ప్రమాదాలను అరికట్టేందుకు జిల్లా యంత్రాంగం, పోలీస్ శాఖ సమన్వయంతో పలు చర్యలు చేపడుతున్నాయని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా తరచూ ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్న 45 బ్లాక్‌స్పాట్లను పోలీస్ శాఖ గుర్తించి, ఆయా ప్రాంతాల్లో వాహనదారులను అప్రమత్తం చేసేందుకు ప్రత్యేక హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. రాత్రి వేళల్లోనూ బోర్డులు స్పష్టంగా కనిపించేలా రేడియం స్టిక్కర్లను వినియోగించడం వల్ల వాహనదారులు ముందుగానే అప్రమత్తమయ్యే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.వాహనదారులు రహదారులపై ప్రయాణించే సమయంలో వేగ నియంత్రణ పాటిం చాలని, ప్రమాదకర ప్రాంతాల్లో మరింత జాగ్రత్తగా వాహనాలు నడపాలని సూచించారు. నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేయడం వల్ల ప్రాణనష్టం జరిగే ప్రమాదం ఉందని, ప్రతి ఒక్కరూ తమ ప్రాణాల భద్రతకు ప్రాధాన్యమిస్తూ గమ్యస్థానాలకు క్షేమంగా చేరుకో వాలని కోరారు. అత్యవసర పరిస్థితుల్లో సహాయం కోసం 112 నంబర్‌కు ఫోన్ చేయవచ్చని తెలిపారు. ప్రమాదాలు జరిగినప్పుడు తక్షణ సహాయం అందిం చేందుకు వీలుగా సంబంధిత స్థానిక అధికారుల ఫోన్ నంబర్లను సైతం హెచ్చరిక బోర్డులపై పొందుప రిచినట్లు వివరించారు.జిల్లా ఎస్పీ కె. నరసింహ మాట్లాడుతూ.. సూర్యాపేట జిల్లా పరిధిలోని జాతీయ రహదారులపై ప్రమాదాలు జరిగే అవకాశమున్న 45 ప్రాంతాలను గుర్తించి, వాహనదారుల భద్రత కోసం ప్రత్యేక హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి బ్లాక్‌స్పాట్‌కు ఇరువైపులా 100 మీటర్ల పరిధిలో వాహనదారులను అప్రమత్తం చేసేలా రెండు బోర్డుల చొప్పున ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.దసరా, దీపావళి, సంక్రాంతి వంటి పండుగల సమయంలో రహదారులపై వాహనాల రద్దీ పెరిగే అవకాశం ఉన్నందున ప్రయాణికులు మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రమాద హెచ్చరిక బోర్డులను గమనిస్తూ ప్రమాదకర ప్రాంతాల్లో వేగాన్ని తగ్గించి, జాగ్రత్తగా ప్రయాణించాలని కోరారు. వాహనదారులు డిఫెన్సివ్ డ్రైవింగ్ పద్ధతులను పాటిస్తూ తమతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా కాపాడాలని అన్నారు.'అరైవ్ అలైవ్' (సురక్షితంగా గమ్యస్థానానికి చేరుకోవడం) అనే లక్ష్యంతో ప్రతి ఒక్కరూ రహదారి భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు. వేగం కంటే ప్రాణం ముఖ్యమనే విషయాన్ని గుర్తుంచుకొని, బాధ్యతాయుతంగా వాహనాలు నడపాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డీఎస్పీలు ప్రసన్న కుమార్, శ్రీనివాస్ రెడ్డి, సూర్యాపేట పట్టణ ఇన్‌స్పెక్టర్ వెంకటయ్య, రూరల్ ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్, ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

బతుకమ్మ పేరిట సామరస్య గీతం

-పి ఎన్ ఎం,ఐద్వా ఆధ్వర్యంలో బతుకమ్మ ఆడియో సాంగ్ విడుదల

తెలంగాణ పత్రిక అక్టోబర్ 15 భువనగిరి:

బతుకమ్మ సంబరాల సందర్భంగా పి ఎస్ ఎం, ఐద్వా ఆధ్వర్యంలో గురువారం బతుకమ్మ పేరిట సామరస్య గీతం ఆడియో విడుదల చేశారు. ఈ సందర్భంగా పి ఎస్ ఎం రాష్ట్ర కోశాధికారి అవ్వారు గోవర్ధన్, ఐద్వా జిల్లా కార్యదర్శి బట్టుపల్లి అనురాధలు మాట్లాడుతూ పూల పండుగ బతుకమ్మ స్వచ్ఛతను తెలంగాణ సంస్కృతికి, సంప్రదాయాలకు ప్రతీక అని తీరొక్క పూలతో బతుకమ్మను పేర్చి మహిళలు ఆడుకునే పండుగ బతుకమ్మ. దేశంలో బీజేపీ అధికారంలోకి వచ్చాక మతోన్మాదం పెరిగి మతాల మధ్య చిచ్చు పెడుతుంది అని మతోన్మాదులనుండి దేశాన్ని కాపాడుకోవాలని మహిళల పైన అనేక దాడులు, హత్యలు, హత్యాచారలు జరుగుతున్నాయి అని బే టి బచావో బేటి పడావో అనే నినాదం నినాదంగానే ఉంది బేటికి రక్షణ కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందని ఆడపిల్లలపై పెరుగుతున్న హత్యా చారాలను ప్రతిఘటిద్దం అని అన్నారు. పెరుగుతున్న నిత్యవసర ధరలతో సామాన్యుల బతుకులు చిన్నాభిన్నం అవుతున్నాయని 12యేండ్ల బీజేపీ పాలనలో దేశానికి అరిష్టం పట్టిందని, నియంతలా మారిన మోడీ ని గద్దె దించాలని అన్నారు.మహిళలంతా ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు వెతిరేకంగా ఐలమ్మ, మల్లు స్వరాజ్యంలా ఎదురు తిరిగి పోరా డాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పి ఎస్ ఎం జిల్లా కార్యదర్శి ఈర్ల పల్లి ముత్యాలు, ఐద్వా జిల్లా అధ్యక్షురాలు అవ్వరు రామేశ్వరి , పాట పాడిన వారు ఉడుత పుష్పలత, సింగారం సునీత,జిల్లా కోశాధికారి కల్లూరి నాగమణి,భువనగిరి మండల కార్యదర్శి కిందమడుగు నాగమణి, జిల్లా కమిటీ సభ్యురాలు మాయ రాణి,దయ్యాల లక్ష్మీ, ఆవుల కలమ్మ,ఐద్వా నాయకురాలు,కొత్త లలిత,మాటూరి కవిత, చింతల రజిత, ఈర్ల నర్సమ్మ, ఎస్ ఎఫ్ ఐ గర్ల్స్ కన్వీనర్ ఇందు రాణి, వల్దాసు జంగమ్మ, ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.





అర్హులైన ప్రతి పట్టభద్రుడూ ఎమ్మెల్సీ ఓటు నమోదు చేసుకోవాలి

-ఎమ్మెల్సీ అభ్యర్థి సర్వోత్తమ్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలి:

-డాక్టర్ ఏరెడ్ల శ్రీనివాస్ రెడ్డి.



తెలంగాణ పత్రిక, అక్టోబర్ 15, మాడుగులపల్లి:

మండలంలోని అర్హులైన ప్రతి పట్టభద్రుడు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ ఏరెడ్ల శ్రీనివాస్ రెడ్డి పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి రామిరెడ్డి సర్వోత్తమ్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపిం చేందుకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, యువత కృషి చేయాలని కోరారు. అర్హులైన పట్టభద్రులందరూ ఓటు నమోదు ప్రక్రియపై అవగాహన కలిగి ఉండా లని, ప్రజాస్వామ్యంలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన సూచించారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి విజయానికి పార్టీ నాయ కులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి, అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరు గా నమోదు అయ్యేలా చొరవ తీసుకోవాలని డాక్టర్ ఏరెడ్ల శ్రీనివాస్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.